15-04-2024
సోమవారం
హైదరాబాద్

సంపుటి 26, సంచిక: 296
పేజీలు: 12 | ఖమ్మం : 8+8
కరీంనగర్ : 8+8 | మహబూబ్‌నగర్: 12
వెల రూ. 5.00

Published from:
Hyderabad, Khammam,
Karimnagar, Mahabubnagar

www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★

మరవరాని మన చరిత్ర
రూ॥40/-
పేజీలు:40

నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(అబిడ్స్),హిమాయత్‌నగర్, కొండాపూర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్ హన్మకొండ.

## ఇరవై ఏళ్ల కిందటి చరిత్ర
# పునరావృతం!

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జోస్యం




ప్రజాపక్షం/హైదరాబాద్

దేశంలో ఇరవై ఏళ్ల కిందటి చరిత్ర పునరావృతమవుతుందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి జోస్యం చెప్పారు. ఈ సారి ఎన్నికల్లో బిజెపి ఓడిపోతుందని, ఇండియా కూటమి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బిజెపి ప్రకటించిన మ్యానిఫెస్టో చెల్లని బ్యాంకు చెక్కులా ఉన్నదని ఎద్దేవా చేశారు. ఈ మేరకు రేవంత్ రెడ్డి 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. 2004 సంవత్సరంలో షైనింగ్ ఇండియా మ్యానిఫెస్టోతో పోటీకి దిగిన బిజెపి ఇప్పుడు 2024లో 'వికసిత్ భారత్' పేరుతో అదే తరువాయి 2లో

# అప్పులు తగ్గాయ్...
# చెల్లింపులు పెరిగాయ్...




### కొత్తగా తెచ్చిన అప్పులు రూ.17,618 కోట్లు
### వడ్డీలు సహా కిస్తుల చెల్లింపులు రూ.25,911 కోట్లు

ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం దిద్దుబాటు చర్యలకు పూనుకుంది. గత ప్రభుత్వ హయాంలో చేసిన అప్పులు, వడ్డీలను చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తూ, దుబారా లేకుండా ప్రతి పైసాకు జవాబుదారీగా ఉండేలా ఖర్చులపై నియంత్రణను అమలు చేస్తోంది. దీంతో అప్పులు కొంత తగ్గగా, తిరిగి చెలించే (రీ పేమెంట్లు) భారీగా పెరిగినట్టు అధికార వర్గాలు చెబుతున్నాయి. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు (డిసెంబర్ నుంచి ఏప్రిల్ 13వ తేదీ వరకు) రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్, బడ్జెటేతర రుణాలన్నీ కలిపి రూ. 17,618 కోట్ల అప్పులు చేసింది, ఇదే సమయంలో రూ.25,911 కోట్లు అప్పులకు సంబంధించిన రీ పేమెంట్లు (అసలు, వడ్డీలు కలిపి కిస్తీలు) తిరిగి చెల్లించింది. తద్వారా రాష్ట్ర ప్రజలపై మోపిన రుణభారం కొంత మేర తగ్గిందని అధికార వర్గాలు పేర్కొన్నాయ. గడిచిన పదేళ్లలో అప్పటి బిఆర్‌ఎస్ ప్రభుత్వం దాదాపు రూ.7 లక్షల కోట్లు అప్పులు చేసింది. వాటికి చెల్లించాల్సిన వడ్డీలు, కిస్తీలే తడిసిమోపెడవుతున్నాయని పలు సందర్భాల్లో మంత్రులు స్వయంగా వెల్లడించారు. అయితే గత ప్రభుత్వం తరహా ఇష్టారాజ్యంగా అప్పుల జోలికి వెళ్లకుండా ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం తరువాయి 2లో



కార్మికులు, వ్యవసాయ కూలీల ఆదాయం...
# గుజరాత్‌లో అత్యల్పం
### ముందు వరుసలో కేరళ

**న్యూఢిల్లీ:** కార్మికులు, వ్యవసాయ కూలీల ఆదాయంలో కేరళ ముందువరుసలో ఉండగా, గుజరాత్ బాగా వెనుకబడి ఉంది. కార్మిక మంత్రిత్వ శాఖకు చెందిన లేబర్ బ్యూరో డేటాను ఓ రైతు నాయకుడు బయటపెట్టారు. కార్మికులు, వ్యవసాయ కూలీల ఆదాయాలు దేశంలోనే అతి తక్కువగా ఉన్న రాష్ట్రాల్లో గుజరాత్ ఒకటి. గుజరాత్‌ను దేశంలోనే వేగంగా అభివద్ధి చెందిన రాష్ట్రమని, స్థూల జాతీయోత్పత్తి (జిడిపి)లో అధిక వాటా గల రెండవ అతిపెద్ద రాష్ట్రమని ఊదరగొడుతున్న బిజెపి నాయకులు... దీనికి ఏం సమాధానం చెబుతారని ఆ నాయకుడు ప్రశ్నించారు. గుజరాత్ ఒక్కటే కాదు... బిజెపి పాలిత రాష్ట్రాలన్నింటా ఇదే పరిస్థితి నెలకొంది. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలోనే పారిశ్రామికీకరణ బాట పట్టడం, వ్యవసాయ ఉత్పత్తి తగినంతగా ఉండడం, భౌగోళిక, నైసర్గిక పరిస్థితులు అనుకూలించడం గుజరాత్ అభివద్ధిలో కీలక పాత్ర పోషించాయి. 1990 నాటికి అంటే బిజెపి అధికారంలోకి రాక ముందే ఆ రాష్ట్రం అభివద్ధి పథంలో నడుస్తోంది. గత ఇరవై ఏళ్లకు పైగా బిజెపి పాలన కింద ఉన్న గుజరాత్‌లో అసంఘటిత రంగ కార్మికులు, వ్యవసాయ కూలీలకు తరువాయి 8లో

## 'మేడిగడ్డ'పై పాత్రధారుల
# అభిప్రాయసేకరణ

ప్రజాపక్షం/హైదరాబాద్

'మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణం'లో పాత్రధారుల అభిప్రాయాలను సేకరించేందుకు విచారణ కమిషన్ సిద్ధమైంది. నిబంధనలు, వాటి అమలులో ముఖ్యపాత్రను పోషించిన వారు తమ అభిప్రాయాలను తెలియజేయాలని కమిషన్ సూచించింది. విచారణ నిబంధనలలో ఉన్న అంశాలకు సంబంధించి వ్యక్తులు లేదా సంస్థలు తమ అభిప్రాయాలను ఆహ్వానిస్తూ పబ్లిక్ నోటీస్ ఇవ్వాలని నిర్ణయించినట్లు విచారణ కమిషన్ చైర్మన్ ఎల్.నరసింహారెడ్డి తెలిపారు. ఈ మేరకు విచారణ కమిషన్ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ కుంగుబాటుపై విచారణలో భాగంగా నిబంధనలలో ఉన్న విషయాలపై నిర్ణయం తీసుకోవడంలో అధికారులు, సభ్యులు (మాజీ లేదా ప్రస్తుతం పదవిలో ఉన్నవారికి) పోషించిన పాత్ర గురించి వారి అభిప్రాయాలను తెలియజేయాలని నరసింహారెడ్డి కోరారు.

# ప్రతిపక్ష నేతలను బిజెపిలో చేర్చుకునేందుకే దాడులు

### తమిళనాడులో ఏచూరి, డి. రాజా విస్తృత ప్రచారం




**చెన్నై:** తమిళనాడులో సిపిఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా వామపక్ష అభ్యర్థుల, ఇండియా కూటమి అభ్యర్థుల విజయం కోసం విస్తత ప్రచారం నిర్వహిస్తున్నారు. దిండిగల్ లోక్‌సభ నియోజకవర్గ సిపిఐ(ఎం) అభ్యర్థి ఆర్.సచ్చితానందానికి మద్దతుగా నిర్వహించిన బహిరంగ సభలో సీతారాం ఏచూరి ప్రసంగించారు. ప్రతిపక్ష నేతలను బిజెపిలో చేర్చుకోవాలనే రహస్య ఎజెండాతో కేంద్ర ఏజెన్సీలతో మోడీ ప్రభుత్వం దాడులు చేయిస్తోందని విమర్శించారు. వరద సహాయం అందించడం, తమిళనాడు అభివద్ధికి నిధులు కేటాయించడంపై మాట్లాడకుండా తమిళనాడులో ప్రధాని పర్యటించడం వల్ల ఉపయోగమేమిటని ఆయన ప్రశ్నించారు. మదురైలో సిపిఐ(ఎం) అభ్యర్థి వెంకటేశన్‌కు మద్దతుగా నిర్వహించిన బహిరంగ సభలో సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా మాట్లాడారు. సెక్యులర్ ప్రోగ్రసివ్ అలయన్స్ నేతలు పాల్గొన్నారు.



# సురక్షిత, సమృద్ధ భారత్

### 'సంకల్ప పత్రం' పేరుతో బిజెపి మ్యానిఫెస్టో విడుదల

**న్యూఢిల్లీ:** సార్వత్రిక ఎన్నికలకు 'సంకల్ప పత్రం' పేరుతో బిజెపి ఆదివారం మ్యానిఫెస్టోను విడుదల చేసింది. ఢిల్లీలోని పార్టీ కార్యాలయంలో ప్రధాన మంత్రి మోడీ, ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్రమంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్, నిర్మలా సీతారామన్ దీన్ని ఆవిష్కరించారు. మోడీ గ్యారంటీ, 2047 నాటికి వికసిత భారత్ థీమ్‌తో రూపొందించారు. రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలోని 27 మంది సభ్యుల కమిటీ సంకల్ప పత్రాన్ని రూపొందించింది. మ్యానిఫెస్టో కోసం దాదాపు 15 లక్షల సలహాలు సూచనలు పరిశీలించింది. దేశ ప్రగతి, యువత, మహిళలు, పేదలు, రైతులే అజెండాగా దీనిని రూపొందించినట్లు భాజపా వర్గాలు వెల్లడించాయి. మ్యానిఫెస్టోఫెస్టోలో 14 అంశాలను చేర్చారు. అందులో విశ్వబంధు, సురక్షిత భారత్, సమృద్ధ భారత్, ఈజ్ ఆఫ్ లివింగ్, గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్, ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, సాంస్కృతిక వికాసం, సుపరిపాలన, స్వస్థ భారత్, అత్యుత్తమ శిక్షణ, క్రీడావికాసం, సంతులిత అభివృద్ధి, సాంకేతిక వికాసం, సుస్థిర భారత్ ఉన్నాయి. అదే విధంగా 70 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా రూ.5 లక్షల వరకు ఉచిత వైద్యం, మూడు కోట్ల ఇళ్ల నిర్మాణం, మరో ఐదేళ్లు ఉచిత రేషన్, పైప్‌లైన్ ద్వారా ఇంటింటికీ వంటగ్యాస్, ముద్ర రుణాల పరిమితి రూ.20 లక్షలకు పెంపు, దివ్యాంగుల ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా ఇళ్ల నిర్మాణం, ట్రాన్స్‌జెండర్లకు సైతం ఆయుష్మాన్ భారత్, వృద్ధుల కోసం ఆయుష్ శిబిరాల నిర్వహణ, పుణ్యక్షేత్రాల పర్యటనల కోసం రాష్ట్ర ప్రభుత్వాల సాయంతో వృద్ధులకు చేయూత ఇస్తామని బిజెపి హామీనిచ్చింది. మూడు కోట్ల మంది మహిళలను లక్షాధికారులుగా మార్చే ప్రణాళిక, పిఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ద్వారా ఉచిత విద్యుత్తు, డెయిరీ సహకార సంఘాల సంఖ్య పెద్ద సంఖ్యలో పెంపు, మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం, ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యం, ఎప్పటికప్పుడు పంటల మద్దతు ధర పెంపు, విద్యుత్తు తరువాయి 2లో

# మోడీ హామీ అంటే అర్థం ఏమిటి?

### బిజెపి మ్యానిఫెస్టోపై సిపిఐ సూటి ప్రశ్న

**న్యూఢిల్లీ:** మోడీ హామీ అంటే అర్థం ఏమిటంటూ బిజెపి మ్యానిఫెస్టోపై కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ) సూటిగా ప్రశ్నించింది. 'మోడీ కి గ్యారంటీ' పేరుతో బిజెపి ఆదివారం విడుదల చేసిన ఆ పార్టీ మ్యానిఫెస్టోపై సిపిఐ ప్రధాన కార్యదర్శి డి. రాజా స్పందిస్తూ, ఇది దేశాన్ని అధోగతిపాలు చేయడానికి ఉద్దేశించిందే తప్ప మరొకటి కాదని వ్యాఖ్యానించారు. మోడీ హామీల వాదన దేశాన్ని అన్ని రకాలుగా తిరోగమనంలోకి తీసుకెళుతున్నదని విమర్శించారు. బిజెపి ఆర్‌ఎస్‌ఎస్ కలయికగా మోడీ హామీని అభివర్ణించిన ఆయన, మత, ఫాసిస్టు నియంతృత్వానికి నిదర్శనంగా నిలుస్తోందని పిటిఐతో అన్నారు. 'వారు ప్రజాస్వామ్యాన్ని, పార్లమెంటును, రాజ్యాంగాన్ని గౌరవించరు' అని రాజా విమర్శించారు. తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) నాయకుడు డెరెక్ ఒబెరాయ్ కూడా బిజెపి మ్యానిఫెస్టోపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ' ఇది ఏం మ్యానిఫెస్టో? మోడీ హామీ = జీరో వారంటీ' అని అన్నారు. 25 కోట్ల ఉద్యోగాలు కల్పించడం, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడం, నల్లధనం వెనక్కి తీసుకురావడం వంటి వాగ్దానాలు ఏమయ్యాయని ఆయన బిజెపిని ప్రశ్నించారు. కాగా, ఉద్యోగాల కల్పన వంటి అంశాల ప్రస్తావన బిజెపి మేనిఫెస్టోలో లేదని రాష్ట్రీయ జనతాదళ్ నేత తేజస్వీ యాదవ్ విమర్శించారు. అందులో ఎక్కడా ఉద్యోగాలు, ఉపాధి ప్రస్తావన లేదని, అదే విధంగా ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, పేదరికం నిర్మూలన తదితర అంశాలనూ ప్రస్తావించలేదని గుర్తు చేశారు. 60 శాతం యువత, 80 శాతం రైతులు, 6.40 లక్షలకు పైగా గ్రామాలకు సంబంధించి బిజెపి మ్యానిఫెస్టోలో ఎలాంటి సమాచారం లేకపోవడం విడ్డూరమని అన్నారు.

#### తప్పుడు హామీల పత్రం : కాంగ్రెస్

బిజెపి లోక్‌సభ ఎన్నికల మేనిఫెస్టోను తప్పుడు హామీల పత్రంగా కాంగ్రెస్ పార్టీ కొట్టిపారేసింది. గతంలో ఇచ్చిన హామీలనే ప్రధాని మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం నెరవేర్చలేకపోయిందని ఆరోపించింది. తాజాగా 'సంకల్ప పత్ర'లో పేర్కొన్న గ్యారెంటీలన్నీ మోడీ తప్పుడు హామీలకు వారెంటీలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎద్దేవా చేశారు. ఉద్యోగ కల్పన, రైతుల ఆదాయ రెట్టింపు, ధరల పెరుగుదల కట్టడి వంటి హామీలను మోడీ నెరవేర్చలేదని ఖర్గే తెలిపారు. వీటన్నింటినీ 2047కు వాయిదా వేస్తున్నారని ఆరోపించారు. గత తరువాయి 2లో



# బిజెపిని అడ్డుకోకుంటే రాజ్యాంగ మనుగడ అసాధ్యం

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

ప్రజాపక్షం/హైదరాబాద్

నాలుగు వందల స్థానాలతో మరోసారి అధికారంలోకి వస్తామని చెబుతున్న బిజెపిని ఎక్కడో ఒక దగ్గర ఆపాలని, లేకపోతే అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం మనుగడ సాధ్యం కాదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ బాధ్యతగా వ్యవహరించాలని, మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉన్న అన్ని లౌకిక, ప్రతిపక్ష రాజకీయ పార్టీలను కలుపుకుని ముందుకు పోవాలని సూచించారు. రాజ్యాంగాన్ని, దేశాన్ని బతికించుకోవడమే అంబేద్కర్‌కు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్, లిబర్టీలోని అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ నాయకులు ఆదివారం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కూనంనేని సాంబశివరావుతో పాటు సిపిఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పశ్య పద్మ, బాగం హేమంతరావు, ఎన్.బాలమల్లేష్, ఎం.బాలనరసింహా, ఇటి నరసింహ, రాష్ట్ర సమితి సభ్యులు కలకొండ కాంతయ్య, ధర్మేంద్ర, తరువాయి 2లో

# చర్చకు మేము సిద్ధం

### పదేళ్ల పాలనపై చర్చకు బిఆర్‌ఎస్ సిద్ధమా
### ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క సవాల్

ప్రజాపక్షం/ ఖమ్మం



'రాష్ట్రంలో మూడు నెలల పాలనపై మేము చర్చకు సిద్ధంగా ఉన్నాం. పదేళ్ల పాలనపై చర్చకు బిఆర్‌ఎస్ సిద్ధమా' అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క సవాల్ విసిరారు. పదేళ్ల పాలనలో భావ స్వేచ్ఛ లేకుండా బిఆర్‌ఎస్ హరించివేసిందని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని ఆరోపించారు. పదేళ్లు అధికారంలో ఉండి సచివాలయానికి రాకుండా పాలన చేసి ఇప్పుడు నీతి సూత్రాలు వల్లెవేయడం హాస్యాస్పదంగా ఉందని ఆయన తెలిపారు. ఆదివారం అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భట్టివిక్రమార్క మాట్లాడుతూ బిఆర్‌ఎస్ విద్యుత్ రంగాన్ని గందరగోళంలోకి నెట్టివేసిందని, ఏడు లక్షల కోట్ల అప్పులు చేసి ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసి ఇప్పుడు రాష్ట్రాన్ని తరువాయి 2లో



## ప్రజాసంక్షేమంలో
# కేంద్ర సర్కార్ విఫలం

కరీంనగర్‌లో బండి సంజయ్ ఒరగబెట్టిందేమిటి?

నిరసన దీక్షలో మంత్రి పొన్నం ప్రభాకర్

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి

దేశంలో ప్రజల సంక్షేమంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పదేళ్ల పాలనలో బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి చేసిన అన్యాయం, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం తరువాయి 2లో

# తవ్వినకొద్దీ అక్రమాలే!

### జటిలమవుతున్న కాంప్లెక్స్ బిల్లుల వ్యవహారం

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి



పాఠశాల భవనాల బాధ్యతలను హెచ్‌ఎంలకు అప్పగించిన అనంతరం సమన్వయలోపం కారణంగా సమస్యలు తలెత్తుతున్నాయి. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు అనేక ఒత్తిళ్లు, వేధింపులు, మనోవేదనకు గురవుతున్నారు. పేరుకు డ్రాయింగ్ ఆఫీసర్ కాంప్లెక్స్ హెచ్‌ఎం అయినా ఆకస్మిక సెలవులు మినహా అన్నింటినీ మంజూరు చేసే బాధ్యత మండల విద్యాధికారులదే. రెండూ ఒకే హోదా ఉన్న పోస్టులు కావడం కారణంగా చాలా చోట్ల కాంప్లెక్స్ హెచ్‌ఎంల కంటే ఎంఈఓలు జూనియర్లు కావడంతో బేషజాలకు పోతూ సమన్వయ లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని ఉపాధ్యాయవర్గాల్లో చర్చ జరుగుతున్నది. దీనికి తోడు అటు హైస్కూల్స్‌లో ఇటు ఎంఆర్‌సిలలో తగినంత క్లరికల్ సిబ్బంది లేకపోవడం మరో ప్రధాన సమస్యగా మారింది. ఆపై మూడు, నాలుగేసి మండలాలకు ఒకే విద్యాధికారి అదనపు బాధ్యతల్లో ఉండడంతో ముఖ్యంగా ఎస్‌జిటిలకు సంబంధించిన అంశాల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఆన్‌లైన్ నివేదికలు, ఇతరత్రా పనుల పేరుతో సిఆర్‌పిలు బిజీగానే ఉంటూ ఎంఆర్‌సిలకు పూర్తిగా దూరమైనట్లు తెలుస్తోంది. కరీంనగర్ జిల్లాలో తిమ్మాపూర్ మండల కేంద్రానికి సమీపంలోని ఎల్‌ఎండి కాంప్లెక్స్‌లో ఇటీవల వెలుగులోకి వచ్చిన ఉపాధ్యాయులకు సంబంధించిన రూ.10 లక్షల జీత భత్యాల బిల్లుల అక్రమాలు తవ్వినకొద్దీ సంక్లిష్టంగా మారుతున్నాయి. గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న కాంప్లెక్స్‌లోనే తరువాయి 2లో



## చైనా చేరుకున్న జర్మన్ చాన్స్‌లర్

**బీజింగ్:** మూడు రోజుల చైనా పర్యటనకు వచ్చిన జర్మన్ చాన్స్‌లర్ ఓలాఫ్ స్కోల్జ్ ఆదివారం ఉదయం బీజింగ్ చేరుకున్నారు. ఉక్రేన్‌పై రష్యా యుద్ధం నేపథ్యంలో, జర్మనీ, చైనా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు దెబ్బతింటున్న తరుణంలో, స్కోల్జ్ పర్యటన ప్రాధాన్యతను సంతరించుకుంది. జర్మనీ పాక్షిక పెట్టుబడులు ఎక్కువగా ఉన్న చాంగ్‌కింగ్ పారిశ్రామిక కేంద్రాన్ని స్కోల్జ్, ఆయన మంత్రివర్గ సహచరులు, వ్యాపారవేత్తల మృందం సందర్శిస్తుంది. అనంతరం చైనా ఆర్థిక కేంద్రంగా భావించే షాంఘై చేరుకుంటుంది. అనంతరం స్కోల్జ్ బీజింగ్‌కు వెళ్లి, చైనా నాయకుడు, సిపిపి ప్రధాన కార్యదర్శి జిన్‌పింగ్, ప్రధాని లీ కింగ్‌తో భేటీ అవుతారు. ఇరు దేశాల మధ్య స్నేహ సంబంధాలను మెరుగు పరచుకునే దిశగా వీరి చర్చలు కొనసాగుతాయని అంటున్నారు. బిఎండబ్ల్యు, వోక్స్‌వ్యాగన్ వంటి జర్మన్ కంపెనీలు చైనా మార్కెట్‌పైనే ఎక్కువగా ఆధారపడ్డాయి. అయితే రష్యాకు బీజింగ్ మద్దతు పలకడం పశ్చిమ దేశాలకు కొరుకుడు పడడం లేదు. జర్మనీ ఆర్థిక వ్యవస్థ పెట్టుబడి కోసం చైనాపై ఆధారపడ తప్పడం లేదు. కార్ల నుంచి రసాయనాల వరకూ వివిధ రకాల వస్తువులను చైనాలో విక్రయించడం వల్లే ఎక్కువ ఆదాయాన్ని గడిస్తున్నది. అందుకే, చైనాతో సంబంధాలను పటిష్టం చేసుకోవడానికి జర్మన్ చాన్స్‌లర్ స్కోల్జ్ ప్రయత్నిస్తున్నారు. బీజింగ్ పర్యటన ఆంతర్యం కూడా అదే. ఆయన ప్రయత్నం ఎంత వరకూ ఫలిస్తుందో చూడాలి.



## చికాగోలో కాల్పుల మోత

**చికాగో:** అమెరికాలో మరోసారి గన్‌కల్చర్ బయటపడింది. శనివారం రాత్రి చికాగోలోని దక్షిం ప్రాంతంలో జరిగిన కాల్పుల ఘటనలో ఏడేళ్ల బాలిక మృతి చెందగా, ఏడాది, ఏడు సంవత్సరాలున్న బాలలు తీవ్రంగా గాయపడ్డారు. వీరి పరిస్థితి ఆందోళకరంగా ఉంది. కాల్పుల ఘటనలో మరో ఐదుగురు కూడా గాయపడ్డారు. ఘటనపై దర్యాప్తు ప్రారంభమైందని, విచారణ పూర్తయిన తర్వాత వివరాలు తెలుస్తాయని చికాగో పోలీస్ డిపార్ట్‌మెంట్ డిప్యూటీ చీఫ్ డాన్ జెరోమ్ మీడియాకు చెప్పారు. ఈ ఘటనను 'గ్యాంగ్'ల మధ్య పోరుగా అనుమానిస్తున్నట్టు చెప్పారు. ఆయన ప్రకటనను అనుసరించి, డామెన్ అవెన్యూ సమీపంలోని 52వ విధీలోని ఒక బ్లాక్‌లో కొంత మంది కుటబ సమేతంగా బయట నిలబడినప్పుడు ఈ కాల్పుల ఘటన చోటు చేసుకుంది. ఇద్దరు షూటర్లు కాలినడకన వచ్చి, తుపాకులతో కాల్పులు జరిపినట్టు ప్రత్యక్ష సాక్షులు అంటున్నారు. ఇది యాదృచ్ఛిక హింసాత్మక ఘటన కాదని, ముఠా ఘర్షణ నేపథ్యంలో జరిగి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. గాయపడిన వారిలో 19 మరియు 40 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న పెద్దలు కూడా ఉండడంతో, దీనిని సాధారణ ఘటనగా పరిగణించడానికి వీల్లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతున్నది.

# ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడి

**జెరూసలేం:** ఇజ్రాయెల్‌పై ఇరాన్ ప్రత్యక్ష దాడికి దిగింది. ఇరాన్ నుంచి తమ భూభాగంలోకి 300లకు పైగా బాంబులు మోసే డ్రోన్లు వచ్చాయని ఇజ్రాయెల్ సైన్యం ఒక ప్రకటనలో తెలిపింది. కొన్ని గంటల తర్వాత ఇరాన్ మరింత ఇరాన్ మరింత విధ్వంసక బాలిస్టిక్ క్షిపణులు, క్రూయిజ్ క్షిపణులను కూడా ప్రయోగించినట్లు ప్రకటించింది. ఈ వారం ప్రారంభంలో ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడిలో, సిరియాలోని ఇరాన్ కాన్సులేట్ ధ్వంసమైంది. ఇద్దరు ఎలైట్ ఇరాన్ జనరల్స్‌సహా మొత్తం 12 మంది ఆ దాడిలో మృతి చెందారు. ఇజ్రాయెల్ దాడిని ఖండించిన ఇరాన్ ప్రతీకార దాడులు జరుపుతామని హెచ్చరించింది. శనివారం రాత్రి నేరుగా దాడులకు ఉపక్రమించింది.







అధికారులతో బైడెన్ సమావేశం

కాగా, ఇరాన్ నుంచి ప్రయోగించిన అత్యధిక క్షిపణులను తమ భూభాగం వెలుపలే అడ్డగించినట్టు ఇజ్రాయెల్ రక్షణ విభాగం ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది. ఇరాన్ నుంచి వచ్చే క్షిపణులు, బాంబులు, డ్రోన్లను అడ్డగించేందుకు అవసరమైన వ్యవస్థ తమ వద్ద ఉందని తెలిపింది. హమాస్ ఉగ్రవాదుల ఏరివేత పేరుతో గాజా స్ట్రిప్‌లో ఇజ్రాయెల్ సైన్యం గత ఆరు నెలలుగా దాడులు కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. కాగా, హమాస్‌కు మద్దతుగా ఇస్లామిక్ జిహాద్ రంగంలోకి దిగింది. ఇజ్రాయెల్‌ను నిలువరించేందుకు దాడులు చేస్తున్నది. అయితే, ఇప్పుడు ఇరాన్ ప్రత్యక్షంగా దాడులు మొదలుపెట్టడంతో, త్వరలోనే పూర్తిస్థాయి యుద్ధంగా మారే ప్రమాదం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు.

కాగా, సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సరిహద్దు ప్రజలకు ఇరాన్ ప్రభుత్వం సూచించడం, దాడుల తీవ్రత పెరుగుతుందనే అనుమానాలకు తావిస్తున్నాయి. సమస్యలు తలెత్తే ప్రమాదం ఉన్నందున, అన్ని రకాలుగా జాగ్రత్తలు తీసుకోవాలని, సురక్షిత స్థలాలకు వెళ్లాలని ఇరాన్ కోరడాన్ని ఇజ్రాయెల్

**అమెరికా అప్రమత్తం**

ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడికి దిగిన నేపథ్యంలో అమెరికా అప్రమత్తమైంది. డెలవేర్ బీచ్ హౌస్‌లో వారాంతపు విశ్రాంతిలో ఉన్న అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తన సెలవును తగ్గించుకొని, మధ్యప్రాచ్యంలోని పరిస్థితులు సమీక్షించారు. ఇరాన్ డ్రోన్, క్షిపణి దాడులను సమర్థంగా ఎదుర్కొనేందుకు ఇజ్రాయెల్‌కు సహాయం చేస్తామని ఆయన ప్రకటించారు. ఇరాన్ చర్యపై చర్చించేందుకు మిత్ర దేశాలను సమావేశపరుస్తామని ఆయన అన్నారు. కాగా, ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నేతన్యాహుతో బైడెన్ ఫోన్‌లో మాట్లాడినట్టు యుఎస్ వర్గాలు వెల్లడించాయి. ఆ సమయంలోనే, అన్ని రకాలుగా సహాయసహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని నెతన్యాహుకు బైడెన్ హామీ ఇచ్చారని సమాచారం.

**సంయమనం పాటించండి**

మధ్యప్రాచ్యంలో చోటు చేసుకుంటున్న పరిణామాల పట్ల ఐక్యరాజ్య సమితి (యుఎన్) సెక్రెటరీ జనరల్ ఆంటానియో గుటెరెస్ ఆందోళన వ్యక్తం చేశారు. సంయమనం పాటించాలని పిలుపునిచ్చారు. మరో యుద్ధాన్ని భరించే పరిస్థితి ఆయా ప్రాంతాలకుగానీ, ప్రపంచానికిగానీ లేదని ఒక ప్రకటనలో వ్యాఖ్యానించారు. ప్రస్తుతం నెలకొన్న భయానక పరిస్థితులు ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయని గుటెరెస్ హెచ్చరించారు.

**పలువురి ఖండన**

ఇజ్రాయెల్‌పై ఇరాన్ డ్రోన్ దాడికి దిగడాన్ని వివిధ దేశాల ప్రముఖ నేతలు ఖండించారు. దీనిని అవాంఛనీయ ఘటనగా ఫ్రెంచ్ విదేశాంగ మంత్రి స్టెఫెన్ సెజోర్న్ పేర్కొన్నారు. ఇరాన్ దాడులను మానుకోవాలని, సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. జర్మనీ విదేశాంగ మంత్రి అన్నాలెనా బర్బోక్ సైతం ఇలాంటి అభిప్రాయాన్నే వ్యక్తం చేశారు. ఇరాన్ లేదా ఆ దేశ ప్రేరేపిత శక్తులు ఇజ్రాయెల్‌పై దాడులను మానుకోవాలని స్పష్టం చేశారు. అదనపు రాయల్ ఫోర్స్‌ను సంసిద్ధం చేశామని యునైటెడ్ కింగ్‌డమ్ రక్షణ మంత్రి గ్రాంట్ షాప్స్ చెప్పారు. ముందస్తు జాగ్రత్తగానే ఈ చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన వివరణ ఇచ్చారు.

## ఇళ్లపై బురద మేట.. 14 మంది మృతి



**తారా తోరాజా (ఇండోనేషియా):** కుండపోత వర్షాల కారణంగా ఇండోనేషియాలోని సులవేసి ద్వీపంలో కొండచరియలు విరిగిపడడంతో కనీసం 14 మంది మరణించగా, మరో ముగ్గురు గల్లంతయ్యారు. అధికారులు ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనను అనుసరించి, దక్షిణ సులవేసి ప్రావిన్స్‌లోని తానా తోరాజా జిల్లాలో నాలుగు ఇళ్లపై శనివారం అర్ధరాత్రి చుట్టుపక్కల కొండల నుండి బురద పడింది. ఆ సమయంలో బాధిత ఇళ్లలో కుటుంబసభ్యులు ఏదో సమావేశంలో ఉన్నారు. ఒక్కసారిగా ఇళ్లు బురదలో కూరుకుపోవడంతో, ఈ విషాదం చోటు చేసుకుంది. మూడేళ్ల బాలికసహా, ఆచూకీ తెలియని ముగ్గురి కోసం వెతుకుతున్నట్టు జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ ప్రతినిధి అబ్దుల్ ముహారీ తెలిపారు. బురద మేట ఎక్కువగా ఉండడంతో, గాలింపు చర్యలకు విఘాతం కలుగుతున్నదని అన్నారు. కాగా, 17,000 ద్వీపాలతో కూడిన ఇండోనేషియాలో కాలానుగుణంగా కురుస్తున్న వర్షాలు ఇండోనేషియాలో తరచుగా కొండచరియలు విరిగిపడుతుంటాయి. వరదలతో లోతట్టు ప్రాంతాలు జలమయమవుతాయి. పర్వత ప్రాంతాలతోపాటు, సారవంతమైన వరద మైదానాల్లోనూ లక్షలాది మంది నిరాశ్రయులు అవుతారు.

## మనుగడ అసాధ్యం (మొదటి పేజీ తరువాయి)

కసిరెడ్డి మణికంఠరెడ్డి, పుట్టా లక్ష్మణ్, సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.చాయాదేవి, జిల్లా సహాయ కార్యదర్శులు కమతం యాదగిరి, స్టాలిన్ తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం కూనంనేని సాంబశివరావు మీడియాతో మాట్లాడుతూ రాజ్యాంగానికి బిజెపి తూట్లు పొడుస్తున్నదని, మెడలో దండ వేస్తూ అంబేడ్కర్ ఊపిరి తీసే బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ లాంటి ఫాసిస్టు శక్తులు ఉన్నాయని చెప్పారు. రాజ్యాంగాన్ని సాక్షాత్తు అంబేద్కర్ కూడా మార్చలేరని మోడీ చెబుతున్న మాటలు, ఆయన పెదవి నుండి వస్తున్నాయని, మనస్ఫూర్తిగా చెబుతున్నవి కాదన్నారు. రాజ్యాంగానికి బిజెపి తూట్లు పొడిచిందని, విచ్ఛిన్నం చేస్తోందని విమర్శించారు. రాజ్యాంగ ఆకారం అలాగే ఉంటుందని, అందులోని అంశాలను ఒక్కొక్కటిగా మారుస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జమ్ముకశ్మీర్, ముస్లిం త్రిపుల్ తలాఖ్, పౌరసత్వం ఇలా ఒక్కో అంశాన్ని తొలగిస్తూ, రాజ్యాంగాన్ని బలహీనపరుస్తూ, దేశానికి బిజెపి ప్రమాదకారిగా మారిందని విమర్శించారు. చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం ఉండాలా? వద్దా అనేది పెద్ద సవాల్‌గా మారిందని, బిఆర్.అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపైనే ఉన్నదన్నారు. మోడీ మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేందుకు అన్ని సిద్ధం చేసుకున్నారని, రాజ్యాంగం ఉండబోదని, నియంతృత్వం రాజ్యమేలే పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. లౌకిక వాదం ఇప్పటికే భంగం కలుగుతోందని, మతోన్మాదం పెరిగి ముందుకొస్తుందని, ఆర్‌ఎస్‌ఎస్ పరివార్ ఆగడాలు పెరుగుతున్నాయని ఆయన తెలిపారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారమే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని గుర్తు చేశారు. బిజెపిని ఓడించేందుకు లౌకిక శక్తులు ఏకమవ్వాలని, కాంగ్రెస్ పార్టీ అందరినీ కలుపుకునిపోవాలని చాడ వెంకట్‌రెడ్డి సూచించారు.

## పెరిగాయ్...(మొదటి పేజీ తరువాయి)

నియంత్రణను పాటించింది. బడ్జెట్ పరిమితులకు లోబడి మార్కెట్ రుణాలు తీసుకొని, ప్రణాళిక ప్రణాళికేతర ఖర్చులకు సరిపడేలా సర్దుబాటు విధానాన్ని అనుసరించింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ నాలుగు నెలల్లో తీసుకున్న కొత్త అప్పులు కూడా గత ప్రభుత్వం చేసిన అప్పులు, వడ్డీలు చెల్లించేందుకు కూడా సరిపోలేదు. గతంతో పోలిస్తే రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జిఎస్‌డిపి) పెరిగిన నేపథ్యంలో రుణాలు తీసుకునే పరిధి పెరిగింది. జిఎస్‌డిపి ఎక్కువగా ఉన్నప్పటికీ ప్రభుత్వం తక్కువ అప్పులు చేయడం కొత్త మార్పునకు సంకేతమని పలువురు చెబుతున్నారు. సాధారణంగా ప్రభుత్వాలు తాము చేసే రీపేమెంట్ల కంటే ఎక్కువ రుణాలు తీసుకుంటాయి. కానీ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న రుణం కంటే ఎక్కువ కిస్తులు చెల్లించింది. తెచ్చిన అప్పుల కంటే తిరిగి చెల్లింపులు చేసింది ఎక్కువగా ఉండటం ఆర్థిక క్రమశిక్షణకు అద్దం పడుతోందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

**రోజుకూ రూ.207 కోట్ల చెల్లింపులు**

గత ప్రభుత్వం హయాంలో చేసిన అప్పులకు వడ్డీలు కలిపి తిరిగి చెల్లించేందుకు గడిచిన 125 రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం సగటున ఒక రోజుకు రూ.207 కోట్లు ఖర్చు పెట్టింది. గత ప్రభుత్వం ఇబ్బడి ముబ్బడిగా చేసిన అప్పులకు వడ్డీలు, కిస్తీలను చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యమిచ్చినట్లు స్పష్టమవుతోంది. పదేళ్లలో రాష్ట్ర ఖజానాపై మోయలేనంతగా పెరిగిన రుణభారం తగ్గించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. అలాగే ప్రభుత్వం ప్రజోపయోగమైన నిర్మాణాలకు, పనులకు మరో రూ.5816 కోట్లు మూలధన వ్యయంగా ఖర్చు చేయటం గమనార్హం. గతంతో పోలిస్తే అప్పులు తగ్గుముఖం పట్టడం శుభసూచకం. కొంతమేరకు అప్పులను నియంత్రించటంలో రాష్ట్ర ప్రభుత్వం విజయం సాధించిందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

**గతంతో పోలిస్తే అప్పులు తక్కువే**

రాష్ట్ర ప్రభుత్వం 2023 డిసెంబర్ నుంచి ఇప్పటి వరకు నాలుగు నెలల్లో రూ.15,968 కోట్లు అప్పులు తీసుకుంది. కాగా గత 2022–23 సంవత్సరంలో ఇదే వ్యవధిలో రూ.19,569 కోట్లు, 2021–22లో రూ.26,995 కోట్ల అప్పులు తీసుకుంది. అయితే 2024–25 ఓటాన్ అకౌంట్ బడ్జెట్లో రూ. 59,625 కోట్ల రుణాలను ప్రభుత్వం అంచనా వేసింది. ఇందులో ఇప్పటి వరకు కేవలం రూ.2500 కోట్లను అప్పుగా తీసుకుంది.

## సురక్షిత, సమృద్ధ భారత్
(మొదటి పేజీ తరువాయి)

వాహన రంగానికి ప్రోత్సాహం, వందేభారత్ విస్తరణ, దేశ ఉత్తర, దక్షిణ, తూర్పు ప్రాంతాల్లోనూ బుల్లెట్ రైలు, రక్షణ, వంటనూనె, ఇంధన రంగాల్లో స్వయం సమృద్ధి, గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి, వినియోగానికి ప్రోత్సాహం, గ్రీన్ ఎనర్జీ, ఫార్మా, సెమీ కండక్టర్, ఎలక్ట్రానిక్స్, ఇన్నోవేషన్, లీగల్ ఇన్సూరెన్స్, వాహన రంగాల్లో ప్రపంచ స్థాయి హబ్‌ల ఏర్పాటు, అంతరిక్ష రంగంలో భారత సామర్థ్యాన్ని పెంచేందుకు కచ్చితమైన ప్రణాళిక, విదేశాల్లోని భారతీయుల భద్రతకు హామీ, ఉద్యోగ నియామకాల్లో పేపర్ లీకేజీల నివారణకు కఠిన చట్టం, పారదర్శకంగా నియామక ప్రక్రియ, అంకురాలకు నిధులు, మెంటార్‌షిప్‌తో మద్దతు వంటి వాటిని మ్యానిఫెస్టోలో చేర్చింది.

**యువత ఆకాంక్షలను ప్రతిబింబిస్తోంది : మోడీ**

మేనిఫెస్టో విడుదల కార్యక్రమం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడారు. 'బంగాల్, అసోం, ఒడిశా, కేరళ, తమిళనాడులో ఈరోజు పండుగలు జరుపుకుంటున్నారు. నవరాత్రుల్లో భాగంగా ఇవాళ కాత్యాయనీ దేవి పూజ చేసుకుంటాం. ఇవాళ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి కూడా. సంకల్ప్ పత్ర తయారుచేసిన రాజ్‌నాథ్ బృందానికి అభినందనలు. సంకల్ప్ పత్ర తయారీకి సూచనలు ఇచ్చిన లక్షలమందికి అభినందనలు. నాలుగు స్తంభాలతో సంకల్ప్ పత్రకు పునాదులు వేశాం. యువశక్తి, నారీశక్తి, గరీబ్, కిసాన్‌ను దృష్టిలో ఉంచుకునే సంకల్ప్ పత్ర తయారీ చేశాం. దేశ యువత ఆకాంక్షలను మా సంకల్ప్ పత్ర ప్రతిబింబిస్తోంది. ఈ పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తెచ్చాం. మోడీ పేదల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నాం' అని మోదీ చెప్పారు. అనంతరం, విశ్వబంధు, సురక్షిత భారత్, సమృద్ధ భారత్, ఈజ్ ఆఫ్ లివింగ్, గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్, ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, సాంస్కృతిక వికాసం, సుపరిపాలన, స్వస్థ భారత్, అత్యుత్తమ శిక్షణ, క్రీడావికాసం, సంతులిత అభివృద్ధి, సాంకేతిక వికాసం, సుస్థిర భారత్ వంటి మేనిఫెస్టోలో పొందుపర్చిన 14 అంశాలను వివరించారు.

## అంటే అర్థం ఏమిటి?
(మొదటి పేజీ తరువాయి)

పదేళ్ల పాలనలో యువత, రైతులు సహా దేశ ప్రజల ప్రయోజనాల కోసం మోడీ ఏమీ చేయలేదని విమర్శించారు. యువత ఉపాధి అవకాశాల కోసం ఆందోళనలు చేస్తున్నారని తెలిపారు. నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. వీటి పరిష్కారంపై భాజపా మేనిఫెస్టోలో ఒక్క హామీ లేదని ఆరోపించారు. రాహుల్ గాంధీ స్పందిస్తూ... బిజెపి మ్యానిఫెస్టోలో ద్రవ్యోల్బణం, నిరుద్యోగం ఎక్కడ కనిపించడం లేదన్నారు. 'ప్రజల జీవితాలకు సంబంధించిన అతి ముఖ్యమైన అంశాలను చర్చించడానికి కూడా కాషాయ పార్టీ ఇష్టపడు. ఇండియా కూటమి ప్రణాళిక చాలా స్పష్టంగా ఉంది. అందులో 30 లక్షల పోస్టులకు రిక్రూట్‌మెంట్, చదువుకున్న ప్రతి యువకుడికి లక్ష రూపాయల పర్మినెంట్ ఉద్యోగం' అని ఆయన ట్వీట్ పూర్వకంగా తెలిపారు. ఈసారి యువత ప్రధాని మోడీ ట్రాప్‌లో పడబోదని, ఆయన ఇప్పుడు కాంగ్రెస్ చేతులను బలోపేతం చేసి దేశంలో ఉపాధి విప్లవాన్ని తీసుకొస్తారని అన్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ సోషల్ మీడియా ద్వారా స్పందించారు. అధికార పార్టీ మేనిఫెస్టో ఒక బూటకం అని, వారి నిజమైన మేనిఫెస్టో 'సంవిధాన్ బద్లో పాత్ర' (రాజ్యాంగాన్ని మార్చే మ్యానిఫెస్టో) అని ఆరోపించారు. 'దేశం, సమాజం, ప్రజాస్వామ్యంపై బిజెపి ఈ కుట్రలన్నీ అట్టడుగు నుంచి ప్రారంభిస్తుందని గుర్తుంచుకోండి.. ముందుగా అగ్రనేతలు ప్రజల ముందు రాజ్యాంగంపై ప్రమాణం చేస్తారని., కానీ రాత్రికి రాత్రే రాజ్యాంగాన్ని ధ్వంసం చేసేందుకు కూడా స్క్రిప్ట్ రాస్తారంటూ పేర్కొంది. ఆపై పూర్తి అధికారం దక్కిన తర్వాత రాజ్యాంగంపై దాడికి దిగుతారని'' అని ప్రియాంక గాంధీ ఆరోపించారు. 2014 మేనిఫెస్టోలో నల్ల ధనాన్ని వెనక్కి తీసుకొస్తామని మోడీ హామీ ఇచ్చారని కాంగ్రెస్ అధికార ప్రతినిధి పవన్ ఖేడా అన్నారు. కానీ, చివరకు ఎన్నికల బాండ్లను తీసుకొచ్చారని ఎద్దేవా చేశారు. ఈశాన్య భారత్‌లో భద్రతను కట్టుదిట్టం చేస్తామని బిజెపి హామీ ఇచ్చిందని.. కానీ, అక్కడ ప్రస్తుతం హింస చెలరేగుతోందన్నారు. 100 జిల్లాల్లో పేదరికాన్ని పూర్తిగా తొలగిస్తామన్న గత హామీని పూర్తిగా విస్మరించారన్నారు. 'ప్రపంచ ఆకలి సూచీ'లో భారత్ స్థానమే అందుకు నిదర్శనమన్నారు. ఈ నేపథ్యంలో బిజెపి తప్పుడు హామీలపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారన్నారు.

## తప్పినకొద్దీ అక్రమాలే!
(మొదటి పేజీ తరువాయి)

చైల్డ్‌కేర్, సకల జనుల సమ్మె సెలవులకు సంబంధించిన జీతం డబ్బు ట్రెజరీకి చెల్లించాలనే నిబంధన వెనుక అసలు మతలబు సులభంగా అర్థమవుతూనే ఉంది. ముందస్తు అనుమతి, సెలవు మంజూరు ఉత్తర్వులతో వినియోగించుకునే ఈ రకమైన సెలవులను సర్వీసు పుస్తకాల్లో రికార్డు చేసి వివిధ ఖాతాల నుంచి వినియోగించుకున్న రోజులను రాష్ట్రమంతటా మినహాయించి యథావిధిగా జీతం మంజూరు చేస్తుండగా ఇక్కడ మాత్రం మరోరకంగా జరుగుతోందని ఉపాధ్యాయవర్గాలు ఆరోపిస్తున్నాయి. ఈ నిబంధన సదరు అధికారి పెట్టిందే తప్ప క్లరికల్ సిబ్బందికి ఏ మాత్రం సంబంధంలేని అంశంగా చెబుతున్నారు. ఇక మెడికల్ లీవ్‌కు సంబంధించిన అంశంలో చలానాల పేరుతో లక్షల రూపాయలను అనధికారిక వ్యక్తికి పంపించమని ఆదేశించి రెండున్నర ఏళ్లుగా చలాన్ కట్టకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఒకవేళ ఫేక్ చలాన్ అయితే అది మాసాంతపు వేతనాల సైట్‌లో కనిపించదని ఉపాధ్యాయవర్గాలు చెబుతున్నారు. అది గుర్తించడంలో విఫలమైన అధికారి ప్రస్తుతం తప్పించుకునే యత్నంలో భాగంగా జూనియర్ అసిస్టెంట్ పేరును ఇరికించడం అమానవీయమని అంటున్నారు.

**దిద్దుబాటులో బాధ్యతారాహిత్యం**

దాదాపు 75 శాతం అంధత్వం ఉన్న వ్యక్తికి జీతాలకు సంబంధించిన అతి ముఖ్యమైన పనిని అప్పగించడం, ఆమెకు ఎస్కార్ట్ అని వారు వివిధ ఫిర్యాదుల్లో, వార్తా పత్రికల్లో పేర్కొన్నట్లు మళ్లీ 75 శాతం అంధత్వం ఉన్న వ్యక్తిపై ఆధారపడడం విడ్డూరమని చెబుతున్నారు. తనకేమీ సంబంధం లేదన్నట్లుగా చెబుతున్న అధికారి 28 నెలలుగా ఉపాధ్యాయుల సెలవు డబ్బులు చలానా కట్టకపోయినా సప్లమెంటరీ బిల్లు క్లెయిమ్ కాకపోయినా, ఉపాధ్యాయులు ఉపయోగించని సరెండర్ లీవ్స్‌కు సంబంధించిన డిఎ వ్యత్యాసాలు జమ అయినప్పటికీ రీకన్సిలేషన్ షీట్‌పై ఎలా సంతకాలు చేస్తారని ప్రశ్నిస్తున్నారు. అధికారికంగా వివిధ బిల్లులు చలాన్లు చెల్లించలేదని, బిల్లు క్లెయిమ్ చేయలేదని ఎలా ఒప్పుకుంటారని అర్థం కావడంలేదంటున్నారు. జూనియర్ అసిస్టెంట్లు తిరుమల, ఆమె భర్త రాజ్‌కుమార్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేయించి ఎఫ్ఐఆర్ కాపీలను అధికారులకు పంపించిన డ్రాయింగ్ ఆఫీసర్ ఆ ఉద్యోగి రెండు రోజులు పాఠశాలకు హాజరయితే పోలీసులకు ఫిర్యాదు చేసి అరెస్టు చేయకుండా తన వెంట బ్యాంకుకు తీసుకెళ్లి ఎలా చలానాలు కట్టించారని చర్చ కొనసాగుతోంది. దీని ఆంతర్యం ఏమిటోనని ఉపాధ్యాయులు అంటున్నారు. ఉపాధ్యాయులు మార్చి 27వ తేదీన ఇచ్చిన మౌఖిక ఫిర్యాదు మేరకు దిద్దుబాటు చర్యలు చేపట్టానని చెబుతున్న విషయంలో వారి రెండేళ్ల జాప్యానికి, నిర్లక్ష్యానికి, బాధ్యతారాహిత్యానికి సమాధానం చెప్పాల్సిన అవసరముందని ఉపాధ్యాయ వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి. 2021 డిసెంబర్ 6 నుంచి 2021 డిసెంబర్ 20 వరకు 15 రోజులు పిల్లల సంరక్షణ సెలవులో ఉన్న ఒక ఉపాధ్యాయురాలు బిల్లు సమర్పణకు ముందే 21వ తేదీన తిరిగి డ్యూటీలో జాయిన్ అయితే రూ.34600 నగదు రూపంలో తీసుకుని చలానా కడతామన్నారో సమాధానం చెప్పాలంటున్నారు. ఒకవేళ వారి జూనియర్ అసిస్టెంట్ డబ్బు తీసుకుని ఉంటే ఉపాధ్యాయురాలికి రీఫండ్ చేసి సర్వీసు పుస్తకంలో ఉత్తర్వులను పేర్కొంటూ ఎంట్రీ చేస్తే సరిపోయేది కదా? అని ప్రశ్నిస్తున్నారు. ఉపాధ్యాయుల 2022 మార్చి మెడికల్ లీవ్ జీతం పెండింగ్‌లో ఉండగా ప్రతి నెలా ఏదో ఒక సెలవుపై వెళ్లే వారి సెలవుల మంజూరు ఉత్తర్వులు, రీఫండ్ చేసిన చలానా వివరాలు వెల్లడిస్తే బాగుంటుందని, వరుసగా 11 రోజుల ఆకస్మిక సెలవులు కాకుండా జాగ్రత్త పడుతూ మధ్యలో ఎలాంటి హాజరు ధృవీకరణ లేకుండా ఆన్‌డ్యూటీ వినియోగించారా స్పష్టం చేయాలని ఉపాధ్యాయ వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి.

**చర్యలకు జాప్యమెందుకు?**

ఉపాధ్యాయుల ఫోన్‌కాల్స్ అటెండ్ చేయకుండా సెలవు పత్రం వాట్సాప్‌లో పెడితే స్పందించకుండా పాఠశాలలో ఉపాధ్యాయులిద్దరూ లేని సమయంలో డిప్యుటేషన్ అలాట్ చేయకుండా ఒక కేలండర్ సంవత్సరంలో రెండు ఐచ్ఛిక సెలవులు అవకాశం ఇవ్వకుండా అడ్డుపడి తీవ్ర మానసిక వేదనకు గురిచేశారని వాపోతున్నారు.

## చర్చకు మేము సిద్ధం
(మొదటి పేజీ తరువాయి)

ఏలుతున్నారని కెసిఆర్ దిగజారుడు మాటలు మాట్లాడడం సిగ్గు చేటన్నారు. కాళేశ్వరం సాగునీటి ప్రాజెక్టుల పేరుట లక్షల కోట్లు రుణాలు తెచ్చి ఒక్క ఎకరానికి కూడా నీరు ఇవ్వలేదని, భద్రాద్రి, యాదగిరి పవర్ ప్రాజెక్టులకు టెండర్లు లేకుండానే నామినేషన్ పద్ధతిపై నిర్మాణ అవకాశాలను కల్పించారని ఆయన తెలిపారు. మాయ మాటలు చెప్పి బురిడి కొట్టించడంలో కెసిఆర్ దిట్ట అని, బొగ్గు దొరికే చోట కాకుండా 350 కిలోమీటర్ల దూరంలో పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం వెనుక ఉన్న మతలబు ఏమిటని భట్టి ప్రశ్నించారు. బిఆర్‌ఎస్ తప్పిదాల కారణంగా రూ. 25వేల కోట్ల నుంచి యాదాద్రి పవర్ ప్లాంట్ వ్యయం రూ. 35వేల కోట్లకు పెరిగిందని ఆయన తెలిపారు. సోలార్ విద్యుత్‌ను యూనిట్ 59 పైసలకే తయారవుతుండటే తొమ్మిది రూపాయల వ్యయంతో తయారయ్యే ఎన్‌టిపిసి విద్యుత్ అవసరమా అని భట్టి ప్రశ్నించారు. అంబేద్కర్ ఆలోచనలతో రాష్ట్రంలో పాలన సాగుతుందని ఆయన మార్గాన్ని అనుసరించడమే ఆయనకు ఇచ్చే నివాళి అని విక్రమార్క తెలిపారు. ప్రపంచ మేధావిగా పేరొందిన అంబేద్కర్ ఆలోచనలతో భారతదేశం బలమైన ప్రజాస్వామ్యం దేశంగా నిర్మించబడిందని భట్టి తెలిపారు. మీడియా సమావేశంలో పంచాయితీ రాజ్ సంఘటన్ కన్వీనర్ కిరణ్ ముగబాత్సవ్, గిద్దంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర కమిటీ అధ్యక్షులు మహ్మద్ జావిద్, కాంగ్రెస్ ప్రజా సంఘాల నాయకులు, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## కేంద్ర సర్కార్ విఫలం
(మొదటి పేజీ తరువాయి)

జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిరసన దీక్ష చేపట్టారు. అంతకుముందు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలే అవుతోందని, పదేళ్ల పాటు బిజెపి, బిఆర్‌ఎస్ అధికారంలో ఉండి ఇచ్చిన హామీలు ఎంత వరకు అమలు చేశారో ప్రజలకు తెలియజేయాలన్నారు. అధికారంలోకి వస్తే నల్లధనాన్ని బయటకు తీసుకువచ్చి, 15 లక్షల రూపాయలు బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని హామీ ఇచ్చి ప్రజలను మోసం చేశారన్నారు. నల్లచట్టాలను తీసుకువచ్చి ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు దీక్ష చేస్తే వెయ్యి మంది చనిపోవడానికి కారణమయ్యారని, అయినప్పటికీ స్పందించని బిజెపి ఏ మొఖం పెట్టుకుని రైతుల గురించి మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మోసం చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ పంచవర్ష ప్రణాళికల ద్వారా పరిశ్రమలు తీసుకువస్తే ఆదానీ, అంబానీలకు దారాదత్తం చేస్తున్నారని వాపోయారు. తెలంగాణ అమరవీరులపై పార్లమెంటులో మోడీ అవమానకరంగా మాట్లాడుతుంటే పార్లమెంటులో ఉన్న బండి సంజయ్ నోరు మెదపలేదన్నారు. బిజెపి ప్రభుత్వ హయాంలో తెలంగాణ విభజన హామీలు అమలు కాలేదన్నారు. శ్రీరాముడు పేరుతో ఇంటింటికి అక్షింతలు పంచుతూ దేవుడి పేరుతో ఓట్లు అడిగి రాజకీయం చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. వేములవాడ, కొండగట్టు దేవాలయాల అభివృద్ధికి బండి సంజయ్ ఒక్క పైసా ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశ ఐక్యత కోసం ఎంతో మంది ప్రాణాలు అర్పించిందని, బిజెపి చేసిందేమిటని ప్రశ్నించారు. మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, వేములవాడ ఎమ్మెల్యే ఆదిశ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, కోడూరి సత్యనారాయణ, జిల్లా ఇంచార్జి నరసింహారెడ్డి, పురుమల్ల శ్రీనివాస్, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఒడితెల ప్రణవ్, వైద్యుల అంజన్ కుమార కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఎండి తాజ్, కొరివి వేణు కుమార్, పులి ఆంజనేయులు, లింగంపల్లి బాబు, ఆకారపు భాస్కర్ రెడ్డి, సంగీతం శ్రీనివాస్, ఎం.రాజేందర్ తదితరులుఉన్నారు.

## పునరావృతం!
(మొదటి పేజీ తరువాయి)

పాత ప్రయోగం చేసిందన్నారు. అప్పుడు వరుసగా రెండుసార్లు అధికారంలో ఉన్న బిజెపి పాలనను సోనియాగాంధీ నేతృత్వంలో దేశ ప్రజలు తిరస్కరించారని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా నాటి పరిస్థితులే పునరావృతమవుతాయని తెలిపారు. అప్పటిలాగే వరుసగా రెండుసార్లు అధికారంలో ఉన్న బిజెపిని తిరస్కరించి, రాహుల్ గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్‌ను గెలిపిస్తారని, అప్పుడే తమ కష్టాలు తీరుతాయని ప్రజలు ఆశగా చూస్తున్నారని రేవంత్ రెడ్డి అన్నారు.



# 18వ లోక్‌సభ ఎన్నికల సమరం 2024

| పోలింగ్ | ఏప్రిల్ 19 | ఏప్రిల్ 26 | మే 7 | మే 13 | మే 20 | మే 25 | జూన్ 1 | ఓట్ల లెక్కింపు |
|---|---|---|---|---|---|---|---|---|
| సీట్లు | 102 | 89 | 94 | 96 | 49 | 57 | 57 | జూన్ 4 |

## విజయ్ అభిమానుల దారెటు?

**చెన్నై:** తమిళనాడులో ఎప్పుడు ఎన్నికలొచ్చినా ప్రముఖ నటులు రజనీ కాంత్, 'దళపతి' విజయ్ ఎవరిపక్షమన్న అంశంపై తీవ్ర చర్చ జరుగుతుంది. అయితే, రజనీ ఇప్పటికే పూర్తిగా రాజకీయాలు వదిలేసినట్లు స్పష్టం చేయడంతో ఆయన అభిమానులు వారి ఇష్టానుసారం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఇక ఇటీవలే 'తమిళగ వెట్రి కళగం' పార్టీని స్థాపించి, రాష్ట్రవ్యాప్తంగా యువతలో సరికొత్త ఆశలు రేపిన దళపతి విజయ్ ఎటు వైపు అన్నది ఇప్పుడు సర్వత్రా ఆసక్తిగా మారింది. విజయ్ పార్టీని స్థాపించిన కొద్దినాళ్లకే 76 లక్షల మంది ఆ పార్టీ సభ్యత్వం స్వీకరించారు. పార్టీ స్థాపన నుంచి ఆయన కేవలం ప్రకటనల ద్వారా మాత్రమే పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళుతున్నారు. తమిళనాడు ప్రజలు ఏం ఆశిస్తున్నారో తాము దాన్ని నెరువేరుస్తామని పదేపదే చెబుతున్నారు. అంతేగాక పార్టీ సిద్ధాంతాలు, జెండా, అజెండా తదితరాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ఏం చేయాలన్నది తాను చూసుకుంటానని నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తున్నారు. మరోవైపు విజయ్ పూర్తిస్థాయి రాజకీయ నేతగా మారాలని, తమిళ రాజకీయాల్లో చక్రం తిప్పాలని ఆయన అభిమానులు, కార్యకర్తలు కోరుకుంటున్నారు. 2026 అసెంబ్లీ ఎన్నికలే తమ లక్ష్యమని, ఈ లోక్‌సభ ఎన్నికల్లో తాము తటస్థంగా ఉంటామని ఇప్పటికే విజయ్ ప్రకటించారు. దీంతో ఈ ఎన్నికల్లో ఆయన పార్టీ పోటీ చేయనందున... ఆయన అభిమానులు, కార్యకర్తలను తమవైపు తిప్పుకునేందుకు అన్ని పార్టీల నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. విజయ్ మాత్రం వీటన్నింటికీ దూరంగా ఓ చిత్రం షూటింగ్ కోసం ఆస్ట్రేలియాలో బిజీగా ఉన్నారు.

## మళ్లీ ఓడతాను.. సెంచరీ కొడతాను..



ఎన్నికలు వస్తే ఎవరైనా గెలవాలన్న పట్టుదలతోనే పోటీకి దిగుతారు. చివరి వరకూ పోరాడతారు. కానీ, 'ధర్తీ పకడ్' (ఎప్పుడూ గెలవని వ్యక్తి)గా ముద్రపడిన హన్సురామ్ అంబేద్కరీ మాత్రం ఓడిపోవాన్న ఉద్దేశంతోనే పోటీ చేస్తున్నాడు. ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో ఆగ్రా జిల్లాలోని ఖేరాగఢ్, ఫతేపూర్ సిక్రి నియోజకవర్గాల నుంచి పోటీకి సిద్ధమయ్యాడు. ఈ రెండు నియోజకవర్గాల్లోనూ ఓటమి ఖాయమంటూ తెగ సంబరపడిపోతున్నాడు. అందుకు కారణం లేకపోలేదు. 78 ఏళ్ల హన్సురామ్ ఇప్పటి వరకూ 98 పర్యాయాలు ఎన్నికల్లో ఓటమి చవిచూశాడు. ఈసారి కూడా, రెండు నియోజకవర్గాల్లోనూ ఓడడం ఖాయమని, తద్వారా వంద సార్లు ఓడిన అభ్యర్థిగా చరిత్ర సృష్టిస్తానని ధీమా వ్యక్తం చేస్తున్నాడు. 1985లో ఖేరాగఢ్ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థితో పోటీపడ్డాడు. గ్రామ్ ప్రధాన్, రాష్ట్ర అసెంబ్లీ, గ్రామపంచాయతి, ఎంఎల్‌సి, లోక్‌సభ... ఇలా గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకూ జరిగే ఎన్నికల్లో పోటీ చేయడం, ఓడిపోవడం తనకు అలాటైందని గొప్పగా ప్రకటించుకుంటున్న హన్సురామ్, పరాజయాల సెంచరీ పూర్తి చేసినప్పటికీ, రికార్డును మాత్రం నెలకొల్పే అవకాశం లేదు. ఎందుకంటే, కాకా జోగిందర్ సింగ్ అనే వ్యక్తి 300 కంటే ఎక్కువ పర్యాయాలు ఎన్నికల్లో పోటీపడి, ఓటమిపాలయ్యాడు.

# ఎవరు మిత్రులు? ఎవరు శత్రువులు?




లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో, మహారాష్ట్రలో నెలకొన్న పరిస్థితులను చూస్తే ఎవరికైనా ఈ అనుమానం రాక తప్పదు. నిన్నటి మిత్రులు నేడు శత్రువులుగా... నాటి శత్రువులే నేటి మిత్రులుగా చలామణి అవుతున్నారు. పార్టీలు విడిపోవడం, కొత్త పొత్తులు తెరపైకి రావడం వంటి మార్పుల కారణంగా కొత్తకొత్త సమీకరణలు ఏర్పడుతున్నాయి. ఒకప్పటి సహోద్యోగులు ప్రత్యర్థులుగా, శత్రువులు మిత్రపక్షాలుగా మారిన రాజకీయ పునరుద్ధరణలను ఇక్కడ చూడవచ్చు. ఇటీవలే, ఎన్నికల ప్రచారంలో భాగంగా నాందేడ్‌లో కేంద్ర మంత్రి అమిత్ షా నిర్వహించిన ర్యాలీలో మాజీ ముఖ్యమంత్రి అశోక్ చవాన్, బిజెపి అభ్యర్థి ప్రతాప్ పాటిల్ చిఖాలికర్ ఒకే వేదికను పంచుకోవడమే దీనికి ఉదాహరణ. లాతూర్ జిల్లాలోని లోహా నుండి అవిభక్త శివసేన ఎమ్మెల్యేగా ఉన్న చిఖాలికర్ 2019లో బిజెపిలో చేరారు. తరువాతి లోక్సభ ఎన్నికలలో కాంగ్రెస్ కంచుకోట అయిన నాందేడ్ నుండి సిట్టింగ్ కాంగ్రెస్ ఎంపి అశోక్ చవాన్‌ను ఓడించారు. మోడీ, అప్పుడు ప్రచార ర్యాలీలో, ఆదర్శ్ సొసైటీ కుంభకోణంపై చవాన్‌ను లక్ష్యంగా చేసుకొని విమర్శలు గుప్పించారు కూడా. అప్పటి మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ కూడా చవాన్‌ను తీవ్ర స్థాయిలో విమర్శించారు. అతను కేవలం ఒక డీలర్ మాత్రమేనని, నాయకుడు కారని ధ్వజమెత్తారు. అయితే, చవాన్ ఈ ఏడాది ఫిబ్రవరిలో బిజెపిలో చేరి, రాజ్యసభ సభ్యుడిగా మారారు. ఆయన ఇప్పుడు మరఠ్వాడా ప్రాంతంలో చిఖాలికర్, ఇతర బిజెపి అభ్యర్థుల కోసం ప్రచారం చేస్తున్నారు. శివసేనకు చెందిన శ్రీరంగ్ బర్నే 2019లో మావల్ లోక్‌సభ నియోజకవర్గంలో ఎన్‌సిపి నాయకుడు అజిత్ పవార్ కుమారుడు పార్థ్ పవార్‌నువ ఓడించారు. శరద్ పవార్ పెద్ద కుటుంబంలోని సభ్యుడు ఎన్నికల ఓటమిని రుచి చూడడం అదే మొదటిసారి. కాగా, గత ఏడాది అజిత్ పవార్ బిజెపితో చేతులు కలిపి, తన పినతండ్రి శరద్ పవార్ నుంచి విడిపోయారు. వేరు కుంపటి పెట్టి, ఎన్‌సిపిని రెండుగా చీల్చేశారు. ఇప్పుడు ఆయన బర్నేకు మద్దతుగా ప్రచారం చేస్తున్నారు. ఒకప్పుడు తన కుమారుడిని ఓడించిన బర్నేను గెలిపించాలని ఓటర్లను కోరుతున్నారు. 2019లో శిరూర్ లోక్‌సభ నియోజకవర్గంలో శివసేన సిట్టింగ్ ఎంపి శివాజీరావు అధల్‌రావు పాటిల్‌పై పోటీ చేసేందుకు అవిభక్త శివసేనలో ఉన్న ప్రముఖ టెలివిజన్, సినీ నటుడు అమోల్ కోల్హేను అజిత్ పవార్ ఒప్పించారని చెబుతున్నారు. అధల్‌రావు పాటిల్‌ను ఓడించిన కోల్హే ఇప్పుడు శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సిపిలో ఉన్నారు. అధికార బిజెపి, శివసేన, ఎన్‌సిపి'మహాయుతి' కూటమి సీట్ల షేరింగ్ ఏర్పాటులో, శిరూర్ సీటు అజిత్ పవార్‌కు లభించింది. కోల్హేను ఓడించాలనే ఉద్దేశ్యంతో, అతను అధల్‌రావు పాటిల్‌ను ఎన్‌సిపిలో చేర్చుకున్నాడు. ఇప్పుడు అజిత్ పవార్ తన మాజీ ఆశ్రితుడు కోల్హేకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారు. ఇక ముంబయి సౌత్‌సెంట్రల్ నియోజకవర్గంలో, అవిభక్త శివసేనకు చెందిన రాహుల్ షెవాలే, శివసేన (యుబిటి)కి చెందిన అనిల్ దేశాయ్‌పై గతంలో రెండుసార్లు పోటీ పడ్డారు. 2022లో పార్టీ చీలిపోయినప్పుడు షెవాలే షిండే నేతృత్వంలోని శివసేనలో చేరారు. దేశాయ్, ఉద్ధవ్ ఠాక్రేకు అత్యంత సన్నిహితుడు. ఆయనను 'బ్యాక్‌రూమ్ యోధుడు' అని పిలుస్తారు. తన రాజ్యసభ పదవీకాలం ముగిసిన తర్వాత, దేశాయ్ తన మాజీ సహోద్యోగిపై ఎన్నికల పోటీలో అరంగేట్రం చేస్తున్నారు. బీడ్‌లో బిజెపి సిట్టింగ్ ఎంపి ప్రీతమ్ ముండే స్థానంలో ఆమె అక్క, రాష్ట్ర మాజీ మంత్రి పంకజా ముండేను అభ్యర్థిగా పార్టీ అధిష్టానం ఎంపిక చేసింది. 2019 అసెంబ్లీ ఎన్నికలలో పంకజ తన బంధువు, ఎన్‌సిపి నాయకుడు ధనంజయ్ ముండే చేతిలో ఓడిపోయారు. ధనంజయ్ ముండే ఇప్పుడు అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సిపిలో ఉన్నారు. అతను అధికార కూటమి అభ్యర్థి పంకజా కోసం ప్రచారం చేయనున్నారు. కోస్టల్ రాయ్‌గఢ్‌లో 2019లో ఎన్‌సిపికి చెందిన సునీల్ తట్కరే దీర్ఘకాల శివసేన ఎంపి అనంత్ గీతేను స్వల్ప తేడాతో ఓడించారు. శరద్ పవార్ పార్టీతో పొత్తులో ఉన్నందున కాంగ్రెస్ తత్కరేకు మద్దతు ఇచ్చింది. ఇప్పుడు, తత్కరే ఎన్‌సిపి అజిత్ పవార్ వర్గంలో ఉన్నారు, అయితే గీతే శివసేన చీలిక తర్వాత ఉద్ధవ్ థాకరే వర్గంతో ఉన్నారు. మొత్తం మీద పవార్, థాకరే కుటుంబాలు ఇప్పుడు మహారాష్ట్ర ఎన్నికల్లో ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి. మహాభారత యుద్ధాన్ని తలపిస్తూ, భీకర పోరాటానికి సిద్ధమయ్యాయి. మొత్తం మీద రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు అంటూ ఎవరూ ఉండరన్న నానుడి మహారాష్ట్ర ఎన్నికల ముఖచిత్రాన్ని చూస్తే స్పష్టమవుతుంది.

## లోక్‌సభలో మౌనవ్రతం



పార్లమెంటు సెషన్స్ జరుగుతున్నప్పుడు, లోక్‌సభలో ఎప్పుడూ తీవ్రస్థాయిలో వాదోపవాదాలు జరుగుతుంటాయి. ప్రతిపక్ష పార్టీలకు చెందిన సభ్యులు ప్రశ్నలు వేస్తూ, విమర్శలు గుప్పిస్తూ అధికార పక్షాన్ని ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తారు. మరోవైపు అధికార కూటమిలోని పార్టీల సభ్యులు ఎదురుదాడికి దిగుతారు. చాలా సందర్భాల్లో పరస్పర ఆరోపణలు, విమర్శలతో లోక్‌సభ గగ్గోలెత్తిపోతుంది. అంతటి గందరగోళ పరిస్థితుల్లోనూ, తొమ్మిది మంది ఎంపిలు నోరు మెదపకుండా 'మౌనవ్రతం' పాటించడం విచిత్రం. తమ పదవీకాలంలో వారు ఎన్నడూ చర్చల్లో పాల్గొనలేదు. ప్రశ్నలు వేయలేదు. అసలు మెదవి విప్పి మాట్లాడలేదు. ఈ జాబితాలో సినీ స్టార్లు సన్నీ డియోల్, శత్రుఘ్న సిన్హా కూడా ఉండడం విచిత్రం. వెండి తెరపై భారీ డైలాగులతో ఆకట్టుకునే వీరిద్దరూ లోక్‌సభలో నోరు ఎత్తలేదు. సన్నీ డియోల్ గురుదాస్‌పూర్ నియోజకవర్గం నుంచి బిజెపి అభ్యర్థిగా ఎన్నికయ్యారు. శత్రుఘ్న సిన్హా అసన్‌సోల్ నుంచి తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) అభ్యర్థిగా 2022లో జరిగిన బైపోల్‌లో లోక్‌సభకు ఎన్నికయ్యారు. అప్పటి సిట్టింగ్ ఎంపి బాబుల్ సుప్రియో తన పదవికి రాజీనామా చేసి, టిఎంసి నుంచి బిజెపికి మారడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. పశ్చిమ బెంగాల్‌కే చెందిన దివ్యేందు అధికారి కూడా ఈ మౌనవ్రతుల జాబితాలో ఉన్నారు. తుమ్లుక్ నియోజవర్గం నుంచి ఎన్నికైన ఆయన, ప్రస్తుతం పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు, బిజెపికి చెందిన సువేందు అధికారి సోదరుడు. ఈ నియోజకవర్గం నుంచి దివ్యేందు ఏకంగా టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీని ఓడించి సంచలనం సృష్టించారు. కానీ, లోక్‌సభలోకి అడుగుపెట్టిన తర్వాత మూగనోము పట్టారు. కర్నాటకకు చెందిన బిఎన్ బచే గౌడ (చిక్కబల్లాపూర్ నియోజకవర్గం), అనంత్ కుమార్ హెగ్డే (ఉత్తర కన్నడ నియోజకవర్గం), వి. శ్రీనివాస ప్రసాద్ (చాంరాజనగర్ నియోజకవర్గం), రమేష్ సి. జిగాజినాగి (బీజాపూర్ నియోజకవర్గం) కూడా లోక్‌సభలో మాట్లాడనేలేదు. జీరో అవర్, క్వశ్చన్ అవర్ నుంచి బిల్లులపై చర్చ వరకూ ఏ సందర్భంలోనూ వీరు తమకు అవకాశం ఇవ్వాలని కోరలేదు. వీరంతా బిజెపి సభ్యులే కావడం గమనార్హం. అస్సాంలోని లఖీంపూర్ నుంచి ఎన్నికైన ప్రధాన్ బారువా (బిజెపి), గోసీ నియోజకవర్గం నుంచి విజయం సాధించిన అతుల్ కుమార్ సింగ్ (బిఎస్‌పి) సైతం మౌనమునులే. నియోజకవర్గంలో అభివృద్ధి పనులన్నీ సకాలంలో జరుగుతున్నప్పుడు, లోక్‌సభలో మాట్లాడినా, మాట్లాడకపోయినా ఒకటేనని ప్రధాన్ బారువా తన చర్యను సమర్థించుకోవడం కొసమెరుపు.

# పాలమూరులో వంశీచంద్‌రెడ్డి గెలుపు ఖాయం?

మక్తల్‌లో బిజెపికి షాక్...

కాంగ్రెస్‌లో జలంధర్‌రెడ్డి చేరిక

జితేందర్‌రెడ్డి మార్క్ రాజకీయాలు షురూ

బిజెపిని వీడుతున్న కీలక నేతలు






**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** లోక్‌సభ ఎన్నికలు దగ్గర పడుతున్నా కొద్ది పాలమూరులో రాజకీయాలు వేగంగా మారుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత జిల్లా అయిన మహబూబ్‌నగర్ పార్లమెంటు ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాధించాలనే పట్టుదలతో కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తోంది. మాజీ ఎంపి జితేందర్‌రెడ్డి బిజెపి నుండి కాంగ్రెస్‌లో చేరడంలో ముఖ్యమంత్రి కీలక భూమిక పోషించడంతో ఆయన అనుచరులుగా ముద్ర పడిన బిజెపి నేతలు ఒక్కొక్కరుగా కాంగ్రెస్ పార్టీలో చేరిపోతున్నారు. మక్తల్, నారాయణపేట అసెంబ్లీ నియోజకవర్గాల్లో సంఘ పరివార్ బలంగా ఉండడంతో బిజెపి కి మంచి పట్టు ఉంది. ఈ రెండు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీ సాధించే దిశగా ఆ పార్టీ నేతలు పావులు కదుపుతున్నారు. అందులో భాగంగానే మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఇటీవల బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి రెండో స్థానంలో నిలిచిన జలంధర్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. మహబూబ్‌నగర్ పార్లమెంటులోని 7 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఉండడంతో ఈ గెలుపు చాలెంజిగా భావిస్తున్నారు. గతంలో బిఆర్ఎస్ పార్టీకి పట్టుగా ఉన్న జిల్లాలో ఈ దఫా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గట్టిపట్టు సాధించింది. దీంతో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి గెలుపు ఖాయమని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. చల్లా వంశీచంద్‌రెడ్డి ఇప్పటికే న్యాయ యాత్ర పేరిట పార్లమెంటు పరిధిలోని 7 నియోజకవర్గాల ప్రజల హృదయాల్లో స్థానం మంచి స్థానం సంపాదించారు. మంచి రాజకీయ పరిజ్ఞానంతో అన్ని విషయాలలో పరిణితి సాధించిన విద్యావంతుడైన చల్లా వంశీచంద్‌రెడ్డి గెలుపు పాలమూరు జిల్లా భవిష్యత్తుకు మలుపు అవుతుందని ప్రజలందరూ భావించేటట్లు నేతలు ప్రచారం నిర్వహిస్తున్నారు. ఒక వైపు ముఖ్య మంత్రి స్వంత జిల్లా కావడం మరోవైపు మహబూబ్‌నగర్ పార్లమెంటు 7 అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉండడం ఆ పార్టీకి బలం చేకూరే అవకాశాలు మెండుగా ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మిత్ర పక్షాలైన సిపిఐ, సిపిఎం మద్దతు ఉండడంతో అన్ని గ్రామాల్లో కూడా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో జోష్ పెరిగింది. ఒకవైపు పార్లమెంటు పరిధిలోని అన్ని వర్గాల ప్రజలను చల్లా వంశీచంద్ కలుపుకుని ముందుకు వెళుతున్నారనే భావం అందరిలో నెలకొంది. ఇదిలా ఉండగా బిజెపి ఎంపి అభ్యర్థి డీకే అరుణ బీసీలను, విస్మరిస్తూ, ఒక వర్గం వారికే ప్రాధాన్యతరిస్తున్నారని విషయంలో ఆ పార్టీ లోని సీనియర్ బిసి నాయకులె అంటూ పార్టీని వీడుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో గద్వాలలో బిజెపి బిసి అభ్యర్థిని బరిలో దింపితే బిఆర్‌ఎస్ అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బంధువు అనే కోణంలో ఆలోచించి గెలిపించుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అలాగే మక్తల్ బిజెపి అభ్యర్థి జలంధర్ రెడ్డి నీ కాదని స్వంత తమ్ముడు బిఆర్ఎస్ అభ్యర్థి రామ్మోహన్ రెడ్డికి మద్దతు తెలిపారని ఆరోపణలు ఉన్నాయి. ఉమ్మడి జిల్లాలోని 14 అసెంబ్లీ స్థానాల్లో ఒక్క అసెంబ్లీ నియోజకవర్గంలో కూడా బిజెపిని గెలిపించి కొనలేకపోయిందని విమర్శలున్నాయి. అలాగే డీకే అరుణ అభ్యర్థిత్వంపై సొంత పార్టీలోనే ఏడ మొహం పెడ మొహం గా ఉన్నారు. పార్టీ అభ్యర్థి, నేతల మధ్య సమన్వయం పరచడానికి రాష్ట్ర స్థాయి నాయకులు ఎవరు చొరవ చూపకపోవడం బిజెపికి కొంత ఇబ్బంది పరిస్థితులె ఉన్నట్లు తెలుస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో మహబూబ్‌నగర్ పార్లమెంటు స్థానంలో బిజెపి గెలవడం అంత సులువు కాదని విశ్లేషకులు భావిస్తున్నారు.



# రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యం

నీలం మధుకు లక్ష ఓట్లు సాధిస్తాం : జగ్గారెడ్డి

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి/ కొండాపూర్ :** రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావాలన్నదే ప్రతి ఒక్కరి ఆకాంక్ష అని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. సంగారెడ్డి నియోజకవర్గంలో ఎంపి అభ్యర్థి నీలం మధుకు లక్ష ఓట్లు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ దిశగా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఆదివారం రోజు సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం మల్కాపూర్ ఎక్స్ రోడ్డులోని వేంకటేశ్వర గార్డెన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ, టిజిఐఐసి చైర్మన్, డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి , మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి నీలం మధు, హాజరయ్యారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళ్లులర్పించారు. అనంతరం జగ్గారెడ్డి మాట్లాడుతూ, ఇందిరా గాంధీ ప్రాతినిత్యం వహించిన మెదక్ పార్లమెంట్ సెగ్మెంటకు ఘన చరిత్ర ఉందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో చేసినటు వంటి తప్పును ఈ ఎన్నికల్లో చేయకుండా జాగ్రత్తగా నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పని చేసి నీలం మధు గెలుపునకు కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇచ్చిన హామీలను అన్నింటిన్ని పార్లమెంట్ ఎన్నికల తరువాత వంద శాతం అమలు చేస్తుందని తెలిపారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగా నీలం మధును గెలిపించి పార్లమెంటుకు పంపి సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి బహుమతిగా ఇచ్చి వారి ఆశీస్సులు మనమందరం పొందాలన్నారు. జగ్గారెడ్డి ఈ ఎన్నికల్లో సంగారెడ్డి నుండి మేజార్టీ తీసుకువచ్చి నీలం మధును గెలిపిస్తాడని ఆత్మ విశ్వాసం తమకు ఉందన్నారు. గతంలో మెదక్ గడ్డ నుంచి పోటీ చేసిన ఇందిరమ్మ అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు మెదక్ జిల్లాకు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల తరువాత బిఆర్ఎస్ ఖాళీ అవడం ఖాయమన్నారు. ఎంపి అభ్యర్థి నీలం మధు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. రాహుల్ గాంధీని దేశ ప్రధానిగా చూడాలన్నదే మనందరికోరిక అన్నారు. ఇందిరా గాంధీ ప్రాతినిధ్యం వహించిన మెదక్ ప్రాంతానికి పెద్ద పెద్ద కంపెనీలను తెచ్చి యువతకు ఉపాధి కల్పించిందని గుర్తుచేశారు. మెదక్ పార్లమెంట్ పోటీ చేసేందుకు అవకాశమిచ్చిన రాహుల్ గాంధీకి , సోనియా గాంధీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి దామోదర్ రాజనర్సింహకు , మంత్రి కొండా సురేఖకు , జగ్గారెడ్డికి, జెట్టి కుసుమ కుమారుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎన్నికల్లో ఆశీర్వదించి పార్లమెంటుకు పంపాలని వేడుకుంటునన్నారు. ఇడస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్, డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, మెదక్ పార్లమెంటు అభ్యర్థి నీలం మధును గెలిపించుకోవాల్సిన అవసరం మనందరిపైన ఉందన్నారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో బూత్ వైస్‌గా పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లి నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కుసుమ కుమార్, కొండాపూర్ మండలాధ్యక్షుడు వై ప్రభు , కొండాపూర్ ఎంపిపి మనోజ్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, నర్సింహా రెడ్డి, మల్లారెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, సునీల్, సంగారెడ్డి, సదాశివపేట్, మండల అధ్యక్షులు పట్టణాద్యక్షులు, మైనర్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ట్యాపింగ్ దోషులకు శిక్ష తప్పదు

అభ్యర్థి ఎవరైనా గెలుపు కాంగ్రెస్‌దే : మంత్రి పొంగులేటి



**ప్రజాపక్షం/వైరా:** వైరాలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం వైరా నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రెవెన్యూ శాఖమంత్రి ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ ఇంచార్జి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు స్వాగతం పలికారు. మండల అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మే 17న జరిగే ఖమ్మం పార్లమెంటరీ ఎన్నికల్లో ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి ఎవరైనా సరే భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. దేశంలో పది సంవత్సరాల అధికారం ఇచ్చినా బిజెపి పార్టీ కులమతాలను రెచ్చగొట్టి అయోధ్య పేరుతో రామ నామం పేరుతో ప్రజలను మోసం చేయాలని చూస్తుందని ధ్వజమెత్తారు. గడిచిన శాసనసభ ఎన్నికల్లో ప్రజలందరి కష్టంతో పార్టీ ఐక్యతతో ఇందిరమ్మ రాజ్యాన్ని తెలంగాణలోకి అధికారంలోకి తీసుకొచ్చి దొంగల రాజ్యానికి స్వస్తి చెప్పడం జరిగిందన్నారు. రాష్ట్రంలో నాతో పాటు పెద్ద ఎత్తున ఎంతోమంది ఫోన్‌లు ట్యాప్ చేసిన ఘనత అప్పటి బిఆర్‌ఎస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఫోన్‌లు ట్యాపింగ్‌లో అప్పటి మంత్రులైన ముఖ్యమంత్రి అయిన ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని ప్రభుత్వం తన పని తాను చేసుకుంటూ పోతుందని ఘాటుగా అన్నారు. కాంగ్రెస్ వచ్చింది కరువు వచ్చిందని ప్రచారం చేస్తున్నారని, డిసెంబర్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అంతకముందు మొత్తం చేసింది కెసిఆర్ కాదా కరువు కెసిఆర్‌కి సంబంధించింది కాదా అని అన్నారు. రైతులకు ఎప్పుడు అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. కష్టపడి పనిచేద్దాం అధిక మెజార్టీతో అభ్యర్థి ఎవరైనా సరే కాంగ్రెస్ పార్టీని గెలిపిద్దాం సోనియాగాంధికి గిఫ్ట్‌గా ఇద్దామని అన్నారు. ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ కెసిఆర్ చేసిన అప్పుల నుంచి రాష్ట్రాన్ని విడిపించుకుంటున్నామని అన్నారు. వైరా నియోజకవర్గంలో పెద్ద ఎత్తున గృహాలు మంజూరు చేయాలని మంత్రి పొంగులేటిని కోరారు. పోడు భూములు సాగు కోసం ఐటిడిఏ నుండి కరెంటు ఇవ్వాలని మోటార్లు ఇప్పించాలని, గత ప్రభుత్వంలో ఐటిడిని పూర్తిగా నాశనం చేసిన ఘనత కెసిఆర్‌కి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గాప్రసాద్, తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, రాయల నాగేశ్వరరావు, కట్ల రంగారావు, శీలం వెంకటనర్సిరెడ్డి, ఏదునూరి సీతారాములు, పగడాల మంజుల, ఫణితి సైదులు, దాసరి దానియేలు, పొదిలి హరినాథ్, తుళ్లూరు బ్రహ్మయ్య, పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు, పల్లపు కొండలు, ఐదు మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులుపాల్గొన్నారు.

## భువనగిరి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం



**ప్రజాపక్షం/తిరుమలగిరి:** పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎరగడం ఖాయమని మునుగోడు ఎమ్మెల్యే, భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని లక్షల ఓట్ల మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. భువనగిరిలో కాంగ్రెస్ పార్టీ గెలుపును ప్రధాని నరేంద్రమోడి వచ్చిన ఆపలేరని, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడం ఖాయమన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో అవినీతి బిఆర్ఎస్ పార్టీని బొందపెట్టాలని ప్రకటించి ఆ పార్టీ నామరూపాలు లేకుండా ఓడించిన ఘనత కాంగ్రెస్ కార్యకర్తలదే అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో నియోజకవర్గం నుండి ఎంపి అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డికి లక్ష మెజార్టీ ఇవ్వాలని నాయకులు, కార్యకర్తలను కోరారు. అక్రమంగా వేల వందలాది కోట్లు సంపాదించిన సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నియోజవర్గంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేసి తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి వారి రుణం తీర్చుకుంటానని చెప్పారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మందుల సామేల్, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, మహిళ విభాగం అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ, మున్సిపల్ చైర్ పర్సన్ చాగంటి అనసూర్యరాములు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.






సురవరం సుధాకర్ రెడ్డి

# మలగని బత్తి

## బడుగుల బాధ – పీడితుల తరగని గాథ

పుస్తక సమీక్ష

ప్రాణ్‌రావు గారి మూడు నవలల సమాహారం ఇది. గత 8 దశాబ్దాలలో భారతదేశంలో జరిగిన కొన్ని ప్రధాన ఘటనలు లేక చారిత్రక ప్రమాణాలతో మూడు అత్యంత ముఖ్యమైన అంశాలు తీసుకొని తెలంగాణలోని ఒక శ్రామిక కుటుంబం నాలుగు తరాలుగా అనుభవించిన కష్టాలు, ఇబ్బందులు, భయంకరమైన జీవితం ఈ నవలల ప్రధాన కథనం. చాలా బాగా చిత్రీకరించారు.

తరతరాల నిస్సహాయ, దుర్భర జీవితాల్లో ఏడవ నిజాం కాలంలో అంధకారాన్ని బద్దలు గొట్టే వెలుతురు ప్రసరించింది. అదే సంగం. అదే ఆంధ్ర మహాసభ. తదనంతరం కమ్యూనిస్టు పార్టీగా మారింది. నిజాం స్వతంత్ర భారత యూనియన్‌లో చేరడానికి నిరాకరించి 'ఆజాద్ హైద్రాబాద్' పేర స్వతంత్ర రాజ్యంగా ప్రకటించుకుంటే, దానికి వ్యతిరేకంగా తెలంగాణలో సాయుధ పోరాటం ప్రారంభమయింది. దాంతో ప్రభుత్వ అణిచివేత మరింత దారుణమయింది.

ఈ దారుణమైన అణిచివేతను ప్రజలు 1947 కంటె ముందు కూడా వివిధ చోట్ల ప్రతిఘటించారు.

దారుణమైన ఘటనలు వివిధ జిల్లాలలో జరిగినా అవి చెదురు మదురు సంఘటనలు. సమన్వయం లేదు. ఆంధ్ర మహాసభ వాటిని సమన్వయ పరిచింది. సంఘ సభ్యత్వం (రెండణాలు) చిట్టీ వుంటే, వెట్టి చాకిరి నుంచి విముక్తిగా భావించేవారు. చాకిరికి పిలిస్తే చిట్టి చూపించేవారు. నీచే దండా, ఊపర్ జెండా అంతే. క్రింద లాఠీ, పైన ఎర్రజెండాతో ప్రజలు వందలు వేలుగా కదిలి భూస్వామ్య వ్యవస్థ పునాదులు బద్దలు కొట్టారు.

*** ***

శీనయ్య కొడుకు రాజన్న. శీనయ్య వాళ్ల నాయన పోశయ్య చేసిన అప్పు కింద, దొర దగ్గర వెట్టి చాకిరీ చేస్తుంటాడు. శీనయ్య భార్య చంద్రమ్మను పెళ్లి అయిన వారం లోపలే దొర తనగడీకి పిలిపించుకుని చెరుస్తాడు. చెరబడతాడు. చంద్రమ్మ కోరిక మీద ఆమె కొడుకును పక్క ఊళ్లో చదవనిస్తాడు. శీనయ్యను అడవిలో రేసులు చంపేస్తాయి. దాంతో ఆరవ తరగతి చదువుతున్న రాజన్నను దొర బడి మానిపించి తన దగ్గర వున్న అప్పు కింద పశువులు కాయడానికి పెడ్తాడు. అడవిలో రాజన్నకు సంగం కార్యకర్తతో పరిచయమవుతుంది. సంగం కార్యకర్త రాజకీయాలు నేర్పిస్తాడు. రాజన్న గ్రామంలో సంగం పెడతాడు. తెలంగాణ సాయుధ పోరాట నేపథ్యమిది.

ప్రజల్లో భయోత్పాతం సృష్టించేందుకు నిజాం రజాకార్లను ఉసి కొల్పుతాడు. రజాకార్ల అకృత్యాలకి వ్యతిరేకంగా పోరాటం మరింత తీవ్రమౌతుంది. భూస్వామ్య వ్యవస్థకి వ్యతిరేకంగా సాయుధ పోరాటం, తెలంగాణ అంతటా కారుచిచ్చులా వ్యాపిస్తుంది. రాజన్న గ్రామం తిమ్మాపురంలో కూడా సంగం బలపడుతుంది. ప్రజలు తిరగబడతారు. సాయుధ పోరాటంలో కాలంచెల్లిన బందూకులే ప్రధాన ఆయుధాలు. అయినా ప్రజలు ఆత్మ విశ్వాసం, పట్టుదలే ప్రధాన ఆయుధాలుగా పోరాటం చేస్తారు. నీచుడైన దొరను రాజన్న స్వయంగా కాల్చి చంపుతారు. దొర దాక్కుని తాను చస్తూ రాజన్నను చంపుతాడు. అలా సాయుధ పోరాటంలో వందలాదిమంది అమరులయ్యారు.

తర్వాత నైజాం సంస్థానం మీదకి యూనియన్ సైన్యం పోలీసు యాక్షను పేర వచ్చి సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనం చేసుకున్నట్లు ప్రకటిస్తుంది. రజాకార్లకు చిన్న శిక్షలు వేసి, నిజాం రాజును రాజప్రముఖ్‌గా ప్రకటించి సంవత్సరానికి కోటి రూపాయల భరణం ఇస్తారు. అప్పటికే నిజాం 400 కోట్ల సంపదతో ప్రపంచానికంతా అతి పెద్ద ధనవంతుడు, పారిపోయిన దొరలు కుటుంబాలతో సహా గ్రామాలకు తిరిగివస్తారు. ప్రజలు పంచుకున్న భూములు తిరిగి లాక్కుంటారు. షేర్వాణీలు, రూమి టోపీలు తీసివేసి, గాంధీ టోపీలు ఖద్దరు చొక్కాలు ధరించి నాయకులుగా తిరుగుతారు. వెట్టి చాకిరీ రద్దు అవుతుంది. భూకేంద్రీకరణ కొంత వరకు బద్దలవుతుంది. కానీ రాజన్న లాంటి అమరులు అనుకున్న ప్రజారాజ్యం రాలేదు.

మలగని బత్తి కొనసాగింపుగా 'నేల జారని ఊడలు' రెండవ నవలగా వచ్చింది. యూనియన్ సైన్యాల జోక్యంతో మరొక 3500 మంది కమ్యూనిస్టులు మరణించారు. సైన్యాల ఆధునిక ఆయుధాల ముందు ప్రజల కాలం చెల్లిన ఆయుధాలు నిలవలేదు. సాయుధ పోరాటానికి మద్దతు ఇచ్చిన కొన్ని వర్గాలు, ముఖ్యంగా మధ్యతరగతి వర్గాలు, వ్యాపారస్తులు, మేధావులు వెనక్కితగ్గారు. భారతదేశంలో విలీనంతో అన్ని సమస్యలు పరిష్కారమౌతాయని భావించారు. కమ్యూనిస్టులు అలా భావించలేదు. కేంద్ర సైన్యం రజాకార్లను వదిలి కమ్యూనిస్టులను వేటాడింది. కమ్యూనిస్టులపై దారుణమైన వేట కొనసాగింది. వారిపై కేసులు పెట్టి శిక్షలు విధించారు. కొంత మందికి ఉరిశిక్ష కూడా విధించారు. అంతర్జాతీయ ప్రజా సంఘాల వత్తిడితో వాటిని యావజ్జీవ కారాగార శిక్షగా మార్చారు. సాయుధ పోరాటం విరమించాల్సి వచ్చింది.

1952 ఎన్నికలలో కమ్యూనిస్టులు, ప్రజాతంత్ర వాదులు కలిసి డెమోక్రటిక్ ఫ్రంట్ పేరుతో చెయ్యి గుర్తుతో పోటీ చేసారు. కొందరు రహస్య జీవితంలో, మరి కొందరు జైళ్లలో వుండటంతో, అనేక మంది పేర్లు ఓటర్ల లిస్టులో లేకపోవడంతో అన్ని స్థానాల నుంచి పోటీ చెయ్యలేక పోయారు. అయినా తెలంగాణ ప్రాంతంలో కమ్యూనిస్టులు కాంగ్రెస్ కంటె ఎక్కువ సీట్లు గెలుచుకున్నారు. అప్పటికింకా 5 మరాట్వాడ జిల్లాలు, 3 కర్ణాటక జిల్లాలు హైద్రాబాదు రాష్ట్రంలో వున్నందు వల్ల అక్కడ వచ్చిన సీట్లతో కాంగ్రెసు బూర్గుల రామకృష్ణారావు నాయకత్వాన ప్రభుత్వం ఏర్పాటు చేసింది. నల్లగొండ నుండి ద్విసభ్య పార్లమెంటు నియోజకవర్గంలో పోటీచేసిన రావి నారాయణ రెడ్డి, సుంకం అచ్చాలు గార్లకు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ కంటే ఎక్కువ ఓట్లు రావడం దేశాన్ని నివ్వెరపరిచింది.

తెలంగాణ సాయుధ పోరాటం దేశం ముందుకు భూ సంస్కరణల అజెండా తెచ్చింది. అరకొర సంస్కరణలతో పేదలకు న్యాయంగా దక్కాల్సిన భూమి దక్కలేదు. కమ్యూనిస్టుల పోరాటానికి పోటిగా భూస్వాముల దయాదాక్షిణ్యాలతో విదిలించే వినోభా భావే గారి 'భూదాన యజ్ఞం' వచ్చింది. 'ప్రచారం బారెడు దక్కింది చారెడు'; ఆ భూములూ అన్యాక్రాంతమయ్యాయి.

తెలంగాణ సాయుధ పోరాటం మీద గొప్ప నవలలు, స్వీయ చరిత్రలు వచ్చాయి. వట్టికోట ఆళ్వారు స్వామి గారి 'ప్రజల మనిషి', మహీధర రాం మోహన రావు గారి 'ఓనమాలు', గంగినేని వెంకటేశ్వర రావు గారి 'ఎర్ర జెండాలు', దాశరథి రంగాచారి గారి 'చిల్లర దేవుళ్లు' వచ్చాయి. అలాగే దేవులపల్లి వెంకటేశ్వర రావు గారు, పుచ్చలపల్లి సుందరయ్య గారు, చంద్ర రాజేశ్వర రావు గారు, నల్లమల గిరి ప్రసాద్ గారు, ఆరుట్ల దంపతులు, కందిమళ్ల ప్రతాప్ రెడ్డి, నల్లా నరసింహులు గార్లు కూడా ఈ అంశం మీద చిరస్మరణీయమైన పుస్తకాలు వ్రాశారు.

పై నవలల కోవలోనికి చెందినది ప్రాణ్ రావు గారి మలగని బత్తి. ఇందులో వాస్తవ చిత్రీకరణ వుంది. తెలంగాణ ప్రజల దారిద్ర్యం, ఆహారం, నివాసం, భాష, యాసలను, ఈ నవల అద్భుతంగా ప్రతిబింబిస్తుంది. సురవరం ప్రతాపరెడ్డి గారు కమ్యూనిస్టు సానుభూతి పరుడు కాదు. తెలంగాణ పోరాటంపై ఆయన గోలుకొండ పత్రికలో వ్యాఖ్యానిస్తు, ''ఈ కమ్యూనిస్టులలో ఏం మహత్యం వుందోగాని వారు మట్టిలోంచి కూడా మహా మనుషులను సృష్టించారు'' అన్నారు. వారి ఉవాచకి 'మలగని బత్తి' నిలువెత్తు దర్పణం. మలగని బత్తిలో రాజన్న ఒక పేద పశువుల కాపరి. సంగంలో చేరి చైతన్యమంతుడవుతాడు. గ్రామంలోని తోటి పశువుల కాపర్లకు చదువు చెప్పి, సంగం పెట్టి, వారిని పోరాటోన్ముఖులను చేస్తాడు. తాను ముందుండి దొరతనాన్ని విధ్వంసం చేస్తాడు. ఆ పోరాటంలో అమరుడవుతాడు.

*** ***

'మలగని బత్తి' రెండవ భాగం, ''నేలజారని ఊడలు'', దొర నరహరి రావు కొడుకులు హైద్రాబాదులో సినిమాహాళ్లు నిర్వహిస్తూ, ఇతర వ్యాపారాలు చేసుకుంటుంటారు. రాజన్న కుటుంబానికి అదనపు భూమి దక్కలేదు. రాజన్న భార్య కొడుకుని కని ప్రసవంలో మరణిస్తుంది. రాజన్న తల్లి చంద్రమ్మ, మనవడు దుర్గయ్యను అనేక కష్టాలు పడి పెంచుతుంది. ఊరిలోని పాఠశాలలో చేరుస్తుంది.

దొర కొడుకులు గతంలోలాగ ప్రత్యక్ష దౌర్జన్యాలు చేయకపోయినా, పరోక్ష దోపిడీ సాగిస్తుంటారు. దొర దగ్గర వుండే లింగారెడ్డితో పాటు మరి కొందరు, దొర కుటుంబానికి బంట్లుగా వుంటూ రైతుల భూములు కాజేస్తుంటారు. దుర్గయ్య ఏడవ తరగతిలో వుండగా, నాయనమ్మ చంద్రమ్మ తీవ్ర అనారోగ్యం పాలై మూలపడుతుంది. తప్పనిసరై దుర్గయ్యను చదువు మానిపించి షావుకారు పిచ్చయ్య దుకాణంలో పనికి పెడ్తారు. వచ్చిన పది రూపాయల జీతంతో అవ్వకి మందులు కొనిపెడుతూ, షావుకారు దగ్గర నమ్మకంగా పని చేస్తుంటాడు దుర్గయ్య. చేయని దొంగతనం నేరాన్ని మీదపెట్టి, సలసల కాగే నూనెలో చెయ్యి బెట్టి నిర్దోషిత్వాన్ని ఋజువు చేసుకోమంటారు. ఆ పంచాయతీలో మాటా మాటా పెరుగుతుంది. దుర్గయ్యను అతని తండ్రి రాజన్నను, నాయనమ్మ చంద్రమ్మను బూతులు తిడతాడు పిచ్చయ్య. కోపంతో దుర్గయ్య నూనె కడాయిని తంతాడు. సలసల కాగుతున్న నూనె పిచ్చయ్య మీద పడుతుంది. దుర్గయ్య ఊళ్ళో నుండి మాయమయి హైద్రాబాదు చేర్తాడు.

దుర్గయ్య ఒక హోటలు క్లీనరుగా చేరి వంట మనిషి అసిస్టెంటుగా ఎదుగుతాడు. సైకిళ్లు పంక్చర్లు చేసే పురుషోత్తం స్నేహితుడవుతాడు. నాయనమ్మను పట్నం తీసుకురావాలని తాపత్రయపడతాడు. ఒక వేళ పిచ్చయ్య చచ్చిపోయి వుంటే, తనను ఉరివేస్తారని, పట్నంలో వున్న దుర్గయ్య ఊరికి పోడు. ఇంతలో ఊర్లో నాయనమ్మ కాలం చేస్తుంది. రాజన్న తండ్రి, తాత కుదవు బెట్టిన రెండు ఎకరాలని చంద్రమ్మ కాలం చెయ్యక ముందే చంద్రమ్మకి ఇచ్చేస్తుంది దొరసాని. పురుషోత్తం చెల్లెలు ప్రమీలను దుర్గయ్య వివాహం చేసుకుంటాడు, వారి కూతురు గాయత్రి. 1969లో తెలంగాణ ఆందోళన ప్రారంభమవుతుంది. దుర్గయ్య, పురుషోత్తం ఈ ఆందోళనలో పాల్గొంటారు. ఆ ఆందోళనలో పోలీసు మీద తిరగబడ్డ దుర్గయ్య అరెస్టయి, చెంచలగూడ జైలుకు పోతాడు. జైల్లో దుర్గాప్రసాద్ పరిచయమవుతాడు. అతడు దుర్గయ్యలో రాజకీయ చైతన్యం రగిలిస్తాడు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం తీవ్రతరమవుతుంది. తెలంగాణ రాదు. వచ్చినా పేద ప్రజల సమస్యలు పరిష్కారం కావని దుర్గయ్యకు అర్థమవుతుంది.

ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో లక్షలాది మంది పాల్గొంటారు. అనేక మంది బలిదానాలు చేస్తారు. కాని పదవులు మాత్రం మళ్లీ పై వర్గాలకే చెందుతాయి. భావోద్వేగాలతో ఉద్యమం చేసిన యువత నిరాశకి లోనవుతుంది. వారిని తీవ్రవాదం ఆకర్షిస్తుంది. యూనివర్సిటీల నుంచి, కాలేజీల నుంచి, గ్రామాల నుంచి యువత తీవ్రవాదం వైపు మళ్లుతారు. 1970లో ప్రపంచ వ్యాపితంగా విద్యార్థి, యువజన శ్రామిక పోరాటాలు జరుగుతుంటాయి. కొన్ని పరిస్థితుల ప్రాబల్యం వలన దుర్గయ్య నక్సలైట్గా మారిపోతాడు. నక్సలైట్స్‌తో కలిసి శిక్షణ తీసుకుని నాయకుడిగా ఎదుగుతాడు. రీజనల్ కమిటి మెంబర్‌గా పదోన్నతి పొందుతాడు. ఎదురుకాల్పులు ఎదుర్కొంటూ ఏమయి పోయా డో తెలియదు. రాజన్న ఆ తర్వాత ఆయన కొడుకు దుర్గయ్య పరిస్థితుల ప్రభావంతో అనివార్యంగా ఇలాంటి పరిస్థితులెదుర్కొంటారు. తెలంగాణ సాయుధ పోరాటం లాగ నక్సలైట్ ఉద్యమం లక్షలాది ప్రజలను ఈ రంగంలోకి తీసుకురాలేదు. వర్గ పోరాటాలు విప్లవాలు నడపాల్సింది ప్రజలు. విప్లవ పార్టీలు నాయకత్వం వహించాలి. విప్లవ కారులకు పోరాట చైతన్యం, త్యాగం అవసరమే. కాని ప్రజా సమూహాలు కదలకుండా విప్లవ పోరాటాలు విజయవంతం కావు. త్యాగాలు, పోరాటాలు ప్రజల్లో గౌరవాన్ని ప్రేమాభిమానాలను పెంచుతాయి. కానీ ఆ మార్గం పట్టడానికి అవి చాలవు. విప్లవానికి అనువైన సబ్జెక్టివ్, ఆబ్జెక్టివ్ పరిస్థితులు వుండాలి. ఇది కమ్యూనిస్టుల మధ్య నిరంతర చర్చ.




*** ***

'మలగని బత్తి' మూడో భాగం మరింత విషాదకరం. దుర్గయ్య నక్సలైట్స్‌లో చేరాక దుర్గయ్య భార్య ప్రమీల మరిన్ని కష్టాలు పడుతుంది. అడ్డ మీద కూలీగా మారుతుంది. అందంగా వున్న ప్రమీల మీద మేస్త్రీ కన్ను వేస్తాడు. రవి అనే అనాథ బాలుడు ప్రమీలకు అండగా నిలుస్తాడు. రవిని ప్రమీల చేరదీస్తుంది.

దుర్గయ్య పట్టుబడనందున ఆ కుటుంబం మీద ఒత్తిడి పెరుగుతుంది. ఆ పరిస్థితులను తట్టుకోలేక తిమ్మాపురం వెడుతుంది ప్రమీల. నర్సింలు అండదండలు లభిస్తాయి. తనకున్న రెండెకరాలలో వ్యవసాయం చేసుకుంటూ మనుగడ కొనసాగిస్తుంది. ఈలోగా దేశంలో ఎమర్జెన్సీ వస్తుంది. ఆ వూరి పోలీసు పటేలు బాబు, ఆమెను బలాత్కారం చెయ్యబోతాడు. నిస్సహాయ స్థితిలో, ప్రమీల కూతురు గాయత్రి రవితో పాటు తిరిగి పట్నం వస్తుంది. అప్పటికే రవికి గాయత్రిని ఇచ్చి వివాహం చేస్తుంది ప్రమీల.

రవి, గాయత్రి కూలిపనులు చేస్తూ కొడుకులను చదివిస్తారు. ఇంతలో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం తీవ్రతరమవుతుంది. రవి పెద్ద కొడుకు రాజు తెలంగాణ ఉద్యమంలో ఆత్మాహుతి చేసుకుని మరణిస్తాడు. తిమ్మాపురంలో వున్న వారి రెండెకరాల భూమి కబ్జాకి గురి అవుతుంది. శంకరయ్య అనే అతను రవికి, రెండు లక్షలు ఇప్పించి, తను ఎనిమిది లక్షలు తీసుకుని కబ్జా దారుకి భూమి సెటిల్మెంట్ చేస్తాడు. ఆ డబ్బుతో రవి కూతురు గాయత్రిని రెండో పెళ్లి వాడికి ఇచ్చి పెళ్ళి చేస్తాడు.

రెండో కొడుకు కిరణ్‌కి తెలిసిన వాళ్ల ద్వారా ముంబయిలో ఉద్యోగం దొరుకుతుంది. కూతురు అత్తారింటికి వెడుతుంది. వృద్ధులైన గాయత్రి, రవి ఒంటరిగా మిగిలిపోతారు. ముంబాయిలో వున్న కొడుకు దగ్గరకు వెళ్లి, అంత చిన్న గదిలో వాళ్లిద్దరి మధ్య వుండలేక, తిరిగి హైద్రాబాదు వచ్చేసారు. వారుంటున్న గుడిసె వానలకి పొంగిన చెరువులో మునిగిపోతుంది. వారు అనాధలౌతారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా, సొంత రాష్ట్రం వచ్చినా పేదరికం దోపిడీ పోవు. వ్యవస్థ మారాలి.

శ్రామిక ప్రజల ఎడతెగని వర్గ దోపిడి పట్ల ప్రాణ్‌రావు గారి అంతులేని ఆవేదన, ఆగ్రహం ఈ నవలాత్రయంలో ప్రతిబింబిస్తాయి. తెలంగాణ యాస, గ్రామంలో, నగరంలో, బస్తీలలో పేదల దుర్భరమైన బాధలు వాస్తవిక రూపంలో చూపబడ్డాయి. కథలు, నవలలు, వాస్తవిక జీవితానికి అద్దం పట్టాలి. నవల ప్రత్యేక బోధ చేయకపోయినా, సామాజిక వ్యవస్థ మారాల్సిన అవసరాన్ని పాఠకులకు తెలియచెప్పాలి. ఈ నవలా త్రయం ఆ బాధ్యతని చక్కగా నెరవేర్చాయి. ఇలా రాయడానికి ధైర్యం కావాలి. రచయిత అనుభవాలు పలవరించాడు.

అన్యాయాలకు వ్యతిరేకంగా సలసల కాగిన ఆయన రక్తం, కలం గుండా ప్రవహించింది. అందుకే ఇలాంటి సాహిత్యం సృష్టి పొందింది. ప్రత్యామ్నాయం పట్ల, అభిప్రాయ భేదాలు వున్నా, వ్యవస్థను కూకటివేళ్లతో పెకిలించి నూతన సమాజ నిర్మాణం జరిగితే గాని, సమస్య పరిష్కారం కాదు.

ఎస్.ఎమ్. ప్రాణ్ రావు గారి కొన్ని అభిప్రాయాలతో నేను ఏకీభవించకపోయినా, ఆయనను హృదయ పూర్వకంగా అభినందిస్తున్నా. తప్పక చదవతగిన త్రయ నవల మలగని బత్తి.

## ఈ వారం కవితలు

### జనగణమన గీతం

రవీంద్రుని గీతాంజలి అక్షరాల
అలల సవ్వడుల
సంగీతపు సామ్రాజ్యం లో
నా కల కలమై పరుగులు తీస్తుంది..!
డెబ్బై ఐదు వసంతాల
స్వాతంత్ర్యపు సంబరాల సాక్షిగా
పేదరికం కనుమరుగవ్వాలని
ఆకలి కడుపుల ఆర్తనాదాల
దృశ్యాలు అదృశ్యమవ్వాలని
అఆఇఈ పదాలు ప్రకాశకిరణాలై
నిరక్షరాస్యత నిర్మూలన జరగాలని
నిరుద్యోగం నీరుగారి యువత
రాజకీయాల్లోకి రావాలని
దిశ, నిర్భయ వంటి ఘటనలు
ఇక గతపు గాయమై మిగలాలని
మన ప్రజాస్వామ్యం ప్రపంచానికి
మళ్ళీ ఓ పాఠమై ప్రభవించాలని
సివిరామన్, రామానుజన్ మేధస్సు
తరగతి గదుల్లో జీవం పోసుకోని
శాస్త్రీయ దృక్పథంతో నూతన
సాంకేతికతను శాసించాలని
ఈ ప్రయాణంలో నేను సైతం నిలవాలని
అభివృద్ధి భారతంలో భావిభారతం
జనగణమన గీతం పాడుతుంటే
సగర్వంగా నా త్రివర్ణ పతాకాన్ని చూస్తూ
నా గుండె సగర్వంతో ఆగిపోవాలని..!

ఫిజిక్స్ అరుణ్ కుమార్
9394749536

### అంజలి



అండదండగా నిలిచి వుండు తోడుగా
ఆపన్నులను ఆదుకొనుటకు ముందుగా
ఆపద్బాంధవుడ వై వెలుగుతావు లోకంలో
అందకారం మెల్లగా తొలిగితే
అసలైన మానసిక ఆనందం
ఆరంభం అవుతుంది చూడు
ఆలోచన ప్రకృతిప్రాణి హితంగా వుంటే
అంబరమే గొడుగై నిలుస్తుంది
ఆశలు తీర్చే పెన్నిధి యై
అణకువ రవంత అంశ
అంకురిస్తే నిలోన మరింత
అందరికి అవుతావు గౌరవ పాత్రుడవు
అంతా నేనే అనుకుంటివా
అహం పెరిగి నీకు నువ్వే మిగులుతావు
అందరు వున్నా ఎవ్వరు లేని ఏకాకి వై
అందరూ బాగుండాలి
అందులో నేను కూడా వుండాలి
అనుకుంటివా కలకాలముంటావు
అంజలి ఘటించు వినయంగా
అంజనీ పుత్రుని వోలె సేవకై
అజరామరమై నిలుస్తావు అవనిలో!

పి.బక్కారెడ్డి
9705315250

### ఉప్పునీటికుండ

నీలాకాశపు పందిరి గుంజలకు
పగటికో దీపాన్ని, మాపటికో దీపాన్ని
యేలాడదీసుకుని
చెట్టుకొకలం,పుట్టకొకలం పొద్దెల్లదీస్తూ
ఒకే వెలుతురును పంచుకు బతుకుతున్న వాళ్ళం
ఆకలికి ఏవేవో రుచులతో కడుపులు నింపుకున్న
బాధల మాత్రం అందరం అనుభవిస్తున్న రుచి ఒక్కటే
అనుమానముంటే...
భూమిమీద ఏ బాధిత జీవి కన్నీటినైన రుచి చూడు

ఎవరి ఉప్పునీటికుండ ఎప్పుడు పగులుద్దో
ఎవరికీ తెలియదు కానీ.....
ఎప్పుడో ఒకసారి అయినా తప్పక పగలకొట్టుకుంటాం
ఉన్నట్టుండి ఉప్పునీటికుండ
అప్పుడప్పుడూ చీరికిచ్చి సన్నని ధారగారచ్చు
ఉన్నపళంగా పటుక్కున పగిలి నీళ్లన్నీ
గుమ్మరీయొచ్చు

అమ్మ పేగుబంధమో, ఆత్మీయ అనుబంధమో
నీవు వేలుపట్టి నడిచినవారో,
నీ వేలుపట్టి నడిచినవారో దూరమై
వారిప్పుడూ నీ మనో గదిలో లీలగా మెదిలే
గోడపటం మాత్రమేనన్న నిజం తలుసుకున్నప్పుడు
వెచ్చగా కారే ఉప్పునీరు
లోలోపలి వేదన తాలూకు వేడిని చల్లార్చుతుంది
భారమైన హృదయపు బరువును దింపి
మనసును అలుకగ జేస్తుంది

ఉప్పునీటికుండ నుండి నీళ్లన్నీ
చెంపలమీదుగా కిందకి కారినపుడు
రుచి చూడని నాలుకేదన్నా ఉంటే..
సృష్టిలో అది అరుదైన వింతే!

చివరికో నిజం చెప్పనా...
నీవు నేను అందరం
లోలోన ఎప్పుడూ ఊరే
ఉప్పునీటి ఊట చెలిమలను మోస్తూ...
నిత్యం రేపటిని వెతుకుతూ తిరిగే
సంచారుల మే కదా!!

దిలీప్ వి, 8464030808

### ప్రగతి ప్రతిన



మహిళాభ్యున్నతే లక్ష్యంగా
పాఠశాలలు స్థాపించి
పడతులకు విద్య నేర్పించి,
బాల్యవివాహాలపై విప్లవశంఖం
పూరించిన
'విద్యావివేకి',
వితంతు వివాహాలకు మార్గదర్శి యై,
వీధి వీధిలో, వాడవాడలో
జనచైతన్యపు మొక్కలునాటి
'చాందసత్వం పేరిట
ఖతం చేయకు మానవత్వానంటూ'
ఛాందసువాదుల గుండెలదరగ
ప్రభంజనమై నిలిచి,
వితంతు వివాహాలు జరిపించి
ఎందరికో వైధవ్యం తొలగించిన
ఆదర్శమూర్తి 'వీరేశలింగం'.

సమాజహితమే లక్ష్యంగా
సమసమాజ స్థాపనకై నడుం బిగించి
కులమతాల కుమ్ములాటలు వీడమని,
సహాయసహకారాలతో జీవించమని,
జనులలో చైతన్యస్ఫూర్తి కలిగించి
కూకటివేళ్ళతో కులరక్కసిని పెకిలించిన
నవయుగ వైతాళికుడు 'కందుకూరి'.

భూతాలు,దెయ్యాలు లేవని
అర్థరాత్రి మరుభూమికి వెళ్లి
సమాజంలోని అంధకారంతో పోరాడిన
తెలుగు వెలుగు.
నిద్రాణమైన వ్యవస్థను
తన కలంతో కంగారెత్తించి,
గళంతో గజగజ వణికించి
జాగృతపరిచిన ఉదయభానుడు
ఈ 'బ్రహ్మసమాజ' స్థాపకుడు.

తన దేహాన్నీ,గృహాన్నీ,కాలాన్నీ,
విద్యనూ, సమస్తాన్నీ
సమాజానికి అర్పించిన త్యాగవీరుడు,
తెలునాట ఉదయించి
తెలుగు భాషాభివృద్ధే ధ్యేయమై
విభిన్న సాహితీప్రక్రియలకు
ఆద్యుడైన
నిరంతర సాహితీపిపాసి,
ఎందరో తెలుగు విద్యార్థులకు
స్ఫూర్తిదాయకమైన వెలుగుకిరణం,
ఈ 'ఆంధ్రకవుల చరిత్ర' రచయిత.

ఇన్ని సుగుణాల కళపోతై
అవినీతి పోకడలకు ఎదురొడ్డిన ధైర్యశాలీ!
అబద్ధమాడలేక
న్యాయవాదవృత్తినే త్యజించిన
నీతివర్తనా!
ఓ మానవోత్తమా!కందుకూరీ!!

మా హృదయానివి నీవే.
నీ వారసులమైన మేము
నీ సంస్కారం అలవరుచుకుంటాం,
నీ ఆశయాల సాధనకోసం
నిరంతరం పోరాడి తీరుతాం.
(16 వ తేదీ కందుకూరి వీరేశలింగం
పంతులు గారి జయంతి సందర్భంగా )

వేమూరి శ్రీనివాస్
9912128967

## స్త్రీవాద రచనలకు ప్రాణం పోసిన సరస్వతి అమ్మ



సరస్వతి అమ్మ... స్త్రీవాద రచనలకు ప్రాణం పోసిన మలయాళీ రచయిత్రి. 1919, ఏప్రిల్ 14న జన్మించిన ఆమె, 1975 డిసెంబరు 26 తుదిశ్వాస విడిచారు. మలయాళంలోనేగాక, ఇంగ్లీషులోనూ ఆమె రచనలు చేసి, ప్రతిభను చాటుకున్నారు. అత్యంత మేధావిగా తన రచనల ద్వారా నిరూపించుకున్నప్పటికీ, ఆమెకు లభించాల్సిన గౌరవంగానీ, పేరుగానీ దక్కకపోవడం సోచనీయం. ఆమె చిన్నకథలు అమెరికన్ గ్రంథాలలో అనువాదమయ్యాయి. సరస్వతి రచనా చాతుర్యం, చిన్నచిన్న కథల్లోనే అనంతమైన సందేశాన్ని ఇచ్చే తీరు, సమస్యలను బహిరంగ పరచే విధానం అనన్యసామాన్యం. సమర్థురాలైన మహిళా రచయిత్రిని సాహితీలోకం విస్మరించడాన్ని మించిన దుర్మార్గం ఏముంటుంది? సరస్వతి అమ్మ తొలి చిన్న కథ 1938లో ప్రచురితమవగా, ఆ తర్వాత 12 సంపుటాలుగా చిన్న కథలు, ఒక నవల, ఒక నాటకం వెలువడ్డాయి. 1958లో పురుషోత్త లోకం పేరుతో వ్యాసాల పుస్తకం వెలువడింది. సమకాలీనులు చాలా మంది ఆమెను 'పురుష ద్వేషి'గా అభివర్ణించారు. కానీ తరువాత స్త్రీవాద పండితులు మాత్రం ఆమెను ప్రశంసించారు. ఇండియన్ జర్నల్ ఆఫ్ జెండర్ స్టడీస్‌లో జె.దేవిక 'బియాండ్ కులీనా అండ్ కులాటా: ది క్రిటిక్ ఆఫ్ జెండర్ డిఫరెన్స్ ఇన్ ది రైటింగ్స్ ఆఫ్ కే. సరస్వతి అమ్మా' అనే వ్యాసంలో ఆమె రచనలను పునఃపఠనం చేశారు. దేవిక తన వ్యాసాన్ని '20 వ శతాబ్దం ప్రారంభంలో మలయాళీ ప్రజా క్షేత్రంలో ఆధునిక స్త్రీ, పురుష వాదాల చుట్టూ జరిగిన చర్చలలో తీసుకున్న స్థానాలతో సంబంధంగా తన రచనను చదవడానికి చేసిన ప్రయత్నంగా' భావిస్తుంది. సరస్వతి తన కథలలో పురుషుల గురించి, ప్రేమ గురించి మహిళల భ్రమలను విచ్ఛిన్నం చేసింది. పితృస్వామ్యం, సంప్రదాయంపై తీవ్రంగా దాడి చేసింది. కఠినమైన స్త్రీవాదిగా పేరుగడించింది.

## అటు రచనలు... ఇటు సంఘసంస్కరణలు... సవ్యసాచి కందుకూరి






కందుకూరి వీరేశలింగం పంతులు పేరు వినగానే మహిళా విద్య గుర్తుకొస్తుంది. అబ్బాయిలతో కలిసి అమ్మాయిలు కూడా చదువుకునే సహ విద్యా విధానం గుర్తుకొస్తుంది. ఆయన అటు రచనా వ్యాసాగంలోనూ, ఇటు సంఘసంస్కరణ ఉద్యమంలోనూ చురుగ్గా పాల్గొని, తెలుగు జాతి కీర్తిప్రతిష్ఠలను నలుదిశలా చాటారు. నవయుగ వైతాళికుల్లో కందుకూరి ఒకరు. స్త్రీలకు విద్యా హక్కు కోసం ఉద్యమించారు. ఆవశ్యకతను ప్రచారం చేశారు. బాలికల కోసం ప్రత్యేకంగా పాఠశాలలను తెరిపించారు. 'కో ఎద్యుకేషన్'కు శ్రీకారం చుట్టారు. అంటరాని తనాన్ని తిరస్కరించారు. అన్ని కులాల పిల్లలను కూడా చేర్చుకొని, మిగతా పిల్లలతో కలిపి కూర్చోబెట్టి, సర్వసమానాత్వాన్ని చాటారు. వితంతు వివాహాలను ప్రోత్సహించారు. 1848 ఏప్రిల్ 16న రాజమహేంద్రవరంలో పున్నమ్మ, సుబ్బారాయుడు దంపతులకు జన్మించిన కందుకూరి ఆంధ్రదేశంలో బ్రహ్మసమాజాన్ని ప్రచారం చేశారు. యువజన సంఘాల స్థాపనకు ఆయనే ఆద్యుడు. 1905లో సమాజ సేవకు ఉద్దేశించి తాను నెలకొల్పిన 'హితకారిణి' అనే సంస్థకు తన యావదాస్తిని దానం చేసి, పెద్ద మనసును ప్రదర్శించారు. రాజమహేంద్రవరంలోనే సుమారు పాతిక సంవత్సరాలు తెలువగు పండితుడిగా పని చేశారు. అనంతరం మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో ఐదేళ్ల పాటు బోధనా వృత్తిని కొనసాగించారు. ఒకవైపు సామాజిక సేవలో తలమునకలై ఉన్నప్పటికీ, రచనా వ్యాసాంగాన్ని మాత్రం వీడలేదు. ఆయన 130కి పైగా గ్రంథాలు రాశారు. తెలుగులో ఇంతటి సాహితీ సృష్టి చేసిన వారు చాలా తక్కు. 'రాజశేఖర చరిత్ర' ఆయనకు ఎనలేని కీర్తిప్రతిష్ఠలను సంపాదించిపెట్టింది. ఇంగ్లీషు, సంస్కృతం నుంచి ఎన్నో గ్రంథాలను తెలుగులోకి అనువదించారు. తన పదమూడో ఏట బాపమ్మ (రాజ్యలక్ష్మ మ్మ) అనే ఎనిమిదేళ్ల బాలికతో జరిగిన వివాహం కందుకూరిని ఆ తర్వాతి రోజుల్లో ఆలోచింప చేసింది. అలాంటి దురాచారాలకు వ్యతిరేకంగా ఉద్యమించేందుకు కారణమైంది. విగ్రహారాధనను ఖండించారు. దయ్యాలు, భూతాలు వంటి మూఢనమ్మకాలను నిరసించారు. సమాజంలోని దు రాచారాలపై తన భావాలను వ్యాప్తి చెయ్యడానికి 1874 అక్టోబరులో 'వివేకవర్ధని' అనే పత్రికను ప్రారంభించాడు. అనంతరం 'హాస్య సంజీవిని' అనే హాస్య పత్రికను కూడా మొదలుపెట్టారు. తెలుగులో మొట్టమొదటి ప్రహసనాన్ని కందుకూరి ఈ పత్రికలోనే ప్రచురించాడు. తాను నమ్మిన సత్యాన్ని, సిద్ధాంతాన్ని తు.చ తప్పకుండా పాటిస్తూ, తన రచనల్లో వాటిని ప్రతిబింబిస్తూ 'గద్య తిక్కన' అనే బిరుదు పొందారు. ఎన్నెన్నో కష్టాలు పడ్డారు. విమర్శలు ఎదుర్కొన్నారు. నాటి సమాజ తీరుకు భిన్నంగా వ్యవహరించి, సమాజ ఉద్ధరణకు పూనుకోవడంతో, ఛాందసవాదుల నుంచి ఆయనకు ప్రతిఘటనలు తప్పలేదు. అయినప్పటికీ, ఆయన తన భావజాలాన్ని మార్చుకోలేదు. సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా తన పోరాటాన్ని ఆపలేదు. 1919 మే 27న తుదిశ్వాస విడిచే వరకూ కందుకూరి తన రచనలనుగానీ, సంఘసంస్కరణలనుగానీ కొనసాగించారు. హేతువాదాన్ని ఆచరించి, ప్రచారం చేశారు. సంఘసంస్కరణ, సాహిత్యాల మేలికలయికతో సాగిన ఆయన జీవితం తర్వాతి తరాల వారికి మార్గదర్శకమైంది. అవినీతి ఊబిలోకి దిగాల్సి వస్తుందనే కారణంగా ప్రభుత్వ ఉద్యోగాన్ని వదులుకున్న నిలువెత్తు నిజాయితీ ఆయన. వాదనల సందర్భంలో అబద్ధాలు చెప్పక తప్పదని న్యాయవాద వృత్తిని వదులుకున్న నీతిమంతుడు కందుకూరి. అన్యాయాలు, అక్రమాలను ఎదుర్కొన్నారు. అన్ని కులాలు, జాతుల వారికి సమన్యాయం జరగాలని అభిలషించారు. మహిళల అభ్యున్నతిని ఆకాంక్షించారు. స్థూలంగా చెప్పాలంటే, ఎన్నో సుగుణాలు మూర్తీభవించిన మహామనిషి కందుకూరి.

సత్యశ్రీ

# బాధితులకు దక్కని భరోసా

## చీమలపాడు ఘటనను మరిచిన బిఆర్ఎస్

### ఈ ప్రభుత్వమైనా ఆదుకునేనా



**ప్రజాపక్షం/ కారేపల్లి :** గతేడాది ఏప్రిల్ 12న చీమలపాడు గ్రామంలో బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం జరుగుతున్న సమయంలో ఒక ఇంట్లో పేలిన సిలెండర్ బీభత్సాన్ని సృష్టించింది. నలుగురు మృతిచెందగా మిగిలిన వారు అంగ వైకల్యానికి గురయ్యారు. అప్పటి ప్రభుత్వం నామ మాత్రంగా పరిహారం అందించింది. ఈ ఘటనలో కాళ్లు పోగొట్టుకున్న వెంకటయ్యతండాకు చెందిన అంగోత్ కుమార్, రేలకాయలపల్లికి చెందిన భాస్కర్ కుటుంబాల పరిస్థితి దయనీయంగా ఉంది. సంపాదించి కుటుంబాన్ని పోషించే వారు అంగవైకల్యానికి గురికావడంతో ఆ కుటుంబాల పరిస్థితి ఇబ్బందికరంగా మారింది. బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నంత కాలం అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకపోయింది. ఈ ఘటనలో మృతిచెందిన స్టేషన్ చీమలపాడుకు చెందిన రమేష్ కుటుంబ పరిస్థితి పరిశీలిస్తే కండ్ల వెంట నీరు కారుతున్నాయి. ఆయన భార్య తీవ్రఅనారోగ్యానికి గురైంది. ఇప్పుడు ఆ కుటుంబం అప్పుల పాలైంది. రేలకాయలపల్లికి చెందిన ధర్మసోత్ లక్ష్మణ్ కుటుంబ పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. నలుగురు ఆడపిల్లలు ఉన్న కుటుంబంలో ఉండడానికి సరైన ఇల్లు కూడా లేదు. ఇదే ఘటనలో మృతి చెందిన మాంగ్యా కుటుంబ పరిస్థితి అంతంత మాత్రంగానే ఉంది. గత ప్రభుత్వం హామీలిచ్చి వదిలేసింది. కానీ ప్రస్తుత పాలకులైనా చీమలపాడు బాధిత కుటుంబాలను ఆదుకోవాలని, ఆర్థికంగా చేయూతనిచ్చి కుటుంబ పోషణకు దోహద పడాలని కోరుతున్నారు. పిల్లల ఉద్యోగ అవకాశాలు, విద్యా అవకాశాలకు తోడ్పాటునందించాలని కోరుతున్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో సర్కార్ నిర్లక్ష్యం

## బోయినపల్లి వినోద్



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** వరికోతలు ప్రారంభమై ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోకి చేరినప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు కొనుగోళ్లు ప్రారంభించడంలో నిర్లక్ష్యం చేస్తోందని కరీంనగర్ బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ మండిపడ్డారు. ఆదివారం గంగాధర మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సమయంలో రైతులకు క్వింటాలకు రూ.500 బోనస్ ఇస్తామని ప్రభుత్వం చెప్పిందని, ఇప్పుడు కొనుగోళ్లు చేస్తే రైతులకు బోనస్ ఇవ్వాల్సి వస్తుందనే కారణంతో ఇప్పటి వరకు ధాన్యం కొనుగోళ్లు చేపట్టడం లేదన్నారు. ప్రభుత్వం ఇచ్చే బోనస్ దేవుడెరుగు కానీ.. కనీస మద్దతు ధర దక్కడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. గ్రామాల్లో రైతులు వరిధాన్యం తీసుకొచ్చి కొనుగోలు కేంద్రాల్లో కుప్పలు పోసినప్పటికీ ఎప్పుడు కొంటారో తెలియక దళారులకు రూ.1800కు అమ్ముకుని నష్టపోతున్నారని వాపోయారు. ప్రభుత్వానికి రైతుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదని, రైతులపై ప్రభుత్వానికి ప్రేమ ఉంటే ఇప్పటి వరకు ధాన్యం తరలించడానికి ఎందుకు మిల్లులు అలాట్‌మెంట్ చేయలేదని ప్రశ్నించారు. రైతులకు కనీస మద్దతు ధరతో పాటు క్వింటాలుకు ఇస్తామన్న రూ.500 బోనస్ ఇవ్వాలని కోరారు.

# రాజ్యాంగ ఫలాలు అందాలి : పల్లా




ప్రజాపక్షం/దేవరకొండ : సిపిఐ పల్లా పర్వత్ రెడ్డి భవన్‌లో ఆదివారం భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి, గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్యనాయక్‌లు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగ ఫలాలను అందరికి అందేలా చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మైనోద్దిన్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తూం బుచ్చిరెడ్డి, మండల కార్యదర్శులు కనకాచారి, పోలే వెంకటయ్య, కుంభం జయరాములు, నాయకులు సుదర్శన్, రామస్వామి, అచ్చయ్య, పాండురంగారెడ్డి, వెంకట్రాములు, వెంకటేశ్వర్లు, బుచ్చయ్య, జ్యోతిబసు, మల్లయ్య, శ్రీను, మల్లేష్, జాకీర్, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు సాధిద్దాం

## అలంపూర్ ఎంఎల్ఎ విజయుడు



**ప్రజాగళం/అలంపూర్ :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను సాదిద్దామని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, అలంపూర్ బిఆర్ఎస్ యువజన నాయకులు ఆర్.కిషోర్ అన్నారు. ఆదివారం అలంపూర్ నియోజకర్గంలోని ఎర్రవల్లి మండల పరిధిలోని కారుపాకుల గ్రామంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే విజయుడు మాట్లాడారు. అంబేద్కర్ భావజాలాన్ని ముందుకు తీసుకెళ్లాలని వారు పేర్కొన్నారు. అబేద్కర్ కేవలం కొన్ని కులాలకు మాత్రమే పరిమితం కాదని ఆయన అందరివాడని అన్నారు. అంబేద్కర్ అందరి వాడు కాదు కొందని వాడని కొందరు కుట్ర పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సుదర్శన్ రెడ్డి, కొండా రెడ్డి, రఘు రెడ్డి, గోపాల్, ఎంఆర్‌పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం ఆదర్శం : సత్పతి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కరీంనగర్‌లోని కోర్టు చౌరస్తా వద్ద ఆయన విగ్రహానికి ఆదివారం కలెక్టర్ పమేలా సత్పతి అధికారులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో డిఆర్‌వో పవన్ కుమార్, ఆర్డీవో మహేశ్వర్, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ నతానియల్, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ నాగార్జున, డీఆర్డీవో శ్రీధర్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, కరీంనగర్ అర్బర్, కరీంనగర్ రూరల్ కొత్తపల్లి తహసీల్దార్లు రమేష్, నవీన్ కుమార్, రాజేశ్, టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దారం శ్రీనివాస్‌రెడ్డి, సంగెం లక్ష్మణ్‌రావు తదితరులున్నారు

# వివిసి ట్రస్టు సేవలు అభినందనీయం : మంత్రి తుమ్మల

## వీరయ్య చౌదరికి నివాళి





**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** వివిసి ట్రస్టు చేస్తున్న సేవలు అభినందనీయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఖమ్మం వివిసి గార్డెన్‌లో ఆదివారం వెంకటరమణ ఆటోమొబైల్స్ ఫౌండర్ వంకాయలపాటి వీరయ్య చౌదరి 25వవర్థంతి నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వీరయ్య చౌదరి మొదటి నుంచి కాంగ్రెస్‌వాది, అపర మేధావి అని కొనియాడారు. ఆయనతో తనకు మంచి అనుబంధం ఉందని తెలిపారు. సలహాలు, సూచనల కోసం ఆయనను సంప్రదించేవాడినని మంత్రి తెలిపారు. ఆయన స్థాపించిన వివిసి సంస్థలు తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలలో విస్తరించాయన్నారు. వీరయ్య చౌదరి స్థాపించిన వివిసి సంస్థను వివిసి రాజా మరింత విస్తరించి వాళ్ల నాన్న పేరుతో ట్రస్టు స్థాపించి ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. 25వ వర్థంతి సందర్భంగా మంచినీటి ట్యాంకర్ ద్వారా నీటిని పంపిణీ చేయడానికి శ్రీకారం చుట్టడం ఆనందంగా ఉందన్నారు. వివిసి ట్రస్టు సేవలు ఉమ్మడి ఖమ్మంజిల్లా వ్యాప్తంగా మరింత చేరువకావాలని వారికి తన వంతుగా సహాయ సహకరాలను అందిస్తానని తెలిపారు. మరో ముఖ్య అతిథి డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క మాట్లాడుతూ వివిసి సంస్థ వ్యవస్థాపకులు వంకాయలపాటి వీరయ్య చౌదరి పుట్టింది తన నియోజక వర్గం నాగులవంచ గ్రామంలో అన్నారు. ఆ గ్రామానికి వివిసి ట్రస్టు ద్వారా అన్నిముఖ్యమైన సదుపాయాలు వివిసి ట్రస్టు ద్వారా అందించడం జరిగిందన్నారు. ఏ అవసరం వచ్చినా మేమున్నామని వివిసి ట్రస్టు ద్వారా వివిసి రాజా ముందుకు రావడం అభినందనీయమన్నారు. వివిసి ట్రస్టు ఛైర్మన్ వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ (రాజా)మాట్లాడుతూ మానాన్న స్థాపించిన వివిసి గ్రూప్స్ తెలంగాణ వ్యాప్తంగా మొదటి స్థానంలో ఉందన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా సంస్థను ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. అందుకు సహకరించిన ఉద్యోగులు, కష్టమర్లకు ఎంతో రుణపడి ఉంటామన్నారు. నాగులవంచ గ్రామానికి వైకుంఠ రథం, ఫ్రిజర్ బాక్స్, గ్రామంలోని ప్రధాన కూడళ్లలో సిసి కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. గ్రామంలోని హైస్కూల్‌లో భోజనశాలను నిర్మించినట్లు తెలిపారు. ఆర్‌వో వాటర్ ప్లాంట్‌ను నామ మాత్రపు మెయింటినెన్స్‌తో గ్రామానికి అందించడం జరిగిందన్నారు. వేసవిలో నీటి ఎద్దడి నివారించేందుకు రూ.15లక్షల వ్యయంతో ఐదు మంచినీటి ట్యాంకర్లను ఏర్పాటు చేసి నీటిని సరఫరా చేయనున్నట్లు తెలిపారు. ఖమ్మం మెడికల్ కళాశాలకు అంబులెన్స్‌ను ఇవ్వడం జరిగిందన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి చేతుల మీదుగా ఖమ్మం, కొత్తగూడెం మున్సిపాలిటీలకు వైకుంఠ రథాలను ట్రస్టు ద్వారా అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, మిక్కిలినేని నరేంద్ర, నాగండ్ల దీపక్ చౌదరి, అంజిరెడ్డి, గుత్తా వెంకటేశ్వర్లు , బండి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కాంటాలేసిన వెంటనే మిల్లులకు ధాన్యం

## సూర్యాపేట జిల్లా కలెక్టర్ వెంకట్రావ్



**ప్రజాపక్షం/చివ్వెంల:** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు వేసిన ధాన్యాన్ని సత్వరమే మిల్లులకు తరలించాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ సూచించారు. ఆదివారం మండల పరిధిలోని దురాజ్‌పల్లి నవరత్న రైస్ మిల్లు, రామకోటితండాలో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రైతులు పండించిన వరి ధాన్యం అధికంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని, వారికి ఏలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చూసుకోవాలని సూచించారు. రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను చివరి వరకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల స్థాయి అధికారులు, ప్రత్యేక అధికారులు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత రైతు వివరాలు టాబ్ ఎంట్రీలో నమోదు చేసి ట్యాగింగ్ చేసిన రైస్ మిల్లులకు సత్వరమే తరలించాలని సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు 16133.840 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. నాలుగు రోజులుగా సెలవులు ఉన్న జిల్లా అధికారులు కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని మిల్లర్లు వెంటనే దిగుమతి చేసుకోవాలని సూచించారు. అకాల వర్షాలు పడే సూచనలు ఉన్నందున కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని,



కాంటాలకు ఇబ్బందులు కాకుండా హమాలీలు, గన్ని సంచుల కొరత లేకుండా చూడాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. 2023–24 సంవత్సరం ఖరీఫ్ సిఎంఆర్ రైస్ మిల్లర్లు సత్వరమే అందించాలని కలెక్టర్ తెలిపారు. 64 మిల్లుల నుండి సిఎంఆర్ రైస్, ఎఫ్సిఐ అందజేయాల్సి ఉందని, వెంటనే మిల్లుర్లు అందించాలన్నారు. సిఎంఆర్ రైస్ స్టోరేజికై మిర్యాలగూడెం, కోదాడకు సంబంధించి ఖమ్మంలో సదుపాయం కల్పించినట్లు చెప్పారు. ఆయన వెంట డిఎస్ఓ మోహన్ బాబు, డిఎంఓ నాగేశ్వర్ శర్మ, మెప్మా, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

**ఆత్మకూర్ (ఎం):** మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంత్ కె.జెండాగే ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీరియల్ ప్రకారం రైతుల ధాన్యాన్ని మ్యాచరు వచ్చిన వాటిని కొనుగోలు చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబోసి తాలు లేకుండా మార్కెట్ సెంటర్‌కు తీసుకురావాలని కోరారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్, డిఆర్ డిఓ కృష్ణన్, డిఎవో సబిత, డిఎం సివిల్ సప్లై గోపికృష్ణ, డీఎస్ఓ శ్రీనివాస్, డిపిఎం సునీల్ రెడ్డి,ఏవో సుజాత, ఏపియం పకీరయ్య, సీసీలు వెంకన్న, భాస్కర్, ఏఈఓలు మనీషా, సరిత, ఏఎంసి మార్కెట్ సూపర్వైజర్ శివకుమార్, వివోఏ శిరీష రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాదుల కుయుక్తులను తిప్పికొట్టి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి

## సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా



**ప్రజాపక్షం/కొత్తగూడెం :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్ పాషా అన్నారు. నవభారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్, పోస్టాఫీస్ సెంటర్, బాబూక్యాంపు ఏరియాల్లోని అంబేద్కర్ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ అంబేద్కర్ కృషి ఫలితంగానే ప్రజలకు రాజ్యాంగ ఫలాలు అందుతున్నాయని తెలిపారు. అంబేద్కర్ భావజాలాన్ని విస్తృతంగా సమాజంలోకి తీసుకెల్లేందుకు కృషి చేయాలని, ఆయన ఆలోచనా విధానాన్ని అడ్డుకునేందుకు మతోన్మాదులు కుట్ర పన్నుతున్నారని, ముఖ్యంగా దళితులు, స్త్రీలకు అంబేద్కర్ హక్కులు సాధించిపెట్టారని, ఐతే వీరికి రాజ్యాధికారం వస్తే మాటలు సాగవని మతోన్మాద భావజాలం కలిగిన వారు అణగదొక్కే ప్రయత్నాలు చేస్తున్నారని, వీరి కుయుక్తులను తిప్పికొట్టి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు భూక్య దస్రు, వాసిరెడ్డి మురళి, భూక్య శ్రీనివాస్, జక్కుల రాములు, కె.రత్నకుమారి, ప్రజాసంఘాల నాయకులు నిర్మల, భాగ్యలక్ష్మి, మేదిని లక్ష్మి, నాగరాజు, తాళ్ళ వెంకటేశ్వర్‌రావు, సత్యనారాయణ, గడ్డం సతీష్, బాజోజు రవి, దాట్ల శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.9 కోట్లు స్వాధీనం

## నల్లగొండ జిల్లా ఎస్‌పి చందనాదీప్తి



**ప్రజాపక్షం /నల్లగొండ :** పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పటిష్ఠమైన తనిఖీలు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్‌పి చందనా దీప్తి తెలిపారు. ఎన్నికలు నేపథ్యంలో అంతరాష్ట్ర సరిహద్దు వెంట నిఘా ఉంచామని, సరిహద్దు వెంట, వాడపల్లి, అడవిదేవులపల్లి టెయిల్ పాండ్, నాగార్జున సాగర్ అంతరాష్ట్ర ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టలు ఏర్పాటు చేసి అక్రమ రవాణా అడ్డుకుంటున్నామని వివరించారు.ఆంధ్రా రాష్ట్ర అధికారులతో సమన్వయంతో పని చేస్తున్నామని తెలిపారు. అలాగే అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ లకు అనుబంధంగా అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ లు ఎన్.హెచ్ 65 పై కేతపల్లి టోల్ ప్లాజా,చిట్యాల పోలీసు స్టేషన్ వట్టిమర్తి వద్ద,మాల్ వద్ద,డిండి పోలీసు స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. పారామిలిటరీ సిబ్బంది, ఇతర శాఖలకు చెందిన అధికారుల సహాయంతో జిల్లా అంతటా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నాటి నుండి ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 2 కోట్ల 70 లక్ష నగదు, 23 లక్షల 10 వేల విలువ గల మద్యం,22 వేల విలువగల గంజాయి, 5 కోట్ల 73 లక్షల విలువగల ఆభరణాలు, 51 లక్షల 62 వేల విలువగల ఇతర వస్తువులు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు మొత్తం 9 కోట్ల 17 లక్షల 94 వేల సీజ్ చేసినట్టు తెలిపారు.

# అంబేద్కర్ ఆలోచన విధానాలతో ముందుకు

## మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి

**ప్రజాపక్షం/సూర్యాపేట:** అంబేద్కర్ ఆలోచన విధానాలతో ప్రతీఒక్కరు ముందుకు సాగాలని మాజీ మంత్రి, ఎంఎల్ఎ గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. ఆదివారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పిపుల్స్ ఎడ్యుకేషన్ సోసైటి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని రైతుబజార్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావి అంబేద్కర్ దేశానికి అందిచిన రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, సోసైటి అధ్యక్షులు జంగం కరుణాకర్, అనుములపురి కృష్ణ, గట్టు గోపి, నామా నాగయ్య, కట్ల మురళి, అనిల్, సృజన్ తదితరులు పాల్గొన్నారు.



### బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని మాజీ మంత్రి, సూర్యాపేట కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జీ రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. ఆదివారం అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్డులోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర భారత దేశానికి రాజ్యాంగం రచించి దేశంలోని అన్ని వర్గాలకు హక్కులు కల్పించిన మహానీయుడని కొనియాడారు. స్త్రీల హక్కులు, బడుగు బలహీన వర్గాల కోసం రిజర్వేషన్లు, కార్మికుల కనీస వేతన చట్టాన్ని అమల్లోకి తెచ్చిన ఘతన ఆయనకే దక్కిందన్నారు. కార్యక్రమంలో ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, కౌన్సిలర్ జ్యోతి శ్రీవిద్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజత్ అలీ, నాయకులు చకిలం రాజేశ్వర్ రావు, కొండపల్లి దిలీప్ రెడ్డి, ధరావత్ వీరన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దళితులకే కాదు.. దేశానికే అంబేద్కర్ మార్గదర్శి

## మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి





**ప్రజాపక్షం/నందికొండ :** నందికొండ మున్సిపాలిటీ పరిధిలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఆదివారం మాల మహానాడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి జానారెడ్డి హిల్ కాలనీ బస్టాండులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మొదట పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ భారతదేశానికి ఎన్నో సేవలు చేశారని భారత రాజ్యాంగాన్ని ఎంతో పటిష్టంగా రచించినందువలన నేటికీ ఆయన మార్గము మన అందరం అనుసరిస్తున్నామని ఆయన సేవల గురించి స్మరించారు. అంబేద్కర్ కేవలం దళిత నాయకుడే కాదని యావత్ భారతదేశానికే మార్గదర్శకుడని. బడుగు బలహీన వర్గాల కోసం చేసిన పోరాటం చిరస్మరణీయమన్నారు. మాల మహానాడు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నందికొండ మునిసిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, కౌన్సిలర్లు తిరుమల కొండ మోహన్ రావు రామకృష్ణ, ఈర్ల రామకృష్ణ, శిరీష మోహన్ నాయక్, రమేష్, మద్దుకూరి రాంబాబు మాలమహానాడు నాయకులు గుంటి కోటేశ్వరరావు, జగడం బాలాజీరావు, బాబురావు,బత్తుల ప్రకాష్, రవీంద్ర భూపతి పాల్గొన్నారు.

**వేములపల్లి:** వేములపల్లి మండలం కేంద్రంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పుట్టల అనిల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నుండి శెట్టి పాలెం రోడ్డు వరకు డీజే పాటలతో అంబేద్కర్ ఆశయాలకు పూల బాటలు పరుస్తూ జై భీమ్ జై భీమ్ అంటూ నినాదాలు చేస్తూ నిర్వహించారు. శెట్టిపాలెం అడ్డరోడ్డు దగ్గర అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం కమిటీ హాల్ లోని అంబేద్కర్ చిత్రపటానికి ప్రజా సంఘాల,రాజకీయ పార్టీల నాయకులు పూల దండలు వేసి కొబ్బరికాయలు కొట్టి నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మిర్యాలగూడ శాసన సభ సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి హాజరయ్యారు. డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్, మండల అధ్యక్షుడు మాలికాంతారెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు పుట్టల శ్రీనివాస్,సీపీఐ మండల కార్యదర్శి జిల్లా యాదయ్య, అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు పుట్టల మధు, పందిరి రవి,బొంగర్ల గిరి, పుట్టల సందీప్, పోస్ట్ రవి, జాన్సన్ నాగయ్య బొంగర్ల వినోద్, చెరుకుపల్లి సైదులు పుట్టల గిరి,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**భువనగిరి రూరల్ :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా భువనగిరిలోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పొత్తంశెట్టి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ ఈరపాక నర్సింహ, నాయకులు శివానంద్, బర్రె నరేష్, పవన్, హిరేకార్ రమేష్, కరీం తదితరులు పాల్గొన్నారు.

### బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ కృషి : ఎంఎల్ఎ బాలునాయక్

ప్రజాపక్షం/దేవరకొండ; బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి డా బిఆర్ అంబేద్కర్ ఎనలేని కృషి చేశారని దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. ఆదివారం రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని స్థానిక బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య, నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, మాజీ ఎంపిపి సర్వయ్య, పిఎసిఎస్ చైర్మన్లు శ్రీశైలం, జాల నరసింహారెడ్డి, డా. వేణుధర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**చిట్యాల :** చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మునుగోడు, నకిరేకల్ ఎంఎల్ఎలు కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి, వేముల వీరేశంలు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ నిర్మించిన భారత రాజ్యాంగం దేశ ప్రజలకు ఆదర్శమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, నాయకులు పోకల దేవదాసు, గుడిపాటి లక్ష్మి నర్సింహ్మా, జడల చినమల్లయ్య పాల్గొన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి, కూరెళ్ళ శ్రీను, గంజి గోవర్ధన్,మాస శ్రీనివాస్ పాల రవివర్మ, గోశిక వెంకటేశం తదితరులు అంబేద్కర్‌కు నివాళులర్పించారు. బిఎల్ఎఫ్ నాయకులు నూనె వెంకటస్వామి, మండలంలోని వట్టిమర్తి గ్రామంలో ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మేడి హరికృష్ణ, పెద్దకాపర్తిలో చేకూరి గణేష్, బిజెపి నాయకులు మోర ధనుంజయ, పున్న విష్ణు, గుండెబోయిన నర్సింహ్మా, నీలకంఠం నరేష్, చిలువేరు నర్సింహ్మా, గంజి శ్రీనివాస్ నివాళులు అర్పించారు.

**యాదాద్రి :** భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని బస్ స్టాండ్, అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన వెంట జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్, ఆర్‌డిఓ అమరేందర్ ఉన్నారు.









## ముఖ్యమంత్రిని కలిసిన కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేందర్



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్ హైదరాబాదులో ముఖ్యమంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎఐటియుసిలో చేరిన కార్మికులు



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామానికి చెందిన 50 మంది హామాలి కార్మికులు సిఐటియు నుండి ఎఐటియుసిలో ఆదివారం జిల్లా కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్ ఆధ్వర్యంలో చేరారు. ఈసందర్భంగా ఎఐటియుసి జిల్లా కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్ మాట్లాడుతూ హామాలి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎఐటియుసి అనేక పోరాటాలు నిర్వహించినట్లు తెలిపారు. ఏఐటియుసి కార్మికుల హక్కుల కోసం చేపట్టిన పోరాటాలకు ఆకర్శితులై అనేక మంది కార్మికులు ఏఐటియుసిలో చేరుతున్నారన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు యాదయ్య, కార్యదర్శి దేవయ్య, హామాలి కార్మికులు కనకయ్య, ఎల్లం, రాజయ్య, లక్ష్మణ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## చిత్రకళా రంగంలో విద్యార్థులు రాణించాలి

### సైబర్ క్రైమ్ ఎసిపి విజయ్ కుమార్



**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** హన్మకొండ పబ్లిక్ గార్డెన్‌లో సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ, రోజా క్రియేషన్స్ సంయుక్తంగా చార్లీ చాప్లిన్ 135వ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన చిత్ర కళా పోటీలలో 50 మందికి పైగా చిన్నారులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా సైబర్ క్రైమ్ ఏసీపీ కూజా విజయ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ చదువుతో పాటు పిల్లలు అన్ని రంగాలలో రాణించాలని, వేసవిసెలవులను వినియోగించుకోవాలని, సెల్ ఫోన్ వాడకం తగ్గించి ఇతర వ్యాపకాలను పెంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ డైరెక్టర్ సాగంటి మంజుల, రోజా క్రియేషన్స్ డైరెక్టర్ ఆలేటి శ్యామ్ సుందర్, దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ నందనం కవిత, సాయి శివాని సంస్థల డైరెక్టర్ పద్మజ, యాక్టర్ అజయ్ కుమార్, మిమిక్రి ఆర్టిస్ట్ సదాశివ, గురుదక్షిణ ధనలక్ష్మి, ఉత్తమ ఉపాధ్యాయులు శ్రీధరాచార్యులు, ఆర్టిస్ట్ అనిత, ఫోటోగ్రాఫర్ శ్రీనివాస్, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగుదాం

### మాజీ మంత్రి ఎర్రబెల్లి



**ప్రజాపక్షం/తొర్రూరు :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో మనమందరం ముందుకు సాగుదామని మాజీ మంత్రి, పాలకుర్తి నియోజకవర్గ మాజీ ఎంఎల్ఏ ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం తొర్రూరు పట్టణ కేంద్రంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా దయాకర్‌రావు మాట్లాడుతూ అణగారిన కులాల సాధికారత విముక్తికై విద్యా రాజకీయ ప్రాతినిధ్యం అంత్యంత అవసరమని భావించి విద్యను ప్రోత్సహించిన గొప్ప విద్యావేత్త, రాజకీయ కోవిధుడు, న్యాయ కోవిధుడు మన అంబేద్కర్ అని ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఈకార్యక్రమంలో తొర్రూరు జెడ్‌పిటీసీ మంగలపల్లి శ్రీనివాస్, రామసహాయం కిషోర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాస్, రాయిశెట్టి వెంకన్న, ప్రదీప్ రెడ్డి, వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి : కలెక్టర్



**ప్రజాపక్షం/సిద్దిపేట/ బెజ్జంకి :** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మౌలిక సదుపాయాలను కల్పించాలని ధాన్యాన్ని తక్షనమే కొనుగోలు చేయాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి అధికారులకు సూచించారు. ఆదివారం సిద్దిపేట జల్లా కేంద్రంతో పాటు బెజ్జంకి మండలంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రైతులను గుర్తించేందుకు వీలుగా ఐరిస్ స్కానర్ విధానం గురించి కేంద్ర ఇంచార్జీలకు, సిబ్బందికి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రైతులకు ధాన్యాన్ని కొనుగోలు చేసిన వారంలోపే డబ్బులు ఖాతాల్లో జమవుతాయని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.వీరి వెంట పిడి డిఆర్డీఏ జయదేవ్ ఆర్య,అడిషనల్ డిఆర్డీఏ మదు,ఏపిఎంలు,అయా కేంద్రాల ఇంచార్జీలు, బీఎఎ, సిపిలు,తదితరులు పాల్గొన్నారు.



సంగారెడ్డిలో మాజీ మంత్రి హరీష్‌రావు ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ అంబేద్కర్ 133 జయంతిని జరుపుకున్నారు. సంగారెడ్డి పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద గల డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి మంత్రి హరీష్‌రావు, స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌లు పూల మాలాలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# ఎన్నికల్లో బ్యాలెట్ విధానాన్ని పెట్టాలి

### సిపిఐ నాయకుల డిమాండ్




**ప్రజాపక్షం/సదాశివపేట :** సిపిఐ ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల్లో ఇవిఎం వద్దు బ్యాలెట్ ముద్దు అనే నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జల్లా కార్యవర్గ కార్యదర్శి తాజుద్దీన్ సిపిఐ పట్టణ కార్యదర్శి పి వినోద సంయుక్తంగా మాట్లాడుతూ ఈ పదేళ్ల కాలంలో దేశానికి మోడీ చేసింది ఏమి లేదన్నారు. అందరికి మంచి రోజు వస్తానని చెప్పారు. ఆ మంచి రోజులు కొందరికే వచ్చాయి. ఈ దేశంలోని బడా పెట్టుబడుదారుకే మంచి రోజులు వచ్చాయి. పేదరికం, మరింత పెరిగిపోయింది. ఇస్తా మన్న రెండు కోట్ల ఉద్యోగాలు ఎక్కడ జాడలేదన్నారు. అయినా దేని చూసుకొని మోడీ మళ్లి ఎన్నికల్లో మేము 400 సీట్లు గెలుస్తామని చెప్పున్నారు. వారి ధైర్యం ఒక్కటే ఇవిఎంలను ట్యారంరింగ్ చేయడం ఏ బటన్ నొక్కిన బిజెపికి ఓటు పదే విధంగా సెట్ చేసుకోవాడం ప్రతిపక్షల మీద కుట్రలు చేసి ఇడిని పంపించడమో సిబిఐ ఉసి గొల్పి భయ పెట్టి ఎన్నికల్లో లబ్ధి పొందడం బిజెపి నైజమన్నారు. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ఇవిఎంను తొలగించి బ్యాలెట్ విధాన్ని పెట్టాలని సిపిఐ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎండి ముస్తాఫా సాదిక్ అలి మహిళా సమాఖ్య నాయకురాలు ఆర్ లక్ష్మి ఏఐటియుసి నాయకులు శంకరప్ప ఎండి దుర్గయ్య ,పోచయ్య, పూలమ్మ రహిమా బేగం నాగలక్ష్మి ఎండి మై బల్లి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్

### ఎంఎల్ఎ యశస్వినీరెడ్డి



**ప్రజాపక్షం/తొర్రూరు:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మహబాదు జిల్లా తొర్రూరు మండల కేంద్రంతో పాటు, మండలంలోని వివిద గ్రామాలలో ఘనంగా నివాళులు అర్పించారు. తొర్రూరు పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పాలకుర్తి ఎంఎల్ఏ యశస్వినీ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకై మనమందరం పునరంకితం అవుదామని, ఆయనను స్మరించుకుంటూ ఆయన ఇచ్చిన రాజ్యాంగాన్ని ఆచరిద్దాం అని ఆమె అన్నారు. ఈకార్యక్రమంలో తొర్రూరు జెడ్‌పిటిసి మంగలపల్లి శ్రీనివాస్, దళిత రత్న గుండాల నర్సయ్య, తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగలపల్లి రామచంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల, పట్టణ అధ్యక్షులు సుంచు సంతోష్, సోమ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచం గర్వించదగ్గ గొప్ప మేధావి అంబేద్కర్

### సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్



**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి :** భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రపంచం గర్వించదగ్గ మేదావి అని, ఆయన ఆశయాలను అందరు కొనసాగించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ 133 జయంతి పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ నాయకులతో కలసి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ అంబేద్కర్ బాల్యం నుండి చదువులో ముందుండి కుల వివక్ష, అంతరానితనం, ఆకలి, అవమవానాలు, ఎదుర్కోని ఏన్నో ఉన్నత చదువులు చదివి ప్రపంచ మేదావిగా గుర్తింపు పొంది, భారత దేశానికి రాజ్యాంగం అందించిన గొప్ప వ్యక్తి అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కిష్టపురం లక్ష్మణ్, కనుకుంట్ల శంకర్, సిపిఐ పట్టణ కార్యదర్శి బన్సిలాల్, ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల జనార్దన్, సహాయకార్యదర్శి బెక్కంటి సంపత్, కర్నాల చంద్రం, ఎఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మిట్టపల్లి సుధాకర్, జిల్లా సహాయకార్యదర్శి వేల్పుల ప్రసన్న కుమార్ పాల్గొన్నారు.

## వడ్డీ వ్యాపారులపై పోలీసుల కొరడా



**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** పై అధికారుల ఆదేశాల మేరకు ఎలాంటి లైసెన్స్ లేకుండా అధిక వడ్డీలకు డబ్బులు అప్పుగా ఇస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నటువంటి వడ్డీ వ్యాపారుల ఇండ్లపై మద్దూరు పోలీస్లు మెరుపు దాడులు నిర్వహించారు. ధూల్మిట్ట మండలంలోని బైరాన్‌పల్లి గ్రామానికి చెందిన జింగిడి మనోజ్ అనే వ్యక్తి అధిక వడ్డికి అక్రమంగా వడ్డీ వ్యాపారం చెస్తున్నారని ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మద్దూరు ఎఎస్ఐ నర్ర విజయకుమార్ తెలిపారు. డబ్బులు సులభంగా సంపాదించాలని అధిక మొత్తంలో వడ్డీకి ఇస్తూ ప్రజలను జలగల్లా పిడిస్తున్న వ్యక్తులు సమాచారాలను ప్రజలు తమకు వెంటనే అందించాలని మద్దూరు ఎస్ఐ యూనస్ అహ్మద్ ఆలీలు కోరారు. జూదం, ఆర్థిక ఇబ్బందుల్లో పడి ఎవ్వరు జీవితాలను నాశనం చేసుకోవద్దని, అధిక వడ్డీ పేరిట ప్రజల దగ్గర నుండి డబ్బులు వసూళ్లు చేసిన, పేకాట ఆడిన, గంజాయి లాంటి మత్తు పధర్థాలను విక్రయించిన, సేవించిన చట్టరీత్యా నేరమని అటువంటివారిపై కఠిన చర్యలు తప్పవని మద్దూరు పోలీసులు హెచ్చరించారు.

## రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి

### ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి రమేష్



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** నేడు ఈ రాజకీయ పాలకులు బిజెపి అవలంబిస్తున్న విధానాల వల్ల భారత రాజ్యాంగానికి ప్రమాదం ఉందని, కమ్యూనిస్టులుగా రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మోట పలుకుల రమేష్ అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కొమురయ్య భవన్లో అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రమేష్ హాజరై ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల కోసం బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాశారని, ఆయన రచించిన రాజ్యాంగ ఫలాలే ప్రతి ఒక్కరు అనుభవిస్తున్నారని తెలిపారు. ఆయన ఆశయాలు నేటి తరానికి ఆదర్శనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచి సెక్రటరీ గంగసరపు శ్రీనివాస్, కెటికె 1 ఇంక్లైన్ ఫిట్ సెక్రటరీ మాటేటి శ్రీనివాస్, సిపిఐ పట్టణ కార్యదర్శి సోత్కు ప్రవీణ్ కుమార్, వేముల శ్రీకాంత్, నేరెళ్ల జోసెఫ్, పొనగంటి లావణ్య, రాసపల్లి భద్రయ్య, బీమనాధుని సత్యనారాయణ,గడ్డం సింహాద్రి,వనిత, తిరుపతి, సుమలత, నాగచందన, రమేష్ చారీ తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు ఆరోపణలు చేస్తే కేసులు

### ఎంపి అభ్యర్థి వెంకట్రామరెడ్డి



**ప్రజాపక్షం/గజ్వేల్ :** నాపై తప్పుడు కూతలు కూస్తున్న వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తానని, పద్ధతి మార్చుకోకుంటే కోర్టు కేసులు తప్పవని బిఆర్ఎస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి హెచ్చరించారు. ఆదివారం వర్గల్, ములుగు మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం గౌరారంలో జరిగింది. ఈ కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి అధ్యక్షత వహించగా, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి అభ్యర్థి రఘునందన్ ఉడుత ఊపులకు భయపడేది లేదని, నా జీవితం తెల్ల పేపర్ లాంటిదని స్పష్టం చేశారు. రాజకీయ లబ్ధి కోసం తనను తప్పుడు కేసుల్లో ఇరికించాలని చూస్తుండగా, వాటికి భయపడే వ్యక్తిని కాదని పేర్కొన్నారు. కష్టకాలంలో ఉన్న పార్టీకి అండగా ఉండాలని, తెలంగాణ తొలి సిఎం కేసీఆర్ సూచనలతోనే తాను బరిలో నిలిచినట్లు చెప్పారు. ఎన్నికల్లో గెలిచే సత్తా లేకనే రఘునందన్ నామీద కలెక్టర్‌కు, ఎస్‌పికి, ఇడి, సిబిఐ, ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. గడా అధికారిగా, కలెక్టర్‌గా ఈ గజ్వేల్ గడ్డ నాకు ఖ్యాతి ఇచ్చిందని, బహుళ ప్రయోజనాల కోసం ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి పూర్తి చేసినట్లు తెలిపారు. ఎంత చేసి నా వారి త్యాగాలు మరువలేనివని, ఎంపిగా గెలిచిన అనంతరం ఏర్పాటు చేసే ట్రస్టుతో ముంపు బాధితుల కుటుంబాలను ఆదుకుంటానని హామీ ఇచ్చారు. పరిపాలనా అనుభవంను రంగరించి మెదక్ పార్లమెంటు అభివృద్ధికి కృషి చేస్తానని, కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు మభ్యపెట్టే మాటలను నమ్మి మోసపోవద్దని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మత, కులాల పేర మాయ మాటలను నమ్మవద్దని అన్నారు. 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పేద ప్రజలను అన్ని రకాల మోసం చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వంటిమామిడి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జహంగీర్, ఎంపిపిలు లతా రమేష్ గౌడ్, లావణ్య అంజన్ గౌడ్, జెడ్‌పిటిసిలు బాలు యాదవ్, జయమ్మ అర్జున్ గౌడ్, డిసిసిబి డైరెక్టర్ అంజిరెడ్డి, సొసైటీ చైర్మన్ రామకృష్ణ రెడ్డి, రైతుబంధు అధ్యక్షులు నర్సింహా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపిపి బాల్ రెడ్డి, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి జుబేర్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్టుషాపులపై పోలీసుల దాడులు



**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ మండలంలో బెల్టుషాపులు ఎన్నికల నిబంధనలను ఎన్నికల కోడ్‌ను తుంగలో తొక్కి మూడు బీర్లు ఆరు క్వార్టర్లుగా విరాజిల్లుతున్నాయి. దీనికి కారణం ఒక సీనియర్ మద్యం వ్యాపారి అండదండలతోనే ఎన్నికల కోడ్‌ను కూడా లెక్కజేయకుండా అతని సహాయ సహకారాలు అభినయంతో యధేచ్ఛగా బెల్టుషాపులు కొనసాగిస్తున్నాయని ఒక ప్రచారం పత్రికలలో ప్రజలలో వినిపిస్తున్న నేపథ్యంలో నెక్కొండ పోలీసులు, టాస్క్‌ఫోర్స్, ఎక్సైజ్, మూడు శాఖలు శనివారం రాత్రి నుండి గ్రామాల్లోని బెల్టుషాపులపై దాడులు చేసి బెల్టు తీశారు. నెక్కొండ ఎస్ఐ మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం అలంకానిపేట పెద్ద కొరుపోలు, చిన్న కొరుపోలు, గ్రామాల్లో నలుగురు బెల్టుషాప్ నిర్వాహకులపై దాడులు చేసి వారి నుండి వేల రూపాయల విలువ చేసే మద్యాన్ని స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేశామని, అలాగే మండల కేంద్రంలో ప్రభుత్వం నుండి లైసెన్స్‌లు పొంది షాపులు నిర్వహిస్తున్న బ్రాండీ షాపులను తనిఖీ చేశామని తెలిపారు. ఇప్పటి వరకు ఏడు బెల్టుషాపులపై దాడులు చేసి ఆ బెల్టుషాప్ నిర్వాహకులపై కేసులు నమోదు చేశామని ఆయన తెలిపారు. శనివారం రాత్రి టాస్క్‌ఫోర్స్, పోలీసులు జరిపిన జాయింట్ దాడుల్లో లభ్యమైన మద్యాన్ని సీజ్ చేశామని వారిపై కేసులు నమోదు చేశామని ఆయన తెలిపారు. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి గ్రామాల్లో మద్యం అమ్మకాలు జరిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఆ మద్యం ఎక్కడి నుండి తెచ్చారు వివరాలు సేకరించి ఆ బ్రాండి షాపుల నిర్వాహకులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బెల్టుషాపులకు మద్యం బ్రాండీ షాపు నిర్వాహకులు అమ్మకూడదని అమ్మిన యెడలా ఇరువురిపై కేసులు నమోదు చేస్తామని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.



## డిబిఎం 38 కెనాల్ ఉప కాల్వ సిసి ధ్వంసం



**ప్రజాపక్షం/నల్లబెల్లి :** డిబిఎం 38 కెనాల్ ఉప కాల్వ సిసితో పాటు కల్వర్టును ధ్వంసం చేసి భూమిని అక్రమించేందుకు రైతు ప్రయత్నం చేస్తుండటంతో కాల్వపై ఆధారపడిన రైతులు ఇరిగేషన్ అధికారులను సంప్రదించిన ఫలితం దక్కడం లేదని రైతులు అరోపిస్తున్నారు. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని లెంకాలపల్లి శివారు కుమ్మరి మడుగు సమీపంలో సమీప రైతు పేరం పెద్ద రాజు, రాజయ్యలు కెనాల్ కాల్వ సిసితో పాటు కాల్వర్టును ధ్వంసం చేసి పైపులైన్ వేయుటకు టిఎస్ 24 ఈ 4110 గల జెసిబి సహాయంతో కాల్వ సిసిని ధ్వంసం చేసినట్లు రైతులు చెబుతున్నారు. రైతులు తెలిపిన వివరాల ప్రకారం కెనాల్ ఉప కాల్వ లెంకాలపల్లి, ముద్దునూర్ గ్రామాల చెరువులను నింపడంతో పాటు రైతుల పంట పొలాలకు సాగు నీరు అందిస్తుందని తెలిపారు. కాల్వ ధ్వంసంపై ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్ళితే రైతులందరు దరఖాస్తు ఇవ్వాలని చెప్పారని పేర్కొన్నారు. కెనాల్ కాల్వలను పట్టించుకోవడం ఇరిగేషన్ అధికారులకు బాధ్యత లేదా ప్రశ్నిస్తు ,ధ్వంసం చేసిన రైతు దర్జాగా ఉంటే కాల్వపై ఆధారపడిన రైతులము మాత్రం అధికారుల చుట్టు తిరుగాలా అని వాపోతున్నారు. కాల్వను ధ్వంసం చేసిన రైతు పేరం రాజు మాత్రం ఇరిగేషన్ అధికారులతో మాట్లాడిన తర్వాతే కాల్వను ద్వంసం చేసినా అని చెబుతున్నారు . ఇరిగేషన్ అధికారుల కనుసన్నల్లోనే కాల్వలు కనుమరుగు అవుతున్నాయ అని రైతులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు . కాల్వ ద్వంసంపై ఇరిగేషన్ డిఈ రవిని వివరణ కోరగా ప్రభుత్వ కెనాల్ కాల్వలను ఏవరు ధ్వంసం చేసిన ఊరుకోమని వారిపై కేసులు నమోదు చేసి ధ్వంసం చేసిన జెసిబిపై కూడా స్థానిక పోలీసు స్టేషన్‌లో కేసు పెడుతామని చెప్పారు .

## పెద్దమ్మతల్లి దివ్య ప్రతిష్టాపన మహోత్సవంలో ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/వేలేరు :** వేలేరు మండల కేంద్రంలోని ముదిరాజుల కాలనీలో నూతనంగా నిర్మించిన ముదిరాజులకుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి దివ్య ప్రతిష్టాపన మహోత్సవం, హనుమంతుని విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా జనగామ ఎంఎల్ఎ పల్ల రాజేశ్వర్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ ఆయిల్ గ్రోవర్స్ చైర్మన్ జంగారాఘవరెడ్డి పాల్గొని మొక్కులు సమర్పించుకున్నారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, జడ్‌పిటిసి చాడ సరిత, ఎంపిటిసి సంధ్య భూపతి రాజు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింగారావు, బిఆర్ఎస్ నాయకుడు రాకేశ్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు మాధవరెడ్డి, విజయపురి మల్లికార్జున్, మాజికుడా డైరెక్టర్ బిల్ల యాదగిరి, మాజీ ఉపసర్పంచ్ ఎండి సద్దాంహుస్సేన్ పాల్గొన్నారు.

# అటవీ రక్షణకు చర్యలేవి ?

### అగ్గిపాలవుతున్న అడవులు పట్టించుకోని అధికాలు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా అంటేనే అటవి సంపదకు నిలయం దట్టమైన అడవులతో కూడిన ఆహ్లాదకరమైన జిల్లాగా పేరుగాంచింది. జిల్లా ఇలాంటి ఈ జిల్లాలో అడవులు తగలబడి పోతున్నాయి. రక్షణ చర్యలు, అవగాహన కార్యక్రమాలు చేపట్టవలసిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ మద్యకాలంలోనే భూపాలపల్లి మండలం అటవి గ్రామాల సమీపంలో రాంపూర్, కమలాపూర్ ప్రాంతాలలో అట్లాగే భూపాలపల్లి జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న మల్లంపల్లి వద్ద అడవి మొత్తం అంటుకొని మంటలు చెలరేగాయి. అటవి రక్షణకు పారెస్ట్ అధికారులు ఏమి చర్యలు చెపట్టడం లేదు. అడవులు అగ్నికి గురైత కాలిపోతున్న సమయంలో అధికారులు వాటి రక్షణకు చేపట్టడం లేదు. రైతులతో అవగాహన కార్యాక్రమాలు నిర్వహిస్తున్నార లేదా ముఖ్యంగా రైతులు పంట పోలాలను చదును చేసేక్రమంలో అందులో ఉన్న పత్తి, మిరప లాంటి చెత్త చెదారాన్ని తగలబెతుంటారు. అలాంటి సమయంలో చిన్న నిర్లక్ష్యం వల్ల అడవి అంటుకునే ప్రమాదం ఉంది. చిన్న తప్పిదం వల్ల అడవి అంత తగలబడిపోయి అడవి సంపద బుగ్గిపాలవుతుంది. అంతేకాకుండా దట్టమైన అడవులలో అగ్నికి చెట్లు కాలిపోకుండా ఉండటానికి అధికారులు అడవిలో నీటి నిల్వల కోసం పాండ్స్ ఏర్పాటు చేయడం లేదు. అట్లాగే అడవి రక్షణకు ప్రత్యేక రక్షణ కమిటిలు లేకపోవంవల్ల ఇలాంటి ప్రమాదాలు జరుగుతుతాయి. మొత్తంగా అడవి రక్షణకు అవగాహన కార్యాక్రమాలు ఏర్పాటు చేయదంలో అధికారులు నిర్లక్ష్యం కనబడుతుంది. భూపాలపల్లి జిల్లా విస్తీర్ణం 2293స్క్వేయర్ కిలోమీటర్లు కాగా అందులో అటవి విస్తీర్ణం 72.96 శాతం అటవి సంపదను కలిగి ఉన్నది. అట్లాగే 11 మండలాలతో కూడిన జిల్లాగా పచ్చని చెట్లతో నిండిఉంటుంది. మహారాష్ట్ర, చత్తీఘడ్ రాష్ట్ర సరిహద్దులను అనుకొని గోదావరి పరివాహక ప్రాంతంలో ఏర్పడి ఉంది. అయితే అటవి సంపద ఈ ఎండకాలం కాలి బూడిద అవుతున్నది. ఒక పక్క దంచి కొడుతున్న ఎండలతో అడవి తగలబడి పోతున్నది. ఈ ఎండాకాలంలో కనీస రక్షణ చర్యలు చేపట్టడం లేదు. ఇదీలా ఉంటే లక్షలు వెచ్చించించి ఈ ప్రభుత్వాలు పర్యావరణ కోసం హరిత హారం పేరుతో అనేక చెట్లను రోడ్లకు ఇరువైపుల వందల కిలోమీటర్ల మేర మొక్కలు నాటుతుంటే ఉన్న అడవులను కాపాడటంలో నిర్లక్ష్యం కనపడుతుంది. ఇంకా మనకు కంటికి కనపడని అనేక ఘటనలు నిత్యం అడవిలో ఎక్కడో ఒక చోట జరుగుతునే ఉన్నాయి.ఈ వేసవి కాలంలో అడవి రక్షణ కు అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకుండా,అటవి అంతరించి పోతున్న ఎండకాలంలో తీసుకోవసిన రక్షన చర్యలు తీసుకోవడంలో విఫలమైనట్టుగానే కనిపిస్తుంది. అడవి అంతరించి పోవడం వల్ల వాతావరణ సమతుల్యత దెబ్బతిని కలూష్యం ఏర్పడి మానవ జీవితం పై ప్రభావం పడుతుంది. ఇప్పటికైన జిల్లాలో లో ఉన్న అడవి తగలబడకుండా జిల్లా అటవి శాఖ అధికారులు,జిల్లా కలెక్టర్ ప్రత్యేక చర్యలు చేపట్టి జిల్లాలో ఉన్న వృక్ష సంపదను రక్షంచాలని ప్రజలు కోరుతున్నారు.

## ఎమ్మెల్యే పదవికి కడియం శ్రీహరి రాజీనామా చేయాలి

### జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** గత ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తరుపున ఎమ్మెల్యేగా పోటీ చేసిన కడియం శ్రీహరిని కార్యకర్తలు గెలిపిస్తే బిఆర్ఎస్ పార్టీకి వెన్నుపోటు పొడిచి కాంగ్రెస్‌లో చేరిన కడియం శ్రీహరి దమ్ముంటే రాజీనామా చేయాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సవాల్ విసిరారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు వారాల రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్‌లో కడియం శ్రీహరి చేరి అప్పటి సిఎం కెసిఆర్ ఆశీస్సులతో ఎన్నో పదవులను అనుభవించి నేడు ప్రభుత్వం మారగానే కేవలం అధికారం, పదవికాంక్షతో కెసిఆర్‌కు వెన్నుపోటు పొడించి నమ్ముకున్న కార్యకర్తలను మోసం చేశారని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు కడియంకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. బిఆర్ఎస్ పార్టీకి అందరం కలిసికట్టుగా ఉండి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో గులాబి జెండాను ఎగురవేసి కడియంకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు కందుకూరి ప్రభాకర్, జనగామ వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, నియోజకవర్గ మహిళ ఇంచార్జి మడ్లపల్లి సునీత, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యురాలు దొనికెల రమాదేవి, మాజీ మార్కెట్ డైరక్టర్ శాగ నాగరాజు, శివరాత్రి రాజు, బొంగు ఐలయ్య, గైని శ్రీనివాస్, శాగ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన ఉండాలి : కలెక్టర్



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** అఖిల భారత అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్, పాంప్లెట్స్, స్టికర్స్‌లను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అగ్నిప్రమాదాలు, వాటి నివారణపై ప్రతిఒక్కరికి అవగాహన ఉండాలన్నారు. అగ్నిమాపక అఖిలభారత వారోత్సవాలు ఏప్రిల్ 14 నుండి 20వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ వారోత్సవాలలో ప్రతి రోజు ఒక ప్రజా సంచారం అధికంగా ఉన్న ప్రాంతాల్లో మాక్ డ్రిల్ ఏర్పాటు చేసి, అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో అవగాహన కల్పిస్తారని, ప్రజలను అప్రమత్తం చేయడం ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు. ఏప్రిల్ 15న జిల్లాలోని రైల్వే స్టేషన్, బస్ స్టేషన్, ప్రజా సంచార ప్రదేశాలు, ఏప్రిల్ 16న అపార్ట్మెంట్స్ నందు, ఏప్రిల్ 17న ఆసుపత్రులు, ఏప్రిల్ 18న పెట్రోల్ బంక్స్, గ్యాస్ సిలిండర్ గోదాములు, ఏప్రిల్ 19న వాణిజ్య ప్రదేశాలు మల్టీప్లెక్స్, సినిమా థియేటర్స్, విద్యాసంస్థలు, ఫంక్షన్ హాల్స్ లలో అగ్ని ప్రమాద నివారణ చర్యలపై అవగాహన కార్యక్రమాలు, ఏప్రిల్ 20న ఫైర్ స్టేషన్ లో సెమినార్ నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో పెద్దపల్లి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ డి.శ్రీనివాస్, లీడింగ్ ఫైర్ మ్యాన్ ఎం.డి. సిరాజుద్దీన్, డ్రైవర్ ఆపరేటర్ పి.చంద్రయ్య, అగ్నిమాపక సిబ్బంది కే. శ్రీనివాస్, పి.నరేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 14 నుంచి 20వరకు అగ్నిమాపక వారోత్సవాలు : కలెక్టర్ అనురాగ్



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** అగ్ని ప్రమాదాల నివారణపై ప్రతి ఒక్కరికీ అవగాహన తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ అనురాగ్ జయంతి పేర్కొన్నారు. ఈనెల 14 నుంచి 20వ తేదీ దాకా అగ్ని మాపక వారోత్సవాల సందర్భంగా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్లను జిల్లా సమీకృత కార్యాలయాల సముదయంలోని తన ఛాంబర్లో కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. జిల్లాలోని షాపింగ్ మాల్స్, ఫంక్షన్ హాల్స్, సినిమా హాల్స్, హాస్పిటల్స్, స్కూల్స్, గోడౌన్, పరిశ్రమలు,ఆలయాల్లో మంటలు ఆర్పివేసే పరికరాల వినియోగంపై ఆయా సంస్థల్లో పనిచేసే సిబ్బందికి వివరించాలని, అవగాహన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అగ్ని ప్రమాదాల నివారణ యంత్రాలను పరిశీలించాలని సూచించారు. అగ్ని ప్రమాదాల నివారణపై అందరికీ అవగాహన కల్పించేందుకు పోస్టర్లు రూపొందించి, కార్యక్రమాలు చేపడుతున్న అగ్నిమాపక శాఖ అధికారులను కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో జిల్లా అగ్ని మాపక శాఖ అధికారి వెంకన్న, సిరిసిల్ల, వేములవాడ ఫైర్ ఆఫీసర్లు నరసింహచారి, కమలాకర్ పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కను కలిసిన మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదివారం నిర్మల్ డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు నివాసానికి విచ్చేయటం జరిగింది.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ పలువురు నాయకులు,కౌన్సిలర్లతో కలిసి మంత్రి సితక్కని మర్యాద పూర్వకంగా కలిసి,పుష్పగుచ్చం అందజేశారు.కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నాందేడపు చిన్నూ,జిల్లా తాజా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎర్రవోతు రాజేందర్,మాజీ మున్సిపల్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి,ఎంపిపి రామేశ్వర్ రెడ్డి,తాజా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక రమణ,బంగల్ పేట్ ఆలయ చైర్మన్ కొడుకుల గంగాధర్, పలువురు ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## అవినీతి గురించి మాట్లాడే హక్కు బిజెపికి లేదు




**ప్రజాపక్షం/కోరుట్లః** కోరుట్ల డివిజన్‌లో సి ప్రభాకర్ భవన్‌లో ఆదివారం సిపిఐ, సిపిఐ(ఎం), సిపిఐఎంఎల్ భారత్ బచావో పార్టీల ఆధ్వర్యంలో జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు వెన్న సురేష్, తిరుపతినాయక్ చింత భూమేశ్వర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర నాయకులు అబ్బాస్ బాబు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జెయు చలపతిరావు, సిపిఐ జిల్లా నాయకులు సుతారి రాములు, ఎండీ ముక్కురం, సిపిఎం నేత లెల్లల బాలకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశంలో జరుగుతన్న పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి అభ్యర్థులను ఓడించాలని అన్నారు భారత రాజ్యాంగాన్ని ప్రజావ్యతిరేకంగా మార్చుటకు బిజెపి కుట్రల పందుతుందని రెచ్చగొట్టే ప్రయత్నం చేసి ప్రజలకు శాంతి లేకుండా చేస్తుందన్నారు.బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని భారత రాజ్యాంగాన్ని కాపాడాలని ఇండియా కూటమిలోని అభ్యర్థులను గెలిపించాలని సదస్సులో పిలుపునిచ్చారు. సమావేశంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు శివసాయిరెడ్డి, సమీర్, సిపిఐ నాయకులు ఎం రాధా, మునుగోరి హనుమంతు, ఎండీ ఉస్మాన్, కిరణ్, దేవదాస్, వంశీకృష్ణ, అందె రామయ్య, కుంచం రమేష్, సామల గంగాధర్, రామిల్ల రాంబాబు, ఎద్దండి భూమయ్య, దయానంద్, రైతులు విద్యార్థులు కార్మికులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు ఎమ్మెల్యే నివాళి



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ః** అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆదివారం బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, సామాజిక సంస్కర్తగా అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.

# నాణ్యతా ప్రమాణాలు పాటించి ధాన్యం కొనుగోళ్లు

### నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి :** నాణ్యత ప్రమాణాలు పాటించి వరి ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. ఆదివారం ముధోల్ మండలం బోరేగాం, ఎడ్ బిడ్ గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను, గోదాంలను ఆయన సందర్శించారు. ధాన్యం, గన్నీ టార్పాలీన్‌లను పరిశీలించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ,ప్రభుత్వ మద్దతు ధరకే ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంఎస్‌పి కంటే తక్కువకు కొనుగోలు చేయరాదన్నారు. తేమశాతం 17లోపు ఉండాలన్నారు. రైతుల నుండి



తక్కువ ధరలకు వరి కొనగోలు చేయవద్దని ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తక్కువ ధరలకు ఆహార ధాన్యం కొనుగోలు చేస్తున్న మిల్లర్లు, వ్యాపారుల ట్రేడ్ లైసెన్సులను రద్దు చేసి బ్లాక్‌లిస్ట్‌లో చేర్చేందుకు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాలలో వేయింగ్ మిషన్, ప్యాడి క్లీనర్, టార్పాలీన్, గన్ని బ్యాగులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి బ్యాగ్‌లో 40 కేజీల 580గ్రాముల ధాన్యం ఉండాలన్నారు. ఎండాకాలం నేపథ్యంలో రైతులకు ఇబ్బందులు కలుగకుండా ప్రతి కేంద్రంలో తాగునీరు, టెంట్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి రైతు ఆధార్,బ్యాంక్ ఖాతా, పట్టా పాస్‌బుక్ జీరాక్స్ కాపీలు, ఫోన్ నెంబర్ తప్పనిసరి అందజేయాలన్నారు. తేమశాతానికి సంబంధించిన వివరాలపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. రెవెన్యూ, పౌర సరఫరాలు, వ్యవసాయ శాఖల అధికారులు కొనుగోలు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తూ రిపోర్టులను అందజేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్‌డిఓ కోమల్‌రెడ్డి, డిఆర్‌డిఓ విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, డిసిఓ నర్సయ్య, మార్కెటింగ్ ఎడి అశ్వాక్, పౌర సరఫరాలశాఖ అధికారులు శ్రీకళ, నందిత, అధికారులు రైతులు పాల్గొన్నారు.



### దళారులను నమ్మొద్దు

**భైంసాః** ముధోల్ నియోజకవర్గం ఎడ్ బిడ్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని.జిల్లా కలెక్టర్ ఆశిష్ సాగ్విన్ పరిశీలించారు.ఇటీవలే అకాల వర్షంతో నష్టపోయిన పంటలను పరిశీలించిన కలెక్టర్.అనంతరం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు.పంట మద్దతు ధర ఇవ్వాలని దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని తెలిపారు. నాణ్యత గల వడ్లను కేంద్రాలలో ఏర్పాటు చేసిన సెంటర్‌లో సరైన మద్దతు ధరకు ఇవ్వబడతాయని తెలిపారు. కార్యక్రమంలో డిఆర్‌డిఓ, ఆర్‌డిఓ అధికారులు పాల్గొన్నారు.

## అణగారినవర్గాల ఆశాజ్యోతి

### ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్




**ప్రజాపక్షం/ధర్మపురి :** అణగారినవర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. డా. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణ కేంద్రంలో ఆదివారం నిర్వహించిన జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని మహానీయుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రధాన రూపశిల్పి అయినఅంబేద్కర్ స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఆయన కల్పించిన రిజర్వేషన్ల ద్వారానే దళిత వర్గానికి చెందిన తాను ఎమ్మెల్యేగా ప్రభుత్వ విప్‌గా అయ్యానని అన్నారు. ప్రతి ఒక్కరు ఆయన బాటలో నడవాలని సూచించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు చిలుముల లక్ష్మణ్, సీనియర్ నాయకులు పారపెల్లి రాజమల్లయ్య, పురపాలక సంఘం చైర్‌పర్సన్ సత్తెమ్మ, ఎంపిపి చిట్టిబాబు, జెడ్పిటిసిలు అరుణ, బాధినేని రాజేందర్, డిసిఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎస్.దినేష్, ఉపాధ్యాక్షులు వేముల రాజేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నాగలక్ష్మి , జక్కు రవీందర్, సుముఖ్, సుధాకర్, మొగిలి, ప్రసాద్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## హక్కుల కోసం పోరాడిన మహానేత

### సిపిఐ నిర్మల్ జిల్లా కార్యదర్శి విలాస్

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** పట్టణంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.విలాస్ మాట్లాడుతూ అణగారిన కులాల హక్కుల కోసం పోరాడిన మహానేత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అన్నారు. ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగం భారతదేశానికి అందించిన మహానీయుడు అంబేద్కర్ న్నారు. నరేంద్ర మోడీ నాయకత్వాన దేశంలో పేద ప్రజలకు దళిత గిరిజనులకు మైనార్టీ క్రైస్తవులకు అన్నగారిన ప్రజానీకానికి నిలువ నీడ లేకుండా చేసే పరిస్థితి కనబడుతుందన్నారు. దేశంలో దళిత మైనార్టీ వర్గాలపై ఆదివాసులపై బిజెపి ప్రతాపం చూస్తూ అక్రమాలకు పాల్పడుతున్నాయని దేశ సంపదని పెత్తందారుల కట్టబెట్టడానికి కొత్త చట్టాలు తీసుకొచ్చి రాబోయే రోజుల్లో రాజ్యాంగాన్ని మార్చే విధంగా అడుగులు వేస్తుందన్నారు. మేధావులు, మహి






ళలు, యువకులు, విద్యార్థులు, అన్ని వర్గాల ప్రజలు రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి అంబేద్కర్ సాక్షిగా ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలోదుర్గే అనంతరావు. ఎస్.సాయి, జాదవ్ శంకర్, సేవిటి సుభాష్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

**పెద్దపల్లి ప్రతినిధి :** అణగారిన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ దగ్గర అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ ఆధ్వర్యంలో, అలాగే జెండా చౌరస్తాలో నివాళులర్పించారు. ఈసందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం మాట్లాడుతూ ప్రపంచంలోనే ఏదేశంలో లేనటువంటి విధంగా మనదేశంలో గొప్ప రాజ్యాంగాన్ని మనకందించిన గొప్ప మహా నాయకుడు అంబేద్కర్ అన్నారు. అలాంటి రాజ్యాంగాన్ని మార్చాలని నేడు బిజెపి ప్రభుత్వం కుట్రచేస్తుందని, దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత దేశంలో ప్రతి ఒక్కరిపైన ఉందన్నారు. కార్యక్రమంలో బుద్దుల రమేష్, మానస్ కుమార్ బండారు సదానందం, పుసాల రమేష్, ఓదేలు, నర్సమ్మ, దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సమసమాజ స్థాపనకు కృషిచేసిన మహనీయుడు

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** విశ్వమానవమూర్తి బాబా సాహెబ్ డాక్టర్. బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి బస్టాండ్ చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసినివాళులర్పించారు. జిల్లా అధికారులు, సిబ్బంది, వివిధ సంఘాల ప్రతినిధులు అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఎం.నాగలైశ్వర్, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** జిల్లా కేంద్రంలో డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించగా, కలెక్టర్ అనురాగ్ జయంతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంబేద్కర్ విగ్రహానికి అనురాగ్ జయంతి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ రమేష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వినోద్‌కుమార్, డీపీఓ వీర బుచ్చయ్య, డీవైఎస్ఓ రాందాస్, సిరిసిల్ల తహసీల్దార్ షరీఫ్ మొహినొద్దీన్, మున్సిపల్ కమిషనర్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

**నిర్మల్ రూరల్ః** రాజ్యాంగకర్త డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ట్యాంక్ బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఆర్.డీ.వో రత్న కళ్యాణి,జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రాజేశ్వర్,ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజు,ఆర్.డీ.వో రత్న కళ్యాణి,జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రాజేశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.




**యైటింక్లయిన్ కాలనీ :** స్థానిక అంబేద్కర్ కూడలిలో ఆదివారం సింగరేణి రామగుండం 2వ డివిజన్ యాజమాన్యం అధ్వర్యంలో రాజ్యాంగ కర్త, భారతరత్న, బాబా సాహెబ్ డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి డివిజన్ జనరల్ మేనేజర్ ఎల్.వి. సూర్యనారాయణ ముఖ్య అతిదిగా హాజరై బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి, పంచశీల జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేసి జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో అధికారులు వెంకటేశ్వర్లు, బచ్చ రవీందర్, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, అధికారుల సంఘం ఏరియా అధ్యక్షులు ఎస్.మధుసూదన్, డిజిఎం పర్సనెల్ అండ్ అధికార ప్రతినిధి మరియు ఎస్సీ లైసనింగ్ అధికారి జి.రాజేంద్రప్రసాద్, ఎస్టి లైసనింగ్ అధికారి బుక్య దేశాయి, డిజిఎం సివిల్ ధనుంజయ, వర్క్ షాప్ ఎర్రన్న, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, పర్సనల్ మేనేజర్ ఎస్.అనిల్ కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ డా.మహిపాల్ పాల్గొన్నారు.




## తక్కువ కాలంలోనే నవ్వులపాలైన ప్రభుత్వం : జగదీష్‌రెడ్డి



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** ప్రభుత్వం ఏర్పడిన తక్కువ కాలానికే కాంగ్రెస్ ప్రభుత్వం నవ్వుల పాలైందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని నందిపాడు టీఎన్ఆర్ గార్డెన్స్‌లో మిర్యాలగూడ బీఆర్ఎస్ కమిటీ సన్నాహక సమావేశం మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అధ్యక్షత నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. సాగు, తాగునీరు, విద్యుత్ ఇవ్వలేని చేతకాని రాష్ట్ర ప్రభుత్వంగా కాంగ్రెస్‌ను ఆయన అభివర్ణించారు. రుణమాఫీ, రైతుభరోసా, భీమా ఇవ్వలేని దద్దమ్మ ప్రభుత్వం అని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు ఖాయమన్నారు. అనంతరం అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్, ఎంపీ బడుగు లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, తిప్పన విజయసింహారెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, జడ్పీకోఆప్షన్ సభ్యులు మోసిన్‌అలీ, ఎంపీపీలు నూకల సరళహన్మంతరెడ్డి, ధనావత్ బాలాజీనాయక్, జడ్పీటీసీలు ఆంగోతు లలితహాతీరాంనాయక్, కుర్ర సేవ్యానాయక్, అన్నభీమోజు నాగార్జునచారి, నల్లమోతు సిద్దార్థ, జొన్నలగడ్డ రంగారెడ్డి, ధనావత్ చిట్టిబాబునాయక్, బైరం సంపత్, వీరకోటిరెడ్డి, మట్టపల్లి సైదయ్యయాదవ్, నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, పాలుట్ల బాబయ్య, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, పెండ్యాల పద్మ, పాశం నరసింహారెడ్డి, దారగాని వెంకటేశ్వర్లు, కుర్ర శ్రీను, సోము సైదిరెడ్డి, మజీద్ పాల్గొన్నారు.

# ప్రపంచ మేధావి, గొప్ప ప్రజ్ఞశాలి అంబేద్కర్

### పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

**ప్రజాపక్షం /సుల్తానాబాద్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని, గొప్ప ప్రజ్ఞశాలి అని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సూచించారు. ఆదివారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరు కాగా మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు జ్యోతి ప్రజ్వలన చేయగా, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**భైంసాః** రాజ్యంగ నిర్మత అంబేద్కర్ వల్లే పేద వర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం భైంసాలోని బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఏర్పాటు చేసిన కార్యక్రమానిక హాజరై ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహ అభివృద్ధి కమిటి సాయిలు మైసేకర్, మాజీ మున్సిపల్ చైర్మన్ బి.గంగాధర్, రమేష్,భీమ్రావు సోలంకి,బాలజీ పటేల్ పాల్గొన్నారు.



**బోథ్ :** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతిని ఆదివారం బోథ్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు.అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బోథ్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కంది ప్రవీణ్, ఏఎంసి చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, ఎంపిపి తుల శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం నాయకులు నల్ల చిన్నయ్య, వివిధ యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

### అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి

**జగిత్యాల ప్రతినిధిః** అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎంఎల్ఏ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. అంబేద్కర్



జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్ పాల్గొన్నారు. అంబేద్కర్ చిత్రపటానికి జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్, ఇతర కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జగిత్యాల తహసీల్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ షేక్ యాస్మీన్ భాషా పూలమాల వేసి నివాళులు అర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ మహిళ హక్కుల కోసం అంబేద్కర్ ఆనాడే పోరాటం చేశారని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం అంబేద్కర్ చేసిన పోరాట ఫలితమే నేడు ఫలాలు అనుభవిస్తున్నామని తెలిపారు.

ఎంఎల్ఏ సంజయ్‌కుమార్ అంబేద్కర్ విగ్రహనికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమాలలో జగిత్యాల ఆర్డీవో మధుసూధన్, జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, ఎస్సీ కార్పోరేషన్ ఏ డీ కుందారపు లక్ష్మీనారాయణ, డిపివో దేవరాజు, అధికారులు బోనగిరి నరేష ఆర్డీవో సాయిబాబా, హరి అశోక్‌కుమార్, బోగ శశిధర్, కౌన్సిలర్లు దుర్గయ్య, నక్క జీవన్, వారణాసి మల్లవ్వ, తాటిపర్తి దేవేంధర్‌రెడ్డి, మన్సూర్ అలీ, ధర రమేష్, బాబు, బొల్లి శేఖర్, గిరిధర్ అంబేద్కర్‌కు పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా అదనపు ఎస్పీ వినోద్‌కుమార్ నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రిజర్వుడు ఇన్స్‌ఫెక్టార్ వేణు, ఆర్ఎస్ఐలు కృష్ణ, మనీష్, వినోద్‌రెడ్డి, ప్రణీత్ పాల్గొన్నారు

**కోరుట్లః** కోరుట్ల నియోజకవర్గంలోని మాదాపూర్, పైడిమడుగు, కల్లూర్, వేంపేట్, ముత్యంపేట్, అయిలాపూర్, మేడిపల్లి గ్రామాలలో కోరుట్ల మెట్‌పల్లి పట్టణాలలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకలలో కోరుట్ల ఎంఎల్ఏ సంజయ్‌కుమార్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రజలంతా అంబేద్కర్ ఆశయాల అడుగుజాడల్లో నడవాలని ఆయన కోరారు.






# భారత్‌ను హిందూ దేశంగా మార్చేందుకు బిజెపి కుట్ర

ఆప్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ‘ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, లౌకికవాదాన్ని రక్షించండి – దేశాన్ని కాపాడండి’ అంశంపై సదస్సులో వక్తలు




**ప్రజాపక్షం / హైదరాబాద్:** ప్రపంచమంతా కీర్తించే అత్యంత పెద్ద ప్రజాస్వామ్య భారతదేశాన్ని హిందూ దేశంగా మార్చేందుకు కుట్ర చేస్తున్న బిజెపిని ఎన్నికల్లో ఓడించి, దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యంగాన్ని, లౌకికవాదాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందని పలువురు వక్తలు అన్నారు. లౌకికవాదాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోనట్లయితే దేశ ప్రజలు ఊపిరి పీల్చుకోవడం కూడా కష్టంగా మారుతుందని, అవినీతి రహిత సమాజం కోసం పోరాడుతున్న ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌ను జైలులో పెట్టడమే ఇందుకు నిదర్శనమని వారు హెచ్చరించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కమిటీ పిలుపు మేరకు ‘ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, లౌకికవాదాన్ని రక్షించండి – దేశాన్ని కాపాడండి’ అంశంపై సదస్సు ఆప్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ దేశోద్ధారకభవన్‌లో ఆదివారం జరిగింది. ఆప్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ అధ్యక్షతన జరిగిన సదస్సులో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ ఓబేదుల్లా కోత్వాల్, ప్రముఖ ఆర్థికరంగ విశ్లేషకులు డి.పాపారావు, టిజెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిజ్జన రమేష్ తదితరులు ప్రసంగించారు. ప్రస్తుత లోక్‌సభ ఎన్నికలు ఫాసిస్టు మోడీ ప్రభుత్వానికి, దేశ ప్రజలకు మధ్య జరుగుతున్నాయని, ప్రజలు వాస్తవాలను గ్రహించి దేశాన్ని కాపాడుకోవాలని వక్తలు కోరారు. సభలో ఓబేదుల్లా కోత్వాల్ ప్రసంగిస్తూ దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏళ్లు గడిచినా ప్రస్తుతం ప్రజాస్వామ్యం, లౌకికవాదాన్ని పరిరక్షించాలని నినదిస్తున్నామంటే, దేశంలో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో ప్రజలు అర్థం చేసుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. సిఎం కేజ్రీవాల్‌ను బిజెపి ప్రభుత్వం జైలుకు పంపడం ద్వారా ప్రజా ఉద్యమాలను అణగదొక్కేందుకు ప్రయత్నిస్తున్నదన్నారు. చివరకు దేశ అస్థిత్వాన్నే ప్రమాదంలో పడేసిన బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాజకీయాలకు అతీతంగా పార్టీలు, కమ్యూనిస్టులు, అభ్యుదయవాదులు మరింత ఉధృతమైన పోరాటాలు చేయాల్సిన అవసరముందన్నారు.

డి.పాపారావు ప్రసంగిస్తూ మోడీ ప్రభుత్వం దుష్టనీతిని అవలంభిస్తున్నదని, ఎన్నికల్లో రాజకీయ ప్రత్యర్థులను నిరాయుధులను చేసి వారిపై దాడి చేస్తున్నదన్నారు. అందులో భాగంగానే ఎన్నికల బాండ్లు తీసుకువచ్చారని, బిజెపి కేవలం విరాళాల కోసమే ఎన్నికల బాండ్లు తీసుకురాలేదని, బాండ్ల ద్వారా ఏ రాజకీయ పార్టీకి ఎవరు విరాళాలు ఇస్తున్నారో తెలుసుకుని, వారి ఆర్థిక మూలాలు దెబ్బతీస్తున్నారన్నారు.

నిజ్జన రమేష్ మాట్లాడుతూ దేశంలో కోట్లాది మంది సామాన్యులు ఉపాధి అవకాశాలకు దూరమౌతుంటే బిజెపి ప్రభుత్వం హిందుత్వం పేరుతో విధ్వంసం సృష్టిస్తున్నదని, రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

డాక్టర్ దిడ్డి సుధాకర్ అధ్యక్షోపన్యాసం చేస్తూ ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో కేంద్రంలో పొరపాటున మరోసారి బిజెపి అధికారంలోకి వస్తే వచ్చే ఏడాది అంబేద్కర్ విగ్రహనికి దండ వేసి నివాళులు అర్పించే పరిస్థితి కూడా ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌ను చూస్తే ప్రధాని మోడీకి నిద్ర పట్టడంలేదని, అందుకే ఆయనను జైలుకు పంపారన్నారు. రాజకీయ పార్టీలకు వాటి అభిమానులు విరాళాలు ఇవ్వడం సహజమని, అయితే మోడీ ప్రభుత్వం ఐటి, ఇడిలను ఉపయోగించి వ్యాపారస్తులను బెదిరించి బలవంతంగా వేల కోట్ల రూపాయల విరాళాలు వసూలు చేశారని విమర్శించారు. ఆప్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, డాక్టర్ అన్సారీ, ఎంఎ.మజీద్, మహిళా విభాగం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హేమ జిల్లోజు, నర్సింగ్ యమున గౌడ్, అధికార ప్రతినిధులు ఫణిభూషణ్, జావేద్ షరీఫ్, దివ్యాంగ విభాగం కన్వీనర్ దర్శనం రమేష్, మైనారిటీ కమిటీ కన్వీనర్ అఫ్జల్, డాక్టర్స్ విభాగం కన్వీనర్ డాక్టర్ లాఖ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గానికో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

**ప్రజాపక్షం/మంథని:** పేద విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గానికో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటుకు ఆలోచన చేస్తున్నామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం నిర్వహించే పోటీ పరీక్షల్లో విద్యార్థుల ప్రావీణ్యత పెంచడం కోసం ప్రత్యేకంగా నాలెడ్జ్ సెంటర్‌లు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళి అనుసరించి కొంత ఆలస్యం అవుతుందని, హైదరాబాద్ నుంచి ప్రతి నియోజకవర్గంలో కోచింగ్ సెంటర్‌లకు వీడియోలు, ఆడియోల ద్వారా కోచింగ్ ప్రక్రియను ఏర్పాటు చేయాలనే ఆలోచన చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమా సురేష్ రెడ్డి, ఎంపీపీ కొండ శంకర్, మండల అధ్యక్షుడు ఐలి ప్రసాద్, పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, నాయకులు శశిభూషన్‌కాచే, మంథని సత్యం, మంథని శ్రీనివాస్, నూకల బానయ్య పాల్గొన్నారు.

## కమ్యూనిస్టుల పోరాట ఫలితమే ‘ఉపాధి హామీ’ : సీతారాములు



**ప్రజాపక్షం/చౌటుప్పల్:** కమ్యూనిస్టుల పోరాట ఫలితమే పేద ప్రజలకు ఉపయోగపడే అనేక చట్టాలు వచ్చాయని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని కందల రంగారెడ్డి స్మారక భవనంలో మండల జనరల్ బాడీ సమావేశంలో మాట్లాడుతూ యూపీఏ ప్రభుత్వంలో కమ్యూనిస్టుల ప్రాబల్యం ఉండడంవల్ల మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి గ్రామీణ హామీ పథకం వచ్చిందని తెలిపారు. భువనగిరి సిపిఎం ఎంపీ అభ్యర్థిగా ఎండి జహంగీర్ ఈనెల 19న భువనగిరిలో నామినేషన్ దాఖలు చేయనున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే గ్రామాల్లో ప్రచారంలో ముందున్న పార్టీ శ్రేణులు నామినేషన్ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ళ ఆశయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరి నర్సిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, మండల నాయకులు రాగిరు కిష్టయ్య, చీరిక సంజీవరెడ్డి, తడక మోహన్, ఎంపీటీసీ చెన్నబోయిన వెంకటేశం, బొజ్జ బాలయ్య, పల్లె మధు కృష్ణ, బద్దం అంజయ్య, కొంతం శ్రీనివాస్ రెడ్డి, రత్నం శ్రీకాంత్, చీరిక అలివేలు, బోయ యాదయ్య, కాసం వెంకటేశం, ఆదిమూలం నందీశ్వర్, కొండే శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక

**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి:** అగ్ని ప్రమాదాల నివారణకు ముందు జాగ్రత్తలు అవసరమని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. ఆదివారం అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకుని అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను,గోడ ప్రతులను జిల్లా కలెక్టర్ శశాంక సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల నివారణకు అప్రమత్తతో కూడిన ముందు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. విపత్తులు గోదాములలో, షాపింగ్ మాలలలో, పాఠశాల లలో సినిమా థియేటర్లలో, ఆసుపత్రులలో,తదితర ప్రదేశాలలలో ప్రమాదాలు జరగకుండా యజమానులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు వారం రోజులపాటు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను అగ్నిమాపక శాఖ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక కేంద్రం అధికారులు పూర్ణ చంద్రా రావు,శ్రీనాథ్,పి.నాగేశ్వర రావు,చంద్ర నాయక్, జగన్ బలరాం,పి.రాకేష్ రెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.

## తూకంలో పారదర్శకత పాటించాలి

కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన మెదక్ జిల్లా కలెక్టర్

**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి** : రైతులు అహర్నిశలు కష్టించి పండించిన ధాన్యాన్ని తూకంలో పారదర్శకంగా ఉండాలని గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వానికి రైతులకు మధ్య వారధిలా నిలిచేలా కొనుగోలు కేంద్రం అధికారులు, మండల అగ్రికల్చర్ అధికారులు, మిల్లర్లు సమన్వయంతో వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ మండలం మాచవరం గ్రామంలోని ప్యాక్స్ కొనుగోలు కేంద్రం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధిత అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో 410 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలని, గ్రేడ్ ఏ రకానికి రూ.2203, గ్రేడ్ బీ రకానికి రూ.2183. మద్దతు ధర నిర్ణయించినట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు జరగాలని అన్నారు.కొనుగోలు కేంద్రం లో బుక్స్ నిర్వహణ, తేమ శాతం చూడటం, గన్నిస్ బ్యాగులు, ధాన్యం కేంద్రాల్లో ఉండాలిసిన వసతుల పైన కలెక్టర్ సంబంధిత అధికారులకు పలు సూచనలను చేశారు. అలాగే ధాన్యం తెచ్చే రైతులు పాటించాలిసిన అంశాల పైన అధికారులు వారికి అవగాహన కల్పించాలని దిశానిర్దేశం చేశారు. కనీస మద్దతు ధరకే కొనుగోలు చేయాలని స్పష్టంగా ఆదేశాలు జారీ చేసి, రవాణాలో ఇబ్బందులు కలుగకుండా నిత్యం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం రైతులను వెన్ను తట్టి ప్రోత్సహిస్తు వారు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కోసం అనేక కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపడుతుందని, మిల్లర్లు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆపరేటివ్ అధికారి కరుణ, సంబంధిత అధికారులు రైతులు పాల్గొన్నారు.



## ఆధునిక భారతదేశానికి నిజమైన నిర్మాత అంబేద్కర్

సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఇ.టి. నరసింహ



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ప్రజల అభ్యున్నతి కోసం జీవితాంతం పోరాడిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆధునిక భారతదేశానికి నిజమైన నిర్మాత అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఇ.టి. నరసింహ కొనియాడారు. అంబేద్కర్ ఆలోచనలు, ఆదర్శాలు ఆధునిక భారతదేశాన్ని నిర్మించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 134 జయంతి పురస్కరించుకొని ఆదివారం హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి ఇ.టి. నరసింహ, సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్. ఛాయాదేవి, సహాయ కార్యదర్శులు కమతం యాదగిరి, బి. స్టాలిన్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇ.టి. నరసింహ మాట్లాడుతూ సమానత్వం, ఆర్థిక స్వేచ్ఛ, ప్రాథమిక హక్కులు వంటివి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చేర్చిన రాజ్యాంగాన్ని బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లు ధ్వంసం చేయడయే ఎజెండగా పెటుకున్నాయని విమర్శించారు. బిజెపికి 400 ఎంపి సీట్లు వస్తే భారత రా జ్యాంగాన్ని మారుస్తామని ఆ పార్టీ నేతలే బహిరంగంగా ప్రకటించడం ఇందుకు ప్రత్యేక్ష నిదర్శనమన్నారు. మోడీ ప్రభుత్వం, బిజెపి, ఎస్‌సి, ఎస్‌టి, ఓబిసిల హక్కులను హరిస్తున్నాయని దుయ్యబట్టారు. ఎస్‌సి, ఎస్‌టి, ఓబిసిలు ఏకమై బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ కుట్రలను తిప్పికొట్టాలని ఇ.టి. నరసింహ పిలుపునిచ్చారు. ఎస్. ఛాయాదేవి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా మానవ మనుగడకు సంబంధించిన ప్రాథమిక సూత్రాలను ముందుకు తీసుకొచ్చారని తెలిపారు. అంబేద్కర్, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం గురించి ఆయన దార్శనికత, జీవితకాల స్వప్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు నిర్లేకంటి శ్రీకాంత్, నాయకులు సలీమ్ ఖాన్, మామిడిచెట్ల వెంకటయ్య, ఎన్. బాలకృష్ణ, చెట్టుకింది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### అంబేడ్కర్ ఆశయ సాధనకు ఉద్యమించాలి

కర్రె బిక్షపతి, జ్యోతి

**ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకు ఉద్యమించాలని హన్మకొండ సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి,రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి అన్నారు. భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్దించి దశాబ్దాలు గడిచినా బడుగు,బలహీన వర్గాలకు నిజమైన స్వాతంత్ర్యం రాలేదని,ఈ నేపద్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకు ఉద్యమించాలన్నారు. ఆదివారం అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని హన్మకొండలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, జిల్లా కార్యవర్గ సభ్యురాలు మంద సదాలక్ష్మి, మునిగాల బిక్షపతి, ఎఐటియుసి జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు వేల్పుల సారంగపాణి, జక్కు రాజు గౌడ్, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్, వేల్పు చరణ్, రవి తేజ,శివ పాల్గొన్నారు.

### రాజ్యాంగంపై జరుగుతున్న దాడులను తిప్పికొట్టాలి : నెల్లికంటి సత్యం



**ప్రజాపక్షం /నల్లగొండ ప్రతినిధి :** కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అంబేద్కర్‌కు జయంతి ఉత్సవాలు నిర్వహిస్తూనే మరొకపక్క రాజ్యాంగంలో ఉన్న హక్కులని హరిస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. 133వ అంబేద్కర్ జయంతి సందర్భంగా సిపిఐ జిల్లా కార్యాలయంలో, జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర సిపిఐ సీనియర్ నాయకుడు మల్లెపల్లి ఆదిరెడ్డితో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి శ్రావణ్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొలుగూరి నరసింహ, మత్స్య కార్మిక సంఘ నాయకుడు దీటి నర్సయ్య, లెనిన్, ముత్యాలు, మదార్, సుజాత పాల్గొన్నారు.

### దేశ ప్రజల సంక్షేమం కోసం వెలుగు చూపిన మహానేత : గోదా

**ప్రజాపక్షం/భువనగిరి :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో చిత్రపటానికి సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోదా శ్రీరాములు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతనే కాకుండా ప్రధానంగా దేశ ప్రజల సంక్షేమం కోసం వెలుగు చూపినటువంటి మహానేత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కాశపాక దయాకర్, ఎర్రోళ్ల లింగస్వామి, సిపిఐ భువనగిరి పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, దళిత హక్కుల పోరాట సమితి భువనగిరి మండల కన్వీనర్ కోట శంకర్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** బడుగు బలహీన వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు సమానమైన అవకాశాలు, హక్కులు కల్పిస్తూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రమాదంలో నెట్టడానికి ప్రయత్నిస్తుందని, ఈ తరుణంలో భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ఉద్యమించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కొయ్యడ సృజన్ కుమార్ పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతి సంధర్భంగా సిపిఐ ఆద్వర్యంలో బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్, బ్రాహ్మండ్లపల్లి యుగేందర్, బూడిద సదాశివ, నాయకులు చెంచల మురళి, హేమంత్, నల్లగొండ శ్రీనివాస్, కనకం నరేష్, రామూర్తి తదితరులున్నారు.








## రాజ్యాంగమే దళితులకు రక్షణ కవచం

**ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి :** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే దళితులకు రక్షణ కవచం అని డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్‌కుమార్ అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా హన్మకొండలోని పబ్లిక్ గార్డెన్ నుండి అంబేద్కర్ జంక్షన్ వరకు దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కమిటి ఆద్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసినివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్ మాట్లాడుతూదేశంలో బడా కార్పోరేట్ కంపెనీల కోసమే పని చేస్తున్న బీజేపి ప్రభుత్వం హిందూత్వ రాష్ట్ర సాధనకు రాజ్యాంగం అడ్డుగా ఉందని ఆ కంపెనీలు చెప్పడం వల్లే రాజ్యాంగాన్ని మార్చేందుకు ఆర్‌ఎస్‌ఎస్ కనుసన్నల్లో రాజ్యాంగ మార్పుకు సిద్దపడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్ష, కార్య దర్శులు నిమ్మల మనోహర్, రొంటాల దేవా, దోమ కొమురయ్య, కంచర్ల వనజ,పద్మ, శారద, కవిత, లక్ష్మమ్మ, సరిత, రాణి, కమల, మౌనిక తదితరులు పాల్గొన్నారు. హన్మకొండ జిల్లా హసన్‌పర్తి మండలం వంగపహాడ్ గ్రామంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కమిటి ఆద్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

## వన దుర్గమ్మ సేవలో భక్తుల సందడి

**ప్రజాపక్షం/పాపన్నపేట** : వన దుర్గమ్మ మమ్మల్ని దీవించమ్మ అంటూ భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఎండ సైతం లెక్కచేయకుండా భారీ సంఖ్యలో అమ్మవారి క్షేత్రానికి భక్తులు తరలి వచ్చారు. పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గామాత సన్నిధి భక్తులతో నిండిపోయింది. ఆదివారం సెలవు దినం కావడంతో జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగు జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వనదుర్గమ్మ దర్శనానికి తరలిరావడంతో ఆలయ పరిసరాలలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ సత్రాలన్నీ భక్తులతో నిండిపోయాయి. భక్తులు ముందుగా చెక్ డ్యాం, అమ్మవారి ప్రధాన ఆలయం ముందున్న మంజీరా నదీ పాయలో పుణ్యస్నానాలు ఆచరించి, వనదుర్గాదేవి దర్శనానికి బారులు తీరారు. పలువురు భక్తులు అమ్మవారికి డప్పు చప్పుళ్ల, మేళ తాళాలతో బోనాలు, ఒడిబియ్యం సమర్పించారు. ఆలయ అర్చకులు శంకర శర్మ పార్థివ శర్మ, మురళీ శర్మ, పార్థీవ శర్మలు పూజలు చేపట్టి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## నల్లగొండ జిల్లాలో ధాన్యం సేకరణ వేగవంతం

కలెక్టర్ హరిచందన



**ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశం నెరవేరేలా యాసంగి ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా జిల్లా యంత్రాంగం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నారని జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన అన్నారు. నల్లగొండ జిల్లాలో దాన్యం సేకరణ వేగవంతంగా జరుగుతుందని, రైతులు పండించిన దాన్యాన్ని కొనుగోలు చేసేందుకుగాను ఈ యాసంగిలో జిల్లాలో 370 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. లక్ష్యంగా నిర్దేశించగా, 370 కి 370 కేంద్రాలను ప్రారంభించారు. ఈ కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 171 కోట్ల రూపాయల విలువ చేసే 77,783 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, శనివారం నాటికి 12 కోట్ల 66 లక్షల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ పౌరసరఫరాల శాఖ అధికారులతో పాటు, మార్కెటింగ్, సహకార, డిఆర్డిఏ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. ధాన్యం కొనుగోలును వేగవంతం చేసేందుకు ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేయడంతో పాటు, రెవెన్యూ అదనపు కలెక్టర్, తహసిల్దారులు సైతం కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలిన్లు, తూకం, తేమ కొలిచే యంత్రాలు, ధాన్యాన్ని తూర్పారబట్టేయంత్రాలు, నీడ ,తాగునీరు వంటి సౌకర్యాలను కల్పించింది. గన్ని బ్యాగులకు ఎలాంటి కొరత లేకుండా జిల్లా వ్యాప్తంగా కోటి రెండు లక్షల గన్ని బ్యాగులను సిద్ధం చేసిందన్నారు. ఇందులో 34 లక్షల గన్ని బ్యాగులను కొనుగోలు కేంద్రాలకు పంపించడం జరిగింది. తహసిల్దారులు, డిప్యూటీ తాసిల్దారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించడమే కాకుండా వారి పరిధిలో ఉన్న రైస్ మిల్లులను సైతం సందర్శించి అక్కడ ధాన్యం దించుకునేందుకు సరైన సదుపాయాలు ఉన్నది లేనిది పరిశీలించే విధంగా ,హమాలీలు ,వాహనాలు అన్నిటిని ఎప్పటికప్పుడు సమీక్షించి తనకు నివేదికలు పంపించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ధాన్యం కొనుగోలులో రైస్ మిల్లర్లు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే దించుకోవడంతోపాటు, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన సీఎంఆర్ ను సైతం సకాలంలో చెల్లించాలని మిల్లర్లతో సమీక్షించడం జరిగింది. దీంతోపాటు, ధాన్యం కొనుగోలులో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రత్యేకించి జిల్లా స్థాయిలో 24 గంటలు పని చేసే విధంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి అందులో 9963407064 నంబర్ ను ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలను చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ధాన్యానికి ప్రకటించిన కనీస మద్దతు ధర 2203, అదేవిధంగా సాధారణ రకానికి 2183 రూపాయలు పొందేలా అవగాహన కల్పించి ధాన్యాన్ని శుభ్రపరిచి కొనుగోలు కేంద్రాలకు తెచ్చేలా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. కొనుగోలు కేంద్రాలలో సీరియల్ ఆర్డర్‌లో ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీంతో పాటు ఏ 2 రిజిస్టర్ను ,ఇతర రిజిస్టర్ల నిర్వహణను పౌరసరఫరాల అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తున్నారు. ఆర్డీవోలను సైతం వారి పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసి ధాన్యం సేకరణ సక్రమంగా జరిగే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలను జారీ చేశారు.

## గుజరాత్‌లో అత్యల్పం

(మొదటి పేజీ తరువాయి)

అత్యల్ప వేతనాలు లభిస్తున్నాయి. కేరళలో ఇందుకు పూర్తి భిన్నమైన పరిస్థితి కనిపిస్తున్నది. వామపక్ష ప్రభుత్వాలు అధికారంలో ఉండడం వల్ల ఈ రాష్ట్రంలో కార్మికుల, వ్యవసాయ కూలీల వేతనాలు దేశంలోనే అత్యధికంగా ఉన్నాయి. చాలా రాష్ట్రాల నుంచి కూలీలు పని కోసం కేరళకు వెళుతుంటారు. వలసకార్మికులను అక్కడి ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం అతిథి కార్మికులుగా గౌరవిస్తూ... వారికి కొన్ని ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టింది. కేరళలో వ్యవసాయ కూలీల రోజువారీ వేతనం రూ.764.30 కాగా, మధ్యప్రదేశ్‌లో రూ.229.20 రూపాయలు, గుజరాత్‌లో రూ.241.90 మా త్రమే. ఇది జాతీయ సగటు కన్నా తక్కువ. ఈ కష్టజీవులు సృష్టించే సంపదకు, వారికి లభించే వేతనానికి మధ్య చాలా వ్యత్యాసం ఉంది గుజరాత్‌లో పారిశ్రామిక రంగ కార్మిల పరిస్థితి కూడా దయనీయమే. వీరికి కనీస వేతనాలు కూడా అమలు కావడం లేదు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో పారిశ్రామికవేత్తలకు, పెట్టుబడిదారులకు అధిక రాయితీలు ఇస్తున్న బిజెపి సర్కా రు...కార్మికుల హక్కులను బాహాటంగా కాలరాస్తోంది. 2011 జనాభా లెక్కల ప్రకారం గుజరాత్‌లో 68.39 లక్షల మంది భూమి లేని వ్యవసాయ కార్మికులు ఉన్నారు. ఈ 15 ఏళ్ల కాలం లో వ్యవసాయ కార్మికుల సంఖ్య మరింత పెరిగింది. వీరు కాక అయిదు లక్షల మంది వలసకార్మికులు, 15 లక్షల మంది నిర్మా ణ కార్మికులు, వ్యవసాయేతర పనులు చేసే కూలీలు ఉన్నారు. వీరిలో చాలామందికి కనీస వేతనం లభించడం లేదు. గుజరాత్ మోడల్‌ను దేశమంతటికీ విస్తరిస్తామని చెబుతున్న బిజెపి నేతలు కార్మికులు, వ్యవసాయకూలీలు ఎదుర్కొంటున్న ఈ దయనీయ స్థితి గురించి ఎందుకు మాట్లాడరని రైతు నాయకులు ప్రశ్నించారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at H.No 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda Main Road, Nagole, Hyderabad - 500 068 RNI APTEL /1998/04664 **Editor : Makkena Subbarao,** Editorial : 040-29884450/51, E-mail : editorprajapaksham@gmail.com

## రాజ్యాంగం స్ఫూర్తితో దేశాభ్యున్నతికి పాటుపడాలి



**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి:** భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం స్ఫూర్తితో దేశాభ్యున్న తికి పాటుపడాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. ఆది వారం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ శశాంక అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఇఒ కృష్ణ రెడ్డి, జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ అధికారి ప్రవీణ్ రెడ్డి, కలెక్టరేట్ ఎఒ ప్రమీల రాణి,సోషల్ వెల్ఫేర్ సిబ్బంది పాల్గొన్నారు.

## చర్చకు ఎవరు వచ్చినా సిద్ధమే

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కాంగ్రెస్ హయాంలో ఉన్న పరిస్థితి, నరేంద్ర మోడీ ప్రధాని అయ్యాక జరిగిన అభివృద్ధి విషయంలో మల్లిఖార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ ఎవరు చర్చకు వచ్చినా సిద్ధమని బిజెపి రాష్ట్ర అధ్య క్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. హైదరాబాద్ నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాల యంలో మీడియాతో కిషన్ రెడ్డి మాట్లాడుతూ 2047 నాటికి వికసిత భారత్ థీమ్‌తో ప్రధాని నరేంద్ర మోడీ, బిజెపి జాతీయ అధ్యక్షులు జె.పి.నడ్డా, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, మేనిఫెస్టో కమిటీ ఛైర్మన్, రాజ్‌నాథ్ సింగ్ కలిసి బిజెపి 'సంకల్ప పత్ర' (మేనిఫెస్టో)ను విడుదల చేశారని తెలిపారు. ఇచ్చిన గ్యారం టీని అమలు చేసే సంకల్పం తీసుకుని సంకల్ప్ పత్రను విడుదల చేశామన్నారు. అయోధ్యలో రామమం దిరం నిర్మాణం చేస్తామని చెప్పిన హామీ ప్రకారం సంకల్పాన్ని అమలు చేసింది నరేంద్ర మోడీ ప్రభుత్వ మని తెలిపారు.



## కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి

### ఎంఎల్‌ఎ వీర్లపల్లి శంకర్

**ప్రజాపక్షం/కేశంపేట:** కాంగ్రెస్‌తోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సాధ్యమ వుతుందని షాద్‌నగర్ ఎంఎల్‌ఏ వీర్లపల్లి శంకర్ అన్నారు. కేశంపేట పరిధి లోని నాగుర్లగడ్డతండాకు చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎంఎల్‌ఏ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎంఎ ల్‌ఏ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ప్రత్యేక రాష్ట్ర కళను సాకారం చేసిన కాంగ్రెస్‌కు రాష్ట్ర అభివృద్ధి ఒక విజన్ ఉందని, సీఎం రేవంత్‌రెడ్డి నాయక త్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి చూపి స్తుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలు చేయడంతో ప్రజలకు ప్రభుత్వంపై పూర్తిస్థాయిలో నమ్మకం ఏర్పడింద న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకంతోనే ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని అన్నారు. బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ చేరిన వారిలో రాజునాయక్, తావుర్యానాయక్, శంకర్‌నాయక్, రవినాయక్, లక్ష్మణ్‌నాయక్, పాండునాయక్, భాస్కర్‌నాయక్, నవీన్‌నాయక్, సంతోష్ నాయక్, దేవేందర్‌నాయక్, రమేష్‌నాయక్, శ్రీకాంత్‌నాయక్, సీత్యానా యర్, హనుమంత్‌నాయక్, ఎస్.రాజునాయక్, కృష్ణనాయక్‌లతో పాటు మరికొందరు పాల్గొన్నారు.

## మహనీయుడు అంబేద్కర్



**ప్రజాపక్షం/రంగారెడ్డి:** జాతిని జాగృతం చేసి, దేశాన్ని సమున్నత స్థాయిలో నిలపాలని కాంక్షించిన మహనీయుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని చేవెళ్ల ఎంపి, కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి అన్నారు.ఆదివారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని చేవెళ్లల్లో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎంపి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఎంతో గొప్ప ఆశ యంతో సమున్నత స్థాయిలో భారత దేశాన్ని నిలిపేందుకు వీలుగా ఆయన అతున్నత స్థాయిలో మేధోమధనం చేసి మన రాజ్యాంగాన్ని రూ పొందించడం గర్వనియమన్నారు. చేవెళ్ల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముడిమాల ప్రభాకర్, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

## బిజెపి, బిఆర్ఎస్ నుండి చేరికలు



**ప్రజాపక్షం/ రంగారెడ్డి ప్రతినిధి :** గుర్రంగూడా అరవింద్ నగర్ కాలనీకి చెందిన బిజెపి బిఆర్ఎస్ నాయకులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసింహారెడ్డి సమక్షంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీనరసమ్మ,వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆయా పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం నమ్ముకుని బిజెపి, బిఆర్ఎస్ నుండి చేరిన నాయకులకు పార్టీలో సముచిత స్థానం కల్పించడం జరుగుతుందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపు నిచ్చా రు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయ్, లలిత, రాధా,సునీత ఝాన్సీ,పద్మ,యాదమ్మ, రామదేవి,బాలమణి, మల్లేశ్వరి, సైదాబియన్, సరూప,విరమణి శిల్పా, గీత,అలివేలు,పూర్ణిమ, సారిక, లావణ్య,శిరీష, తదితరులు పాల్గొన్నారు.

## దళితుల జీవితాల అభివృద్ధికి కృషి...



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తన జీవితమంతా దళితుల జీవితాల అభివృద్ధికి కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త డా. బి.ఆర్.అంబెద్కర్ అని తెలంగాణ రాష్ట్ర దళిత హక్కుల పోరాట సమితి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల రాజ్ కుమార్ తెలిపారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134 జయంతి పురస్కరించుకొని ఆదివారం పురాణపుల్ శివ నగర్ మైదానంలో ఉన్న ఆయన విగ్రహానికి ఆరుట్ల రాజ్ కుమార్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకునేందుకు దేశంలోని అణగారిన ప్రజలందరూ ఏకమై ఉద్యమించాలని ఆరుట్ల రాజ్ కుమార్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘసేవకులు బి. రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి కోటపై ఎర్రజెండా ఎగరాలి



**ప్రజాపక్షం/తుర్కయంజాల్:** ప్రజా పోరాటాలకు కేంద్ర బిందువైన భువనగిరి కోటపై ఎర్రజెండా ఎగరాలని, పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కమ్యూనిస్టుల త్యాగాలను, పోరాటాలను పార్టీ వారసత్వాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సిపిఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం తుర్కయంజాల్ మున్సిపాలిటి పరిధి రొక్కం సత్తిరెడ్డి కళ్యాణ మండపంలో అబ్దుల్లాపూర్ మెట్టు, తుర్కయంజాల్ కమిటిల పరిధిలో ఉన్న పార్టీ సభ్యులు, సానుభూతిపరుల విస్తృత స్థాయి సమావేశం పార్టీ జిల్లా కమిటి సభ్యులు డి.కిషన్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ నియోజ కవర్గం అభ్యర్థి ఎండి జహంగీర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర చేస్తున్న బిజెపిని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలన్నారు. సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పగడాల యాదయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ఎన్నికల ఎజెండాగా మారుస్తున్నారు తప్ప చిత్తశుద్ధితో అమలు చేయాలని ఏ ప్రభుత్వం ఇప్పటివరకు ఆలోచించలే దన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్ సిపిఎం రంగారెడ్డి జిల్లా కమిటి సభ్యులు ఈ నర్సింహా , కెవిపిఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం జె ప్రకాష్ కారత్ , తుర్కయం జాల్ అబ్దుల్లాపూర్మెట్ నాయకులు ఎం సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఏడాదిలో సగం చోరీలు వేసవిలోనే



**హైదరాబాద్ :** వేసవి వచ్చిందంటే ఎక్కువ మంది వేరే ఊరు వెళ్లేందుకు మక్కువ చూపుతారు. ఇదే అదునుగా చూసుకోని చోరులు రెచ్చిపోతు న్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దొంగత నాలు ఎక్కువనే చెప్పాలి. ముఖ్యంగా రాత్రిపూట దుండగులు సొత్తు క్షణాల్లో మాయం చేస్తు న్నారు. 2022లో మొత్తం 474 దొంగతనాలు చోటు చేసుకున్నాయి. వీటిల్లో ఒక్క వేసవి (మార్చి, ఏప్రిల్, మే)లోనే 255 (54శాతం) ఘటనలు చోటుచేసుకోవడం గమనార్హం. అందునా రాత్రిపూట జరిగిన చోరీలు 127. 2023లోనూ ఇదే రిపీట్ అయింది. ఒక్క వేసవి సీజన్‌లో ఏకంగా 148 (39 శాతం) దొంగత నాలు జరగగా, వాటిల్లో 137 రాత్రిపూట చోటు చేసుకున్నవి. పగలంతా రెక్కీ రాత్రయితే చోరీ షరామామూలైంది. ముఖ్యంగా తాళం వేసి ఉన్న నివాసాలే దుండగుల లక్ష్యాలుగా మారుతు న్నాయి. పగలు, రాత్రీ అనే తేడా లేకుండా పోలీసు పెట్రోలింగ్ కొనసాగుతోందని పోలీస్ శాఖ అధికారులు చెబుతున్నారు. కానీ, కొంత మంది చేసే చిన్నచిన్న తప్పిదాలే దొంగలకు అవ కాశాలుగా మారుతున్నాయన్నది నమ్మలేని నిజం. ఎవరైనా ఊరెళ్తే పొరుగువారిని అప్ర మత్తం చేయటం, స్థానిక పోలీసులకు సమా చారం ఇవ్వడం మరిచిపోతున్నారు. ముఖ్యంగా ఇంట్లో నగదు, నగలు దాచిపెడుతున్నారు. సొత్తు రికవరీ శాతం తగ్గుతున్న తరుణంలో, ఈ వేస విలో ముందస్తు జాగ్రత్తలే శ్రీరామరక్ష. చోరీల విషయంలో ప్రజలు స్వీయ జాగ్రత్తలు పాటించా లని పోలీసులు సూచిస్తున్నారు. శాఖాపరంగా పెట్రోలింగ్, గస్తీని పెంచుతున్నామని పేర్కొ న్నారు. ఎవరైనా కొద్దిరోజులు ఊరెళ్లాల్సి వస్తే సమీప బంధువు, లేదా కుటుంబంలో ఎవరో ఒక సభ్యుడిని ఇంట్లో ఉంచడం మేలని సూచించారు. తప్పనిసరిగా వెళ్లాల్సి వస్తే విలువైన ఆభరణాలు, ఎక్కువ మొత్తంలో నగదును ఇంట్లో ఉంచవద్ద న్నారు. తలుపులకు మామూలైనవి కాకుండా పూర్తి భద్రతతో కూడిన తాళాలు వినియోగించా లని వివరించారు. ఎవరైనా వేరు ఊరు వెళ్తే స్థానిక పోలీస్ స్టేషన్‌లో చిరునామా, వివరాలు తెలిపితే ఆ ప్రాంతంలో పెట్రోలింగ్ విస్తృతం చేస్తామని హామీ ఇచ్చారు. బీరువాలో సొత్తు ఉంచి తాళాలను పోపు డబ్బాలు, దిండ్లు, సామ గ్రి కింద, ఆరుబయట ఎక్కడో ఒకచోట దాచిపెట్టే పద్ధతులు మార్చుకోవాలన్నారు. ఎవరైనా అను మానాస్పదంగా కనిపిస్తే చుట్టుపక్కల వారు వెంటనే '100'కి కాల్ చేసి సమాచారం ఇవ్వా లని చెప్పారు. ప్రధాన కాలనీల్లో స్థానికులంతా కలిసి సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవటం మంచిదని హితువు పలికారు.



## కాంగ్రెస్‌లోకి వచ్చే వారిని వద్దనొద్దు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** నిర్ధేశించుకున్న లక్ష్యం మేరకు లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించేలా పకడ్బందీ వ్యూహంతో ముందకు సాగాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. శంషాబాద్‌లోని నోవాటెల్ హోటల్‌లో కాంగ్రెస్ పార్టీ నేతల కీలక భేటీ ఆదివారం జరిగింది.ఈ సమావేశంలో టిపిసిసి అధ్యక్షుడు, ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగో పాల్,రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, సీతక్క, కొండా సురేఖతో పాటు లోక్‌సభ అభ్య ర్థులు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, ఎంఎల్‌ఎలు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తాజా రాజకీయ పరిణామాలు, ఎన్నికల,ప్రచార వ్యూహాలు, నాయకుల మధ్య సమన్వయంలోపం, ఆరు గ్యారంటీల అమలు తదితర ముఖ్యమైన అంశాలపై వారు చర్చించారు.

# అంటరానితనంపై అలుపెరుగని పోరాటం



అంబేద్కర్‌కు సిఎం రేవంత్ సహా ప్రముఖుల నివాళులు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాజ్యాంగ నిర్మాత, అంట రానితనంపై అలుపెరుగని సమరం చేసిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం ఘనంగా జరిగాయి. అంబేద్కర్ సేవలను స్మరిస్తూ ఆయన విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా మంత్రులు, ఎంపి, ఎంఎల్‌ఎలు, ప్రజాప్రతిని ధులు, ప్రజాసంఘాలు, దళిత సంఘాల నేతలు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ట్యాంక్ బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంఎ ల్‌ఏ దానం నాగేందర్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. సిపిఐ శాసనసభ పక్ష నేత కూనం నేని సాంబశివ రావు, తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్, ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్య క్షుడు మంద కృష్ణ మాదిగ తదితరులు అంబేద్కర్‌కు నివా ళులు అర్పించారు. అంబేద్కర్ దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

### సమసమాజ స్థాపనకు చేసిన కృషి



అంబేద్కర్ సమసమాజ స్థాపనకు చేసిన కృషి మరువలేని దని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే అన్నారు. అణగారిన వర్గాలకు రిజర్వేషన్లను కల్పించి సమసమాజ స్థాపనకు కృషి చేశారని కొనియాడారు. తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ హాల్‌లో అంబే ద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆదివారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్ ఏ.నరసింహారెడ్డి, హెచ్‌సీ ఏఏ అధ్యక్షుడు అయ్యాడపు రవీందర్‌రెడ్డి, ఏఎస్‌జీ నర సింహ శర్మ, డీఎస్‌జీ గాడి ప్రవీణ్‌కుమార్, పీపీ నాగేశ్వ ర్‌రావు, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యుడు విష్ణువర్ధ న్‌రెడ్డి, రాష్ట్ర బార్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు సునీల్‌గౌడ మాజీ ఏజీ బీఎస్ ప్రసాద్, హెచ్‌సీఏఏ ఉపాధ్యక్షురాలు దీప్తి, కార్యదర్శులు శాంతిభూషణ్‌రావు పాల్గొన్నారు.



**జలమండలిలో...** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దేశానికి అనేక సేవలు అందించారని జలమండలి ఎం.డి. సుద ర్శన్ రెడ్డి అన్నారు. ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన జ్యోతి ప్రజ్వలన చేసిన కార్యక్రమాన్ని ప్రారం భించారు. అనంతరం సీనియర్ నాయకుడు రామ స్వామి, లక్ష్మి నారాయణలను ఎం.డి శాలువతో సన్మా నించారు. అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సమన్వ యకర్త, సిజిఎం పద్మజ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్ర మంలో ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబు, రెవెన్యూ డైరెక్టర్ వి.ఎల్. ప్రవీణ్ కుమార్, ఆపరేషన్స్2 డైరెక్టర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

**జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో..** జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో డాక్టర్ బి.అర్. అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వ హించారు. ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి



ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ (ఎస్టేట్స్) కె.శ్రీవాస్తవ, (అడ్మిన్), నళిని పద్మావతి, (లీగల్) కె.సత్యనారాయణ, (స్పోర్ట్స్) యాదగిరి రావు, చీఫ్ ఎంటమలాజిస్ట్ డాక్టర్ రాంబాబు, లేబర్ పర్సనల్ ఆఫీసర్ వెంకట భాస్కర్ రెడ్డి తదితరులు అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

దోమల్‌గూడ నగర పార్టీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకల్లో టిడిపి సికింద్రా బాద్ లోక్‌సభ నియోజకవర్గం అధ్యక్షుడు పి.సాయి బాబా పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నల్లెల్ల కిషోర్, బాలరాజ్ గౌడ్, రామ్ నారా యణ్ యాదవ్, పరుశురామ్, ఎస్.ప్రకాష్ పాల్గొన్నారు.



# బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్



**ప్రజాపక్షం/హయత్‌నగర్:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బి ఆర్.అంబేద్కర్ 133 వ జయంతి పురస్కరించుకొని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సింగిరెడ్డి మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో హయత్ నగర్ లో విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ అధ్యక్షు లు మరాఠీ భిక్షపతి,తెలుగు యువత నియోజక వర్గ అధ్యక్షులు కాటేపాక ప్రవీణ్,కుమార్ యాదవ్,సామ జాన్ రెడ్డి, సుధాకర్ గౌడ్,రమేష్ గౌడ్ వినోద్ నాయక్, గౌరవ్,విక్కీ పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/రంగారెడ్డి :** మధురనగర్ కాలనీ,వెల్ఫేర్స్ ,సీనియర్ సిటిజన్స్ అసోసియే షన్( నాగోల్ డివిజన్) ఆఫీస్ బెరర్స్, సభ్యులు భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డా బి ఆర్ అంబేద్కర్ 134వ జయంతి పురస్కరించుకొని స్థానిక కమ్యూనిటీ హాల్‌లో చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.





**ప్రజాపక్షం/యాచారం:** అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఇబ్ర హింపట్నం శాసన సభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. అదివారం యాచారం మండల పరిధి లోని గున్‌గల్, యాచారం గ్రామాల్లో జరిగిన అంబేద్కరు జయంతి ఉత్సవాల్లో అయన పాల్గొని మాట్లాడారు. అట్టడుగు వర్గాల అభ్యు న్నతి కోసం డాక్టర్ బిఆర్ అంబేద్కరు ఎంత గానో కృషి చేశారని అన్నారు. ఈకార్యక్ర మంలో అదిభట్ల మన్సిపల్ చైర్మన్ మర్రి నిరంజ న్‌రెడ్డి, మాజి ఎంపిపి రాచర్ల వేంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మస్కు నర్సింహ్మా పాల్గొన్నారు.

**యాచారం మండల పరిధిలో..** మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో డాక్టర్





బిఅర్ అంబేద్కరు జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. అయా గ్రామాల్లోని అంబేద్కరు విగ్ర హాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈకార్యక్రమంలో మేడిపల్లి మాజి సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి మొరుగు శివ లీలా రమేశ్, ఏవిజి పౌండేషన్ చైర్మేన్ అడాల వర లక్ష్మి గణేశ్, మండల సహకారసంఘం డెరెక్టర్ మక్కపల్లి స్వరూప శ్రీనివాస్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/వనస్థలిపురం:** భారత రాజ్యాంగ నిర్మాత, బారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఆదివారం బిఎన్ రెడ్డి నగర్ సాహెబ్ నగర్‌లో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొని అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళిఅర్పించారు. అనంతరం అన్న దానం నిర్వహించారు. విష్ణువర్ధన్‌రావు, సందీప్ రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, శరత్ కుమా ర్, జైపాల్‌రెడ్డి, దుర్గాప్రసాద్, అంబేద్కర్ యువజన సంఘం కమిటీ అధ్యక్షులు జగన్మోహన్ పాల్గొన్నారు.

ఎల్‌బి నగర్‌లో ఎస్‌టియు అసోసియేట్ ప్రెసి డెంట్ వై. కరుణాకర్‌రెడ్డి విగ్రహానికి పూలమా లలు వేసి ఘన నివాళిలర్పించారు.

**హస్తినాపురంలో..** సుభాస్ చంద్రబోస్ కాలనీలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అంబేద్కర్‌కు నివాళులు అర్పించారు.



**ప్రజాపక్షం/అబ్దులాపుర్‌మెట్:** అణగారిన వర్గా లకు రాజ్యాంగంలో హక్కులు కల్పించడంతోనే దేశంలో అందరూ ప్రశాంతంగా జీవించగలుగుతున్నారని సిపిఐ రాష్ట్ర నాయ కులు ముత్యాల యాదిరెడ్డి అన్నారు.పెద్ద అంబర్ పేట్ మున్సిపాల్టీ కూంట్లూర్ రావినారాయణరెడ్డి నగర్‌లో 12వ వార్డు సిపిఐ పార్టీ కార్యలయంలో 133వ జవంతి వేడుకలు ఘనంగా నిర్వాహించి నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్,వేణుగోపాల్ చారి,నర్సింహ్మా, ప్రసాద్,కేతరాజు నర్సింహ్మా,నారాయణ,మహేం దర్,యాదగిరి,వెంకన్న,క్రాంతి,గణేష్,శేఖర్ తది తరులు పాల్గొన్నారు.

పసుమములో ...... పెద్ద అంబర్‌పేట్ మున్సిపాల్టి లోని పసుమముల గ్రామంలో అంబేద్కర్ సంఘం అధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా అంబేద్కర్ విగ్రం పూవుల మాల వేసి నివాళులు అర్పించారు.



**ప్రజాపక్షం/కేశంపేట:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చేందుకు నేటి యువత ముందుకు నడవా లని కేశంపేట జడ్పిటిసి తాండ్ర విశాలశ్రావణ్ రెడ్డి సూచించారు. కేశంపేట మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యెన్నం శ్రీధ ర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు శ్రావణ్‌రెడ్డి, సురేష్ రెడ్డి, అనసూయమ్మ, రూప్లానాయక్, పర్వతాలు, అన్నగళ్ల రమేష్, భీమయ్య పాల్గొన్నారు.



## జర్నలిస్టు రవీందర్ సేవలు మరువలేనివి

### ఐజెయు జాతీయ కౌన్సిల్ సభ్యులు ఉప్పు సత్యనారాయణ

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** సీనియర్ జర్నలిస్టు దివంగత బైరిశెట్టి రవీందర్ రావు సేవలు మరువలేనివని ఐజెయు నేషనల్ కౌన్సిల్ మెంబర్ ఉప్పు సత్య నారాయణ అన్నారు. రవీందర్ మరణించడం బాధాకరం అన్నారు. ఇదిలా ఉండగా రవీందర్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆకస్మిక మృతి చెందిన విషయం విధితమే. రవీందర్ సంతాప సభ కార్యక్రమాన్ని అంబర్ పేటలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉప్పు సత్యనారాయణ రవీందర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనం తరం సంతాప సభలో ఆయన మాట్లాడుతూ నిగర్వి, ప్రజల మనిషి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఆయన మృతి తీరని లోటని అన్నారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి, వార్తల ప్రచు రణలో నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ జర్నలిజానికే వన్నెతెచ్చిన ఆయన సేవ లు చిరకాలంగా గుర్తు ఉంటాయన్నారు. మీడియా అకాడమీ దృష్టికి తీసుకు వెళ్లి తగు సహకారాలు అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రవీం దర్ కుటుంబ సభ్యులు మహేందర్ రావు, శశిధర్ రావు, భాస్కర్, శ్రీనివాస్, నగేష్, విశ్రాంత ఏఎస్‌పి రామకృష్ణయ్య, ఈశ్వర్, బంధుమిత్రులు, శ్రేయోభి లాషులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ఖాకీ ఉద్యోగాల పేరుతో రూ.11 లక్షలు కుచ్చుటోపీ

### నకిలీ పోలీస్ అరెస్టు

**హైదరాబాద్ :** గవర్నమెంట్ ఉద్యోగాలకు మధ్యవర్తులను ఆశ్రయించవద్దని, పైరవీలకు పాల్పడుతూ మోసపోవద్దని రాష్ట్ర ప్రభుత్వం ఎంతగా ప్రచారం కల్పించినా, క్షేత్రస్థాయిలో ఉపయోగం లేకుండాపోతోంది. కొందరు వ్యక్తు లు, మధ్యవర్తుల మాయమాటలను నమ్మి, ప్రభుత్వ ఉద్యోగాన్ని పొందవచ్చు ననే ఆశతో, పెద్ద మొత్తంలో డబ్బు సమర్పించుకుంటూ మోసపోతున్నారు. తాజాగా పోలీసు ఉద్యోగాలను ఇప్పిస్తానంటూ, డబ్బులు తీసుకుని మోసం చేస్తున్న నకిలీ పోలీస్‌ను అరెస్టు చేశారు. తాను ఎస్ఐనని, పోలీస్ ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ డబ్బులు వసూలు చేస్తున్న నకిలీ పోలీసును ఈస్ట్‌జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులతో కలిసి మాసబ్‌ట్యాంక్ పోలీసులు అరెస్ట్ చేశారు. బంజా రాహిల్స్‌కు చెందిన గౌరీ శంకర్ అనే వ్యక్తి నుంచి రూ.2 లక్షలు వసూలు చేసి మోసం చేయడంతో, బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. నిందుతుడిని సోమ్లా నాయక్‌గా పోలీసులు గుర్తించారు. నిందితుడిని అరెస్ట్ చేసి విచారిం చిన పోలీసులు, గతంలో సోమ్లానాయక్ ఆర్మీలో జీడీ కానిస్టేబుల్‌తో పాటు అస్సాం రైఫిల్స్‌లో కానిస్టేబుల్‌గా ఎంపికయనట్లుగా పేర్కొన్నారు. అనారో గ్యంతో డ్యూటీని వదిలిపెట్టి, మధ్యలోనే వచ్చినట్లు గుర్తించారు. తర్వాత క్యాబ్ డ్రైవర్‌గా పని చేస్తున్నట్లు తెలిపారు. సోమ్లా నాయక్‌కు పోలీస్ వృత్తిపై బాగా ఇష్టం ఉండటంతో, పలు కార్యక్రమాలకు కూడా పోలీస్ యూనిఫాం లో వెళ్లినట్లు గుర్తించారు. తర్వాత తమ ప్రాంతం తో పాటు పలు చోట్ల పోలీ సు ఉద్యోగాల కోసం చూస్తున్న యువతను టార్గెట్ చేసుకున్నట్లు తెలిపారు. వారికి పోలీసు ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ, డబ్బులు లాగేవారని తెలిపారు. ఇప్పటి వరకు అలా నమ్మించి రూ.11 లక్షలు మోసం చేసినట్లు వెల్లడిం చారు. నిందితుడు సోమ్లా నాయక్ నుంచి పోలీస్ యూనిఫాంతో పాటు 2 స్టార్ ఉన్న షోల్డర్ ఫ్లాప్, పోలీస్ టోపీ, పోలీస్ బూట్లు, నేమ్ ప్లేట్, ఒక ద్వి చక్ర వాహనం, చరవాణిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

# అందరి కష్టసుఖాలూ పంచుకుంటా

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**ప్రజాపక్షం/మహబూబ్ నగర్ :** అందరి కష్టసుఖాలను పంచుకుంటా అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ రోజు కౌన్సిలర్ తిరుమల వెంకటేశ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున బిఆర్ఎస్ కు చెందిన రజక సంఘం నాయకులు కార్యకర్తలు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన రజక సోదరులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ లలో భాగంగా మహిళకు ఉచిత బస్సు ప్రమాణం, 500 కే సిలింగర్, ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 10 లక్షలకు పెంచడం, పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లాంటి పథకాలతో పాటు గా అనేక సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఈరోజు పార్టీలో కి ఆహ్వానిస్తున్నాను అని, సాధ్యమైనంత వరకు నా పరిధి మేరకు, మీ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ ప్రభుత్వం ప్రజల ఆశీస్సులతో ప్రజలకు సేవ చేయడానికి వచ్చిందని, రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రి ఇంటి గడపను చేరాలనే ఆశయంతో పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, సిజె బెనహర్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి , ఎన్‌పి వెంకటేశ్, జిల్లా ఎస్సి సెల్ చైర్మన్ సాయిబాబా, మైనార్టీ సెల్ చైర్మన్ ఫయాజ్, ఐఎన్‌టియుసి రాములు, కౌన్సిలర్ తిరుమల, వెంకటేశ్, కౌన్సిలర్ ఖాజా పాషా, బుద్దారం సుధాకర్‌రెడ్డి, మల్లు నర్సింహారెడ్డి, జెసి ఆర్ ఏర్పుల నాగరాజు, జగదీశ్, రజక సంఘం నాయకులు దుర్గేష్, మల్లేశ్, చెన్నయ్య, రవి, నర్సింహా, చంద్రమౌళి, కృష్ణయ్య, నిరంజన్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు నారాయణపేటలో సిఎం సభ

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబ్‌నగర్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని నారాయణపేటలో సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రచార సభ నిర్వహించుకున్నారు. మహబూబ్‌నగర్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోనే కొడంగల్ నియోజకవర్గం ఉండడంతో మహబూబ్‌నగర్ పార్లమెంటు స్థానాన్ని ఎలాగైనా గెలవాలని పట్టుదలతో కాంగ్రెస్ శ్రేణులు ఉన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని నారాయణపేట, మక్తల్, కొడంగల్ నియోజకవర్గాలు అత్యంత వెనుకబడినవిగా పేరు ఉంది. అయితే ఇటీవల ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంబడే రేవంత్‌రెడ్డి నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టారు. అలాగే కొడంగల్ నియోజకవర్గానికి మెడికల్ కళాశాల, ఇంజనీరింగు కళాశాల మంజూరు చేయడంతో ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి మంచి ఆదరణ లభించింది. పార్లమెంటు నియోజకవర్గంలోని ఏడు సెగ్మెంట్లలో సైతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే ఎమ్మెల్యేలుగా గెలిచారు. అందుకే మహబూబ్‌నగర్ పార్లమెంటు స్థానంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సిడబ్ల్యుసి మెంబర్ అయిన చల్లా వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలని పట్టుదలతో కాంగ్రెస్ శ్రేణులు శ్రమిస్తున్నాయి. అలాగే రేవంత్‌రెడ్డి సోమవారం నాడి పర్యటన సైతం కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం తెస్తుందని పార్టీ నేతలు భావిస్తున్నారు.

# బిఆర్ఎస్‌కు నర్వ జెడ్‌పిటిసి రాజీనామా



**ప్రజాపక్షం/నర్వ:** నర్వ మండల జడ్పిటిసి గౌని జ్యోతి కిరణ్ ప్రకాశ్ రెడ్డి ఆదివారం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. బిఆర్ఎస్‌లో తనకు గౌరవం దక్కకపోయినా ప్రజల కోసం పార్టీలో ఉండి సేవ చేయడం జరిగింది. అందుకే ఆ పార్టీని వీడుతున్నట్లు వారు తెలిపారు. రాజీనామా పత్రాన్ని జిల్లా పార్టీకి అందజేశారు.

# మురుగు కాల్వతీశారు.... పూర్తి చేయడం మరిచారు



**ప్రజాపక్షం/కల్వకుర్తి :** కల్వకుర్తి మున్సిపాలిటి పరిధిలోని విద్యానగర్‌కాలనీలో మాజీ ఎంఎల్‌ఏ జైపాల్‌యాదవ్ నివాస సమీపంలో మురుగుకాల్వనుతీసి పూర్తి చేయడం మరిచారు దీంతో పరిసర ప్రాంతంలో మురుగునీరు తీసిన మురుగుకాల్వలోకి చేరుకొని దోమలకు నివాస కేంద్రంగా మారడంతో చుట్టుపక్కల ప్రజలుతీవ్ర ఇబ్బందులుపడుతున్నామని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. మురుగుకాల్వ రోడ్డుపక్కనే ఉండటంతో వాహనదారులు కూడా ఇబ్బందులు తలెత్తుతున్నాయని కాలనీవాసులు చెబుతున్నారు. మురుగుకాల్వ సక్రమంగా తీయకపోవడంతోనే మురుగునీరు నిల్వ అవుతుందనిఅట్టి కాల్వను ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి పూర్తిచేయాలని కాలనీవాసులు కోరుకుంటున్నారు.

# మృతుని కుటుంబానికి మంత్రి జూపల్లి పరామర్శ



**ప్రజాపక్షం/వీపనగండ్ల :** మండలంలోని కల్వరాల గ్రామానికి చెందిన హమాలీ కార్మికుడు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గొల్ల పెద్దయ్య గత పది రోజుల క్రితం రోడ్ ప్రమాదంలో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న రాష్ట్ర ఎక్సైజ్ , పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు , గొల్ల పెద్దయ్య నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పెద్దయ్య కుమార్తె ఝాన్సీపై చదువులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ప్రమాదంలో గాయపడిన మృతుడు పెద్దయ్య భార్య శావనిమోని రత్నమ్మకు మెరుగైన చికిత్స కొరకు నిమ్స్ ఆసుపత్రికు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉసేన్, నాయకులు నర్సింహ, వెంకట్రాజయ్య, శేఖర్ పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయసాధనలో నడవడమే మనమిచ్చే ఘననివాళి

### జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్



**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** భారతరత్న, రాజ్యాంగనిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలోను, పాటించడంలోను కృషి జరిపినప్పుడే ఆయనకు మనమిచ్చే ఘనమైనివాళి అని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అన్నారు. ఆదివారం షెడ్యూల్‌కులాల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో డాక్టర్‌బిఆర్ అంబేద్కర్ 133వజయంతిని నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్‌చౌరస్తాలోగల ఎస్సికార్పొరేషన్ అధికారి రామ్‌లాల్‌తోకలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచంలోని అన్నిదేశాల రాజ్యాంగాలను పరిశీలించి భారతదేశ ప్రజల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని దేశరాజ్యాంగాన్ని రచించడంతో మనందరికి ప్రజాస్వామ్యం లభించిందన్నారు. అంటరానితనం, అసమానతలను రూపుమాపేందుకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, సౌభ్రాతృత్వాన్ని సమానంగా అనుభవించే విధంగా రిజర్వేషన్లు ప్రవేశపెట్టిన మహానుభావుడని కొనియాడారు. ఆయన ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ పూనుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

### పోలీస్ ప్రధాన కార్యాలయంలో...



**ప్రజాపక్షం/వనపర్తి టౌన్ :** వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా అడిషనల్ ఎస్పీ రామదాసు తెజవత్ డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత, దళిత హక్కులకు మార్గదర్శకుడు డా. బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ ఎస్పీ రామదాసు తేజవత్ మాట్లాడుతూ భీంరావ్ రాంజీ అంబేద్కర్ ఒక ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త అని అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడని భారత రాజ్యాంగాన్ని రచించి దేశానికి దిశా నిర్దేశం చేసిన మహనీయుడని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాల సాధన దిశగా నేటి యువత నడుం బిగించి ఆయనను ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకోవాలని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ఏఆర్ వీరారెడ్డి, డిఎస్పీ, వెంకటేశ్వరరావు, ఆర్ఐ అప్పాలనాయుడు, డిసిఆర్బీ ఎస్ఐ, జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

# అంబేద్కర్ రాజ్యాంగం వల్లే ఎమ్మెల్యేనయ్యా

### ఎమ్మెల్యే జానంపల్లి అనిరుద్‌రెడ్డి



**ప్రజాపక్షం/జడ్చర్ల :** జడ్చర్లలోని అంబేద్కర్ కూడలిలో ఏర్పాటు చేసిన 134 వ అంబేద్కర్ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలను బాగా చదివించాలని, చదువుతోనే మన బతుకులు, భవిష్యత్తులో మారుతుందన్నారు. ప్రస్తుతం కూడా కిలోమీటర్ల మేర పిల్లలు నడుచుకుంటూ పాఠశాలకు వెళ్లడం, కనీసం చొక్కా, చెప్పులు కూడా లేకుండా విద్యను అభ్యసించడం చాలా బాధ కలిగించిందన్నారు. ప్రస్తుతం ఉన్నత స్థానంలో ఉన్న అధికారులు కానీ రాజకీయ నాయకులు కానీ గతంలో ప్రభుత్వపాఠశాలలో చదివిన వారే అని గుర్తుచేశారు. ప్రజా ప్రతినిధులు, అందరం పార్టీకతీతంగా విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. దళిత వాడలో పర్యటించి రంగారెడ్డి గూడెంలో రూ.30 లక్షలతో వంద శాతం సిసి రోడ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తాను ఎమ్మెల్యేగా అయ్యి కేవలం నాలుగు నెలల అయిందని ఇప్పుడే మార్పు మొదలైంది అన్నారు. సిఎస్ఆర్ కార్యకలాపాలతో పాఠశాలలో మౌలిక వసతులతో పాటు డిజిటల్ విద్యాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. గ్రామీణ స్థాయి విద్యార్థులు కూడా ఆంగ్ల విద్యపై ఫోకస్ పెంచాలని కోరారు. ఎస్సీ కార్పొరేషన్ కింద కావాల్సిన నిధులకు సంబంధించి అందరూ కలిసి నివేదిక తయారు చేయాలని తదనంతరం నిధులు సమకూర్చే ప్రయత్నం చేసుకుందామన్నారు.



# ఘనంగా అంబేద్కర్ జయంతి

### హజరైన ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి

**ప్రజాపక్షం/అడ్డాకుల:** మండల కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆదివారం నాడు ముఖ్య అతిథిగా దేవరకద్ర నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి స్థానిక నాయకుల కార్యకర్తలతో కలిసి డా.బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి మొట్టమొదటి న్యాయవాది న్యాయ మంత్రి రాజకీయ నాయకుడు రాజ్యాంగ నిర్మాత అట్టడుగు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని గౌరవించని రాజ్యాంగాన్ని రద్దు చేస్తామంటున్న బిజెపి పార్టీకి రాబోయే ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పాలని అన్నారు. భారత రాజ్యాంగం పునాదుల పైన ప్రజాస్వామ్యం మన దేశంలో నిలబడడం జరిగిందన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధన కోరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తోట శ్రీహరి మండల యూత్ అధ్యక్షులు శరత్‌రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు హనుమంతు, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు షఫీ గుడిబండ ఎంపిటిసి శకుంతలమ్మ, గంగుల విజయమోహన్‌రెడ్డి, ఖాజామైనుద్దీన్, దశరథరెడ్డి గంగుల శ్రీనివాస్ రెడ్డి, భీమన్న యాదవ్, కెవిపిఎస్ ఉపాధ్యక్షులు మునగాల బాలరాజు, ఎం.ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామాలయంలో ఘనంగా గరుడ ధ్వజాదివాసం



**ప్రజాపక్షం/భద్రాచలం :** శ్రీరామ నవమి తిరు కళ్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో ఆదివారం గరుడ ధ్వజాదివాసం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయాన్నే సూర్య భగవానునికి పూజలు చేసి అగ్నిని సమీకరించారు. యాగశాలలో మండల లేఖనము నిర్వహించారు. అనంతరం జీయర్ మఠం వద్ద సాయంత్రం గరుడ ధ్వజ పఠాన్ని ప్రత్యేక పూజల నడుమ ఆవిష్కరించారు. ధ్వజపటాన్ని మంగళవాయిద్యాలు, స్వస్తి వాచనమంలతో ఆలయానికి తీసుకొచ్చారు. మూల వరుల సమక్ష్యంలో స్వామివారికి చూపించి పట దోషాలను పరిహారం చేయాలని రుత్వికులు వేడుకున్నారు. అనంతరం ఛాయా దివాసం, పంచశయాదివాసం, కుంభ స్థానం, తత్వన్యాస హోమం ఘనంగా జరిపించారు. ఈ సందర్భంగా తూర్యఘోషారావములతో వేద పఠనాలతో జాగం చేశారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం నాడు రామాలయంలో ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాల్లో ఇది అత్యంత ముఖ్యమైన ఘట్టం. ఈ కార్యక్రమంలో సంతానం లేని మహిళలకు గరుడ ప్రసాదాన్ని ఇస్తారు. ఈ ప్రసాదాన్ని స్వీకరించడం వల్ల సంతాన ప్రాప్తి కలుగుతుందనే నమ్మకంతో వేలాది మంది మహిళలు ధ్వజారోహణ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆలయానికి చేరుకుంటారు.

**ఊపందుకున్న కళ్యాణ పనులు**

ఈనెల 17న జరిగే శ్రీరామ నవమి, 18న నిర్వహించే పట్టాభిషేక మహోత్సవానికి సంబంధించిన పనులు ఊపందుకున్నాయి. ఇప్పటికే రామాలయం నుండి బ్రిడ్జీ సెంటర్ వరకు ఛాందినీ వస్త్రాలతో వేసవి పందిళ్లు వేశారు. పట్టణంలోని ప్రతీ కూడలిలో కళ్యాణ బోర్డులను అమర్చారు. గోదావరి వంతెన, కూనవరం రోడ్, చర్ల రోడ్, మోరంపల్లి బంజర్, బిపిఎల్ క్రాస్ రోడ్, బూర్గంపాడు సారపాక తదితర ప్రాంతాల్లో భారీ ఎత్తున స్వాగ ద్వారాలు ఏర్పాటు చేశారు. రామాయణ ఘట్టాలను తెలిపే హోర్డింగ్‌లు అమర్చారు. బస్టాండ్, గోదావరి తీరం, అయ్యప్ప స్వామి టెంపుల్ , కోర్టు ప్రాంగణం, తానీషా మండపం, ఆంజనేయ పార్కుతో పాటు మార్కెట్ యార్డ్, గ్రౌండ్ తదితర ప్రాంతాల్లో తలంబ్రాలు కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. గోదావరి తీరంలో మహిళలు దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేక గదులు, గోదావరి నదిలో దిగి స్నానాలు చేయలేని వారి కోసం రెండు వందల పంపులు, తాత్కాలిక మరుగుదొడ్లు, గోదావరి తీరంతో పాటు క్రాపా రామలక్ష్మమ్మ ప్రాంగణంలో తాత్కాలిక వసతి సదుపాయం కల్పిస్తున్నారు. ప్రసాదాల కౌంటర్లు ఏర్పాటు చేస్తూ వాటి వద్ద అందరికీ సులువుగా తెలిసేలా బోర్డులను ఏర్పాటు చేస్తున్నారు. సుమారు 2 లక్షల లడ్డూప్రసాదాలను తయారు చేస్తున్నారు. మిథిలా స్టేడియం ప్రాంగణంలో రంగురంగుల వస్త్రాలతో పందిళ్లు ఏర్పాటు చేశారు. స్టేడియాన్ని సెక్టార్లుగా విభజించే పనులు సాగుతున్నాయి. కళ్యాణ మండపాన్ని ప్రత్యేకంగా శుద్ధి చేస్తున్నారు. వేసవిలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కలెక్టర్ ఆధ్వర్యంలో దేవస్థానం ఇఓ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

**విద్యుత్ కాంతులతో ఆలయం**

శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా భద్రాచల రాముల వారి ఆలయం విద్యుత్ దీప కాంతులతో వెలిగిపోతోంది. ఆలయ చుట్టు ప్రాకారాలతో పాటు గాలిగోపురానికి రంగురంగుల దీపాలు అలంకరించి వెలిగించారు. దీంతో ఆలయ పరిసరాల్లో పండుగ వాతావరం నెలకొంది. చుట్టు ప్రకారాలకు సైతం లైటింగ్ అమర్చి దేవతా మూర్తుల ఫొటోలు వెలిగేలా చేశారు. దీంతో ఆలయ పరిసర ప్రాంతాలకు చేరుకున్న వారు దీపకాంతులను చూసి భక్త భావానికి లోనవుతూ జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తున్నారు. గోదావరి అవతలి తీరం వైపు కూడా రామాలయ కాంతులు కనిపిస్తుండటంతో భద్రాచలం చేరుకునే ప్రజలు పది కిలోమీటర్ల దూరం నుండే రామనామ సంకీర్తనలు చేస్తూ పుణ్యక్షేత్రంలోనికి అడుగు పెడుతున్నారు.

# అంబేద్కర్ అడుగుజాడల్లో పయనించాలి

### ఎంఎల్ఏ కసిరెడ్డినారాయణరెడ్డి



**ప్రజాపక్షం/వెల్దండ :** యువతి యువకులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్‌బిఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని కల్వకుర్తి ఎంఎల్ఏ కసిరెడ్డినారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వెల్దండ మండలకేంద్రంలో శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై ఉన్న భారతరత్న డాక్టర్‌బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగువర్గంలో జన్మించి ఎన్ని అవాంతరాలు ఎదురొచ్చిన ఉన్నత చదువులు చదివి దేశానికి గొప్ప రాజ్యాంగం అందించిన వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. వివిధపార్టీల నాయకులు మట్టవెంకటయ్యగౌడ్, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్‌నాయక్ నివాళులర్పించారు. అదేవిధంగా మండలపరిధిలోని వివిధపార్టీల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు పాటు పడదాం



**ప్రజాపక్షం / వనపర్తి ప్రతినిధి :** డా. బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో పాల్గొని నివాళ్లుర్పించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సమ సమాజ స్థాపనకు ఆహర్నిశలు శ్రమించి భారత రాజ్యాంగాన్ని రచించి దశ దిశ నిర్దేశం చేసిన ప్రపంచం మేధావి డా. బిఆర్ అంబేద్కర్ అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేగారెడ్డి పేర్కొన్నారు. డా. బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లోని మాదాపూర్ లో గల అయ్యప్ప సోసైటీలో ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించి నవభారత నిర్మాణానికి దశ దిశ నిర్దేశించిన ప్రపంచ మేధావి డా. బిఆర్ అంబేద్కర్ నని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు సాయి చరణ్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, కృష్ణ, ప్రేమ్ యాదవ్ , చరణ్ యాదవ్ , సర్దార్ , రాము, షాన్ , గోపాల్ , నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### సిపిఐ ఆధ్వర్యంలో...



**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధిః** అఖిల భారత విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో డా.భీమ్‌రావు బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎఐఎస్‌ఎఫ్ జిల్లా నిర్మాణ భద్రులు డి.రాము మాట్లాడుతూ భారత రాజ్యాంగం రచించిన మహోన్నతమైనటువంటి వ్యక్తి డా.బాబా సాహెబ్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల కొరకు ఆయన చేసినటువంటి కృషి ఈ దేశ ప్రజలు మర్చిపోలేనటువంటి ఈ రోజు దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ప్రజలు ఓటు అనే ఆయుధాన్ని ఉపయోగించుకోవాలని, ఓటు హక్కును అందించినటువంటి మహోన్నతమైనటువంటి వ్యక్తి డా.బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తు ప్రభుత్వ ఈడి, సిబిఐ లాంటి సంస్థలను విచ్ఛిన్నం చేస్తున్నటువంటి పరిస్థితి బిజెపి ప్రభుత్వం చేస్తుంది. కాబట్టి ఈ పార్లమెంటు ఎన్నికల్లో యువతరం దేశ ప్రజలు బాబాసాహెబ్ ఇచ్చినటువంటి ఓటు హక్కుతో ఈ సారి బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించాల్సినటువంటి ఓటు హక్కుతో బాధ్యత ఈ దేశ ప్రజల పైన ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.రాజు జిల్లా అధ్యక్షుడు కే.లక్ష్మ ణ్ పాలమూరు యూనివర్సిటీ అధ్యక్షులు పవన్ జిల్లా నాయకులు శేఖర్, సురేశ్, రాజశేఖర్, అశోక్ పాల్గొన్నారు.

# సమ సమాజ నిర్మాణమే అంబేద్కర్ లక్ష్యం

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** సమ సమాజ నిర్మాణమే బాబా సాహెబ్ అంబేద్కర్ లక్ష్యం అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. డా.బి.ఆర్.అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ప్రజలకు రక్షణ కవచంగా ఇచ్చిన ఆర్టికల్ 14,19,21 ని పూర్తిగా నిర్వీర్యం చేస్తూ, గత పది సంవత్సరాలుగా సామాన్యుడి స్వేచ్చను హరించే విధంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం నియంత ధోరణి అవలంభించిందని ఆయన ఆరోపించారు. అంబేద్కర్ అంటే కేవలం ఒక వర్గానికో ఒక ప్రాంతానికో పరిమితం కాదని, ఆయన విశాల భారతవానికి సంబంధించిన అని ముత్యం అని, దేశ సర్వతో ముఖాభివృద్ధికి ఆయన చేసిన సేవలు అమోఘం అని, ఆయన జాతి నిర్మాణానికి చేసిన కృషి ఎంతో గొప్పదని ఆయన చెప్పారు. ఆయన సిద్ధాంతాలను అనుసరించి, ఆయన చూపిన మార్గంలో పయనించి నప్పుడే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, సంజీవ్ ముదిరాజ్ , చేరికలు కమిటీ చైర్మన్ సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, సిజె బెనహర్, జిల్లా ఎస్సి సెల్ చైర్మన్ సాయిబాబా, జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ ఫయాజ్, ఐఎన్టియుసి రాములు, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మ ణ్ యాదవ్, ఏర్పుల నాగరాజు, శ్రీనివాస్ గౌడ్ , జేసి ఆర్ , జగదీశ్, నవనీత , వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

# పౌర సరఫరాల శాఖలో అవినీతి పులి

### ఆరేళ్లుగా ఒకే చోట తిష్ట

### అవినీతి అక్రమాల్లో దిట్ట



**ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి:** సూర్యాపేట పౌర సరఫరాల శాఖలో ఓ అవినీతి అధికారి రాజ్యమేలుతున్నాడు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అధికారుకు మూడేళ్లుగా ఒకే చోట పని చేస్తే బదిలి తప్పనిసరి. కాని ఈ అధికారి ఏలాంటి బదిలీలు ఆరేళ్లుగా ఒకే చోట తిష్ట వేశాడు. సుదీర్ఘకాలంగా ఒకే చోట పని చేయడంతో జిల్లాలోని రైస్ మిల్లర్లను తన గుప్పెట్లో పెట్టుకోని ధాన్యం కేటాయింపులతో మొదలుకోని అక్రమ వసూళ్ల వరకు అన్నితానై అవినీతి అక్రమాల్లో దిట్టగా రాటుదేలాడు. ఇదంతా ఉన్నతాధికారుల కనుసన్నల్లోనే సాగుతుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అవినీతి అధికారిపై ప్రజాపక్షం ప్రత్యేక కథనం. సూర్యాపేట పౌర సరఫరాల శాఖలో ఈ అవినీతి పులి ఆరేళ్ల క్రితం అడుగు పెట్టింది. చూసేందుకు పిల్లిలా కనిపించే ఆయన గారు తెరవేనుక చేసే పనులన్ని పులిలా తేగించి చేయడంలో దిట్ట. ఆ శాఖలో ఇతనిపైన ఉన్నతాధికారులు ఉన్నా తన ఆదిపత్యాన్ని కొనసాగిస్తుంటారు. ఉన్నతాధికారులు బదిలి అయిన సమయంలో ఇయన గారు ఇన్‌చార్జీ బాధ్యతలను కూడా స్వీకరించారు. ఇన్‌చార్జీ జిల్లా సివిల్ సప్లై అధికారిగా, డిఎంగా అదనపు బాధ్యతలు చేపట్టిన ఆయన ఆ శాఖలో అన్ని విషయలపై సమగ్ర అవగాహన కలిగి ఉన్నాడు. కొనుగోలు కేంద్రాల నుండి రైతుల ద్వారా సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు కేటాయింపులు, సిఎంఆర్ తిరిగి మిల్లర్ల నుండి సకాలంలో రికవరీ చేయడం, సకాలంలో సిఎంఆర్ పెట్టని మిల్లులను తనిఖీ చేయడం, ఆలస్యానికి కారణాలను తెలుసుకునేందుకు తనిఖీలు చేపట్టడం వంటి పనులు పై అధికారులు ఉన్నా ఇయన గారే చక్కబెడుతుంటాడు. ఇదే కాకుండా డిఎం చేసే పనుల్లో కూడా ఇతడు వేలు పెట్టడం జరుగుంది. తనిఖీల పేరుతో ఆయన అడిగినంత ఇవ్వని మిల్లర్లపై ఉన్నతాధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి బెంబేలెత్తిస్తూ ముచ్చేమటలు పట్టించడం జరుగుతుంది. ఈ రబీ సీజన్‌లో కొనుగోలు కేంద్రాల నుండి సేకరించిన ధాన్యాన్ని మిల్లర్లకు కేటాయించడంలో ఇతగాడు కీలక పాత్ర పోషించినట్లు మిల్లర్లు వాపోతున్నారు. ఉన్నతాధికారులు ఇతడు సూచించిన మిల్లర్లకే ధాన్యం కేటాయింపులు చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. పెద్ద మిల్లర్లకు ధాన్యం కేటాయిస్తే ఆమ్యామ్యాలు అడిగినంత ఇవ్వరని పదికి పైగా వన్ టన్, టు టన్, త్రి టన్ సామర్థ్యం గల మిల్లర్లను ఎంపిక చేసి ధాన్యం కట్టబెట్టినట్లు సమాచారం. వీరి నుండి లక్షల్లో ముడుపులు తీసుకోని కోట్ల రూపాయల ధాన్యాన్ని అప్పనంగా కట్టబెట్టారని పలువురు మిల్లర్లు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. తాను అడిగినంత ఇవ్వని మిల్లర్లపై కక్ష కట్టి ఉన్నత అధికారులతో ఆకస్మిక తనిఖీలను చేయిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు కొంత మంది మిల్లర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల పరిధిలో నూతనంగా నిర్మాణం జరుగుతూ ప్రారంభానికి నోచుకొని మిల్లులకు కూడా ధాన్యాన్ని కేటాయించడం గమనార్హం. తనతో చనువుగా మెలిగే మిల్లర్లకు ఏలాంటి సమస్యలు రాకుండా అన్ని తానై చక్కబెడుతున్న పరిస్థితులు ఉన్నాయి. జిల్లా స్థాయిలో ఉన్నతాధికారులు నిర్వహించే ప్రత్యేక సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలను ఎప్పటికప్పుడు వారికి చేరవేస్తూ పెద్ద ఎత్తున నజరానాలు పొందుతున్నట్లు గుసగుసలు వినబడుతున్నాయి.

**ఉన్నతాధికారుల కనుసన్నల్లోనే అంతా..?**

ఆరేళ్లుగా ఒకే శాఖలో.. ఒకే చోట పని చేస్తున్న ఈ అవినీతి పులికి ఉన్నతాధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని స్పష్టమవుతుంది. ఇతను చేసే అవినీతి అక్రమాలన్ని వారి కనుసన్నలోనే సాగుతున్నట్లు ఆశాఖలోని తోటి ఉద్యోగులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఈ శాఖలో అపార అనుభవం ఉన్న ఆయన కొంత మంది అవినీతి మిల్లర్లతో ఆయన బంధం విడదీయరానిదిగా పెనవేసుకుంది. ఇతని అవినీతి అక్రమాలపై ప్రశ్నిస్తే అక్రమ మిల్లర్లకు సమాచారాన్ని క్షణాల్లో చేరవేసి ఫలానా వ్యక్తి ఇలా అన్నాడు.. అతడిని ఓ సారి మందలించండి అంటూ చెప్పడంతో వారు చెప్పిందే తడువుగా చరవాణి ద్వారా బెదిరింపులకు పాల్పడుతున్న సంఘటనలు అనేకం ఉన్నాయి. ఇప్పటికైన రాష్ట్ర స్థాయి అధికారులు స్పదించి ఈ అవినీతి పులిపై పూర్తి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మిల్లర్లు కోరుతున్నారు.

## ప్రపంచానికి దిక్సూచి అంబేద్కర్ : స్పీకర్ ప్రసాద్‌కుమార్



**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి :** డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్‌టిసి డిపో ముందు, రైల్వేస్టేషన్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి స్పీకర్ ప్రసాద్‌కుమార్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ ప్రపంచానికి దిక్సూచి అంబేద్కర్ అన్నారు. ఆ మహనీయుడు చూపిన బాటలో మనమందరం నడవాలని కోరారు. కార్యక్రమంలో సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల, మురళి, మల్లేషం , తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన నవీన్‌చారి



**ప్రజాపక్షం/శామీర్‌పేట :** మూడుచింతలపల్లి మండలం కొల్తూర్ గ్రామానికి చెందిన మూడుచింతలపల్లి యూత్ కాంగ్రెస్ ప్రసిడెంట్ నవీన్‌చారి, లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కీసరి భానుచందర్‌లు ఆదివారం సిఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌ఎ సుధీర్‌రెడ్డి, మేడ్చల్ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్‌యాదవ్, తదితరులు ఉన్నారు.

## పథకాలు పేదలకు అందేలా కృషి

### సిఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన 'మెట్టు' కుటుంబసభ్యులు



**ప్రజాపక్షం/జవహర్‌నగర్:** సిఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కార్పొరేటర్ మెట్టు కుటుంబసభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు మేడ్చల్ నియోజకవర్గ ఇంఛార్జీ తోటకూర వజ్రేష్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి సునీతామహేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డిల ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కార్పొరేటర్ మెట్టు ఆశాకుమారి కుటుంబసభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మెట్టు ఆశాకుమారి మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఆరు గ్యారంటీ పథకాలు పేద ప్రజలకు అందేలా కృషి చేస్తానని, డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ 7వ డివిజన్ అధ్యక్షుడు మెట్టు వెంకన్న, జవహర్‌నగర్ యూత్ ప్రధాన కార్యదర్శి మెట్టు ప్రణీత్‌కుమార్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతమే లక్ష్యం




**ప్రజాపక్షం/బోడుప్పల్:** ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో మేయర్ జక్క వెంకట్‌రెడ్డి అధ్యక్షతన ఆదివారం నూతన సమన్వయ కమిటీల ఏర్పాటులో భాగంగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 13వ డివిజన బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. డివిజన్ శ్రేణుల అభిప్రాయం మేరకు నూతన అధ్యక్షుడుగా గడీల జగన్‌రెడ్డి, జనరల్ సెక్రటరీగా సోమేశ్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నర్సిరెడ్డిలను ఎన్నుకున్నారు. డివిజన్ పూర్తిస్థాయి కమిటీ ఏర్పాటు చేయడంతో పాటు బిఆర్‌ఎస్ పార్టీని బలోపేతం చేయడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు.

## ఈటల సమక్షంలో బిజెపిలో చేరిక



**ప్రజాపక్షం/శామీర్‌పేట :** శామీర్‌పేట మండల బిఆర్‌ఎస్ అధ్యక్షుడు ఇలాసాగరం సుదర్శన్ బిజెపి ఎంపి అభ్యర్థి ఈటల రాజేందర్ సమక్షంలో బిజెపిలో చేరారు. ఆదివారం శామీర్‌పేట మండల కేంద్రంలో ఈటెల రాజేందర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా శామీర్‌పేటలో పర్యటించారు. ఈ సందర్భంగా శామీర్‌పేట పంచాయతి మాజీ సర్పంచ్ బాలమణి, ఉపసర్పంచ్ రమేష్, బిఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు దుండగుల మైసయ్య బిజెపిలో చేరారు. కార్యక్రమంలో జిల్లా రైతుబందు సమితి కన్వీనర్ నారెడ్డి నందారెడ్డి, జిల్లా బిజెపి అద్యక్షుడు విక్రమ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు హృదయ్‌కుమార్, శామీర్‌పేట అద్యక్షుడు కైర యాదగిరి, మాజి ఎంపిపి చంద్రశేకర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు. కాగా తూంకుంటలోని అనురాగ్ అపార్ట్‌మెంట్‌లో ఏర్పాటు చేసిన బిజెపి ఆత్మీయ సమ్మేళనంలో బిఆర్‌ఎస్ తూంకుంట యూత్ అధ్యక్షుడు సుబాష్‌గౌడ్ బిఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి ఈటల రాజేందర్ సమక్షంలో బిజెపిలో చేరారు. కార్యక్రమంలో కరుణాకర్‌గౌడ్, కల్యాన్, కత్తి వెంకటేష్, ప్రదీప్‌నాయుడు, అరవింద్‌గుప్త, సత్యం, సాయిప్రసాద్, సత్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



**ప్రజాపక్షం/శామీర్‌పేట :** మూడుచింతలపల్లి మండలం కొల్తూర్ గ్రామానికి చెందిన దండు దశరథ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఇట్టి విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు ఆ కుటుంబానికి అండగా నిలిచారు. బాధిత కుటుంబానికి రూ.15 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భవిష్యత్తులో దశరథ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పారు. బాలకృష్ణ, గురువయ్య, బాలయ్య, శశిధర్‌రెడ్డి, లింగం, కిషన్, యాదగిరి, రవి పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలతోనే చేరికలు



**ప్రజాపక్షం/బోడుప్పల్ :** కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరుతున్నారని మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ఆదివారం ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్‌గౌడ్ సహకారంతో ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి సమన్వయంతో రెండో వార్డు ఇన్‌చార్జి మహిళా కాంగ్రెస అధ్యక్షులు శ్రీలత బద్రునాయక్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ధరణి కాలనీ అధ్యక్షుడు మంచాల ప్రకాష్, ఉపాధ్యక్షులు లింగాల శ్రీనివాస్‌గౌడ్, కాలనీ సంయుక్త కార్యదర్శులు ఆకుల రాజు, కె.శేఖర్ గౌడ్, సంయుక్త కార్యదర్శి పల్సం రవిగౌడ్, చింతం చంద్రశేఖర్, ఇదిసూరి యాదవరెడ్డి, గోపిరెడ్డి, కృష్ణారెడ్డి, మెరుగు శ్యామ్ సుందర్‌రెడ్డి, మామిడాల రాజిరెడ్డి, రామాంజనేయులు, దూడక యాదగిరి, గుగులోతు రమేష్ నాయక్, తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు బోస్

**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి :** దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ అంబేద్కర్ అని, ఆయన ఆశయాల సాధన లక్ష్యంగా నడుచుకోవటమే ఆయనకిచ్చే నిజమైన నివాళి అంటూ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు విఎస్ బోస్ అన్నారు. సిపిఐ ఉప్పల్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఇసిఐఎల్ చౌరాస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసమానతలు లేని సమసమాజ స్థాపన కోసం అంబేద్కర్ అహోరాత్రులు పోరాడి హక్కులు సాధించి పెట్టిన ఫలితాలను దేశవ్యాప్తంగా లక్షలాది ప్రజలు నేడు అనుభవిస్తున్నారన్నారు. కార్యక్రమంలో సిపిఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జి.దామోదర్‌రెడ్డి, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి.సత్యప్రసాద్, సిపిఐ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు లక్ష్మీనారాయణ, ఎం.నర్సింహ, నర్సింగ్‌రావు, మిరియాల సాయిలు, సతీష్‌కుమార్, మహేష్, స్వామిదాస్ తదితరులు పాల్గొన్నారు.



### రాజ్యాంగాన్ని తొలగిస్తామంటున్న వారిని గద్దెదించడమే నిజమైన నివాళి

**జగద్గిరిగుట్ట :** అంబేద్కర్ జయంతిని దళిత హక్కుల పోరాట సమితి, సిపిఐ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట, సురారం, గండిమైసమ్మలో నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏసురత్నం, సిపిఐ కార్యదర్శి ఉమా మహేష్ మాట్లాడుతూ తరతరాల వివక్షకు వ్యతిరేకంగా పోరాడి, అన్నివర్గాల ప్రజలు అన్ని హక్కులు కలిగిఉండాలని రాజ్యాంగంలో రాయడం వల్లే నేడు అన్నివర్గాల వారు రాజకీయంగా, ఆర్థికంగా నిలదొక్కుకున్నారన్నారు. దాన్ని సహించని ఆధిపత్య కులాల వారు రాజ్యాంగం కల్పించిన హక్కులను తొలగించడానికి పూర్తి స్థాయిలో అధికారంలోకి రావాలని చూస్తున్నాయన్నారు. దాన్ని వెనుకాల ఉన్న మర్మం తెలుసుకోకుండా యువత బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ లాంటి సంస్థల వెనుకాల తిరుగుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో బీజేపీని ఓడగొట్టడమే అంబేద్కర్‌కు మనమిచ్చే ఘనమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో దళిత సంఘం అధ్యక్షుడు రాములు, అధ్యక్ష, కార్యదర్శి దుర్గయ్య, వెంకటేష్, ప్రజానాట్యమండలి కార్యదర్శి ప్రవీణ్, ఎఐటియుసి అధ్యక్షుడు హరినాథ్, సిద్దేశ్వర్,ఆంజనేయులు, వెంకటేష్, రాజేష్, ఆనంద్, ప్రమోద్, దళిత నాయకులు దాసు, సహాదేవరెడ్డి, బాబు,రవి, ఆశయ్య, విజయ్, యాదగిరి,కమలమ్మ, కనకయ్య, సతీష్ పాల్గొన్నారు.



## మనస్తాపంతో విద్యార్థి ఆత్మహత్య

**ప్రజాపక్షం/పేట్ బషీరాబాద్ :** నీట్ పరీక్షలకు సరిగ్గా చదవలేకపోతున్నానని ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పేట్ బాషీబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కుత్బుల్లాపూర్ స్ప్రింగ్ ఫీల్డ్ కాలనీ చంద్రహస్ అపార్ట్మెంట్ లోని 501 ప్లాటోలో నివాసం ఉంటున్న అరవింద్ జిస్వాల్ కుమారుడు పుష్ జిస్వాల్ (22) నీట్ పరీక్షకు ప్రిపేర్ అవుతున్నాడు. వచ్చేనెల 5న నీట్ పరీక్షలు ఉన్నాయి. ఆదివారం రాత్రిపూట జిస్వాల్ తల్లిదండ్రులతో కలసి ఐపీఎల్ మ్యాచ్ చూశాడు. అందరితోపాటు నిద్రపోయాడు. స్నేహితులకు నీట్ పరీక్షలకు సరిగ్గా చదవలేక పోతున్నానని ఆకాష్ ఇన్స్టిట్యూషన్స్ గ్రూపులో సూసైడ్ చేసుకుంటున్నానని మెసేజ్ పెట్టాడు. మెసేజ్ చూసిన స్నేహితులు జిస్వాల్ తల్లికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న కుటుంబసభ్యులు జిస్వాల్ పడుకున్న గదిలో కనిపించకపోవడంతో బాల్కనీలోకి వచ్చి చూడగా ఐదవ అంతస్తు నుంచి బాబు కింద పడిపోయి ఉన్నాడు. గమనించిన తల్లిదండ్రులు 108 సహాయంతో వెల్నెస్ ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందాడని తెలిపారు. మృతుడు సూసైడ్ నోట్లో నీట్ పరీక్షలకు చదవలేక పోతున్నానని రాసి ఉన్న లెటర్ దొరికింది. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పేట బషిబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నేటినుంచి లియోనియాలో విసిల సదస్సు

### ఎఐయు అధ్యక్షుడు జీడి శర్మ

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** అసోషియేషన్ ఆఫ్ ఇండియా యూనివర్శిటిస్(ఏఐయు) ఆధ్వర్యంలో సోమవారం నుంచి శామీర్‌పేటలోని లియోనియా రిసార్ట్స్‌లో జాతీయస్థాయి వైస్ చాన్స్‌లర్ల సదస్సును నిర్వహిస్తున్నట్లు ఏఐయు అధ్యక్షుడు జీడి శర్మ తెలిపారు. స్వాతంత్ర్యం అనంతరం ఇప్పటివరకు ఉన్నత విద్యలో సాధించిన అభివృద్ధి భవిష్యత్తులో సాధించాల్సిన అంశాలపై సమగ్రంగా చర్చించనున్న ఈ సదస్సును తెలంగాణ రాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్ ముఖ్య అతిదిగా హాజరై ప్రారంబించనున్నారు. మూడు రోజుల పాటు సాగే కార్యక్రమానికి సంబందించిన ప్రాస్పెక్టర్‌ను ఉపాధ్యక్షుడు వినయ్‌కుమార్‌పాఠక్, సెక్రటరి పంకజ్‌మిట్టల్, ఇక్ఫాయ్ యూనివర్శిటి వీసి ఎల్ ఎస్ గణేష్, మాజి వైస్ చాన్స్‌లర్ మహేందర్‌రెడ్డిలతో పాటు కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రధాని మోదీ వందేళ్ల భారత స్వాతంత్ర్య వేడుకల కల్లా వికసిత్ భారత్‌ను తీర్చిదిద్దాలన్న లక్ష్యానికి అనుగుణంగా విద్యా విధానంలో రావాల్సిన మార్పులపై సమగ్రంగా చర్చించనున్నట్లు తెలిపారు. దేశ అభివృద్ధి మొత్తం విద్యతోనే సాధ్యమైంతుందన్నారు. ముఖ్యంగా శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఇప్పటికే అద్భుత ప్రగతిని సాదించిన దేశం ఆయా రంగాల్లో మరింత ఉన్నంతంగా తీర్చిదిద్దేందుకు ఉన్న అవకాశాలపై వక్తలు ప్రసంగిస్తారని తెలిపారు. మూడు రోజులు సాగే ఈ సదస్సుకు దేశ విదేశాలకు చెందిన వివిద యూనివర్శిటీలకు చెందిన 500కు పైగా వైస్ చాన్స్‌లర్లు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో బాగంగా ఏఐయు హ్యాండ్ బుక్కుతో పాటు యునైటెడ్ నేషన్స్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ త్రు షన్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ అనే పుస్తకాన్ని ఆవిష్కరిస్తామని తెలిపారు.




# అంబేద్కర్ రాజ్యాంగంతోనే అన్నివర్గాలకు హక్కులు

**ప్రజాపక్షం/నవాబుపేట్ :** భారత రత్న, రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని, ప్రతి ఒక్కరు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని చేవెళ్ళ శాసనసభ్యులు కాలే యాదయ్య అన్నారు. ఆదివారం అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లాలోని మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ సంఘము కార్యవర్గ సభ్యులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతోనే అన్నివర్గాల వారికి హక్కులు లభించాయన్నారు. అంబేద్కర్ ప్రపంచంలోనే ఉత్తమమైన రాజ్యాంగాన్ని దేశానికి అందించిన గొప్ప మహనీయుడని, వారి జీవితం మనకందరికీ స్ఫూర్తి ధాయకమన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ఆనందం, కార్యవర్గం సభ్యులు శివరాజ్, జాన్, రత్నం, సంజీవులు, సీనియర్ జర్నలిస్ట్ చంద్రశేఖర్, మాజీ సర్పంచులు, పిఎసిఎస్ చేర్మెన్ పోలీస్ రాంరెడ్డి, నాయకులు, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

**శామీర్‌పేట :** రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఉమ్మడి శామీర్‌పేట మండలంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మూడుచింతలపల్లి మండలం లక్ష్మాపూర్‌లో ఎంపిటిసి పారుపల్లి నాగరాజు, యువ నాయకుడు క్యాతం మధుకృష్ణ, బండి జగన్నాదం, డప్పు రథన్, సిహెచ్ శ్రీనివాస్, సింగం బాగయ్య, జహంగీర్, మర్యాల వీరేషంగుప్త, గౌటె గోపాల్, డప్పు సురేష్, ఎల్లం, సింగం పవన్‌కుమార్, సాయి శ్రీనివాస్‌చారి, వట్టెం వేణు, సింగం నర్సింగరావులు ఘనంగా నివాళ్లర్పించారు. శామీర్‌పేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి మాజి మంత్రి మల్లారెడ్డి, బిజెపి ఎంపి అభ్యర్థి ఈటెల రాజేందర్, ఎంపిపి ఎల్లుబాయిబాబు, జడ్‌పిటిసి అనితలాలి, వైస్ ఎంపిపి సుజాత, జిల్లా షెడ్యుల్డ్ కులాల అధికారి వినోద్, ఎస్‌సి ఎస్టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటి సభ్యుడు వేంకటేశ్వర్లు, ఎఎస్సి డివో శ్రీకాంత్‌రెడ్డి, సూపరిండెంట్ రవీందర్, దళితసేనా మండల అద్యక్షుడు వజ్జల మురళి, వర్కింగ్ ప్రసిడెంట్ బిక్షపతి, తుంకి మల్లేష్, రామ్మోహన్, బిక్షపతి, రాజు, తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు.

**మల్కాజ్‌గిరిః** మల్కాజ్‌గిరి నియోజకవర్గం పరిధిలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆనంద్‌బాగ్ చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్, బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, జిఎన్‌వి సతీష్‌కుమార్, పిట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఆనంద్‌బాగ్ డివిజన్ పరిధిలోని మౌలాలీ, ఆనంద్‌బాగ్ చౌరస్తాలో కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సత్యమూర్తి, బాబు, సత్యనారాయణ, సంపత్‌రావు, బ్రహ్మయ్య, కిషోర్, అశోక్ పాల్గొన్నారు. గౌతమ్‌నగర్ డివిజన్‌లో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, జిఎన్‌వి సతీష్‌కుమార్, పిట్ల శ్రీనివాస్, ఎస్‌ఆర్ ప్రసాద్, డివిజన్ అధ్యక్షుడు వైనాల ప్రవీణ్, వినోద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. వినాయక్‌నగర్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్లో అంబేద్కర్ జయంతి సందర్భంగా మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిచారు.



### జాతిగుండెల్లో నిలిచిపోయిన అంబేద్కర్

**మల్కాజ్‌గిరిః** భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయిన గొప్ప సంఘ సంస్కర్త డాక్టర బిఆర్ అంబేద్కర్ అని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎంబిసి మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్‌తో కలిసి ఎమ్మెల్యే అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, విఎన్ రాజు, కార్పొరేటర్‌లు సబితా అనిల్‌కిషోర్, మీనా ఉపేందర్‌రెడ్డి, శాంతి శ్రీనివాస్‌రెడ్డి, పలువురు నాయకలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**నేరేడ్‌మెట్‌లో...** నేరేడ్‌మెట్ అంబేద్కర్ భవన్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో లక్ష్మణరావు, యాదగిరి రావు, కృష్ణారావు, శ్యామల, సత్యనారాయణ, రాజారాం, శ్రీరాములు, కొత్తింటి దశరథ, జిఎం రమేష్ బాబు, దేవేందర్ పాల్గొన్నారు.

**దుండిగల్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు గ్రామాలలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నాయకులు బొంగనూరు కిషోర్ రెడ్డి, బీజేపీ మేడ్చల్ జిల్లా కోశాధికారి పీసరి కృష్ణారెడ్డి పూల మాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గోనె మల్లారెడ్డి, డి.ప్రభాకర్ రెడ్డి, డి.సీతారాంరెడ్డి, ఎం.జంగారెడ్డి, పోలింగ్ బూత్ అధ్యక్షులు పి మాధవ రెడ్డి, తలారి బాలు, కొమ్ము ప్రశాంత్, సీహెచ్ జీతారాం,నరేష్, పెంటేష్ తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్ గ్రామంలో, ఇందిరమ్మ కాలనీ లో అంబేద్కర్ గారి విగ్రహానికి భౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు మురళీ యాదవ్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు జై భీం కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

### బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి

**బోడుప్పల్:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని మాజీ శాసనసభ్యుడు మలిపెద్ది సుధీర్‌రెడ్డి అన్నారు. ఆయన మనకు ప్రసాదించిన గొప్ప వరం రాజ్యాంగం అని అన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఫిర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో 16వ డివిజన్ గణేష్ నగర్, కాటేపాక యువసేన ఆధ్వర్యంలో మేడిపల్లి బొడ్రాయి వద్ద నివాళులర్పించారు. కాచివాని సింగారం తదితర ప్రాంతాల్లో జరిగిన అంబేద్కర్ జయంతి కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ కృషి ఫలితంగా భారతీయులకు లభించిన గొప్ప వరం రాజ్యాంగమని, రాజ్యాంగం పౌరులకు కల్పించిన వజ్రాయుధం ఓటు అని అన్నారు. ఓటు హక్కును ప్రజలు దుర్వినియోగం చేయకుండా ప్రజా సేవకుడు, నిజాయితీపరుడైన నాయకులను ఎన్నుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ అధ్యక్షుడు వంగేటి ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు శ్రీలత భద్రునాయక్, ఫిర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

**నవాబ్ పేట్ :** స్వతంత్ర భారత దేశంలో మానవ హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసి, రాజ్యాంగ రచన ద్వారా తనకొచ్చిన అవకాశాన్ని సాకారం చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య అన్నారు. ఆదివారం వికారాబాద్ జిల్లా నవాబుపేట మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సామా వెంకటరెడ్డి,ఎంపిటిసి ఎగ్భాల్,మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి తదితరులు కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండలకాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మీనపల్లి శివప్రసాద్, కుమ్మరిగూడ ఉప సర్పంచ్ గోపాలకృష్ణ, వెంకటేష్, నాయకులు,యువకులు తదిత

ఫొటొరైటప్:అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని

**వికారాబాద్ ప్రతినిధి :** భారత రత్న ,రాజ్యాంగ నిర్మాత మేదవి డాక్టర్ బి,ఆర్ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ,ప్రతి ఒక్కరు అన్ని రంగాలలో అభివృద్ధి సాదించాలని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. అదివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లాలోని రైల్వె స్టేషన్ ముందు ఉన్న అంబేద్కర్ విగ్రహనికి జిల్లా ఎస్‌పి కోటిరెడ్డితోకలిసి పూలమాలలు వేసి ఘనంగా నవాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎస్సి సంక్షేమ అధికరి మల్లేశం , బాబుమోజేష్ ,మున్సిపల్ కమిషనర్ జాకీర్‌అహమ్మద్ , సిఐ నాగరాజు ,ఉమపతి, తదితరులు పాల్గొన్నారు.

**కోట్‌పల్లి :** భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆదర్శనీయుడని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. ఆదివారం అంబేద్కర్ జయంతి వేడుకల్లో భాగంగా కోట్‌పల్లి మండలంలోని ఆయా గ్రామాల్లోని అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలను వేసి నివాళ్ళు అర్పించారు. అంబెద్కర్ యూత్ సభ్యులు భారీ









ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతోనే ప్రతి ఒక్కరూ హక్కులను పొందుతున్నారన్నారు.









క్రీడ

# కోల్‌కతా సూపర్ విక్టరీ



**కోల్‌కతా:** కోల్‌కతా నాలుగో విజయాన్ని నమోదు చేసింది. లక్నోతో జరిగిన మ్యాచ్‌లో 8 వికెట్ల తేడాతో గెలుపొందింది. 162 పరుగుల లక్ష్యాన్ని 15.4 ఓవర్లలోనే ఛేదించింది. ఓపెనర్ ఫిలిప్ సాల్ట్ (89*; 47 బంతుల్లో 14x4, 3x6)చెలరేగి ఆడాడు. సునీల్ నరైన్ (6), రఘువంశీ (7) నిరాశపరిచారు. శ్రేయస్ అయ్యర్ (38*, 38 బంతుల్లో 6x4) మెరుపులు ఆకట్టుకున్నాయి. లక్నో బౌలర్లలో మోసిన్‌ఖాన్ రెండు వికెట్లు పడగొట్టాడు. ఒకానొక దశలో కోల్‌కతాను ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్ నరైన్ (6) స్వల్ప స్కోరుకే వెనుదిరిగాడు. మోసిన్‌ఖాన్ వేసిన 1.3వ బంతికి షాట్ ఆడి.. స్లిప్‌లో చేతికి చిక్కిపోయాడు. వన్‌డౌన్‌లో వచ్చిన రఘువంశీ కూడా విఫలమయ్యాడు. మోసిన్ బౌలింగ్‌లోనే కీపర్‌కి క్యాచ్ ఇచ్చాడు. వరుస వికెట్లు కోల్పోయినా సాల్ట్ ఏమాత్రం తగ్గలేదు. ఫోర్లు, సిక్సర్లు బాదుతూ మైదానాన్ని హోరెత్తించాడు. కేవలం 26 బంతుల్లోనే అర్ధశతకం పూర్తి చేసి విజయానికి బాటలు వేశాడు. అగ్నికి ఆజ్యం పోసినట్లు రెండో డౌన్‌లో వచ్చిన శ్రేయస్ అయ్యర్ కూడా తనదైన శైలిలో బ్యాటు ఝళిపించాడు. ఇద్దరూ లక్నవూ బౌలింగ్‌ను ఎడాపెడా బాదేశారు. దీంతో మరో 26 బంతులు మిగిలుండగానే కోల్‌కతా విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. కోల్‌కతా ఇన్నింగ్స్‌లో మొత్తం 20 ఫోర్లు, 4 సిక్సర్లు నమోదయ్యాయి. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన లక్నో 7 వికెట్ల నష్టానికి 161 పరుగులు చేసింది. పూరన్ (45; 32 బంతుల్లో 2x6, 4x4) దూకుడుగా ఆడాడు. కేఎల్ రాహుల్ (39), బదోని (29) ఫర్వాలేదనిపించారు. డికాక్ (10), హుడా (8), స్టొయినిస్ (10) నిరాశపరిచారు. కోల్‌కతా బౌలర్లలో స్టార్క్ 3 వికెట్లు తీయగా, వైభవ్ అరోరా, నరైన్, వరుణ్, రసెల్ తలో వికెట్ పడగొట్టారు.

# అందుకే ధోనీ 'తలా ఫర్ ఏ రీజన్': సునీల్ గావస్కర్



చెన్నై: ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌ను అత్యంత విజయవంతం చేసిన సారథి ఎంఎస్ ధోనీ. 14 సీజన్లకు నాయకత్వం వహించి ఐదు టైటిళ్లు అందించాడు. ఈ సీజన్ ఆరంభంలో ధోనీ నాయకత్వ బాధ్యతల నుంచి వైదొలిగాడు. రుతురాజ్ గైక్వాడ్‌ను చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్‌గా నియమించింది. ప్రతిభ ఉన్న ఆటగాళ్లను వెన్నుతట్టి ప్రోత్సహించడంలో ధోనీ ముందుంటాడు. అతడి కెప్టెన్సీలో ఆడిన ఎంతోమంది ఆటగాళ్లు ప్రస్తుతం టీమ్‌ఇండియాలో కీలకంగా ఉన్నారు. అయితే భారత మాజీ ఆటగాడు సునీల్ గావస్కర్ ధోనీ కెప్టెన్సీలో ఉన్న ప్రత్యేకతను వివరించాడు. 'నాకు రెండు జట్లపై అభిమానం ఉంది. నేను ముంబయికి చెందినవాడిని కాబట్టి ముంబయి ఇండియన్స్. మరొకటి టీమ్ చెన్నై సూపర్ కింగ్స్. ఐపీఎల్‌లో వివిధ దేశాల నుంచి, వివిధ నగరాల నుంచి ఆటగాళ్లు వస్తుంటారు. వాళ్లందరిని ఏకతాటిపైకి తీసుకువచ్చి ఐపీఎల్ ట్రోఫీ లక్ష్యంగా సిద్ధం చేయాలి. ఆరు వారాల్లో టోర్నీ విజేతగా నిలిచి టైటిల్‌ను అందుకోవాలి. ఈ క్రమంలో టీమ్‌లో కొంతమంది గొప్ప ఆటగాళ్లు ఉన్నా జట్టు కూర్పులో భాగంగా కొన్నిసార్లు వారిని పక్కనపెట్టాల్సి వస్తుంది. అప్పుడు, తాము నిరుపయోగంగా ఉన్నామనే భావన వారిలో రాని వ్వకూడదు. జట్టులో అంతర్భాగంగా ఉన్నామనే ఫీలింగ్ ఆ ఆటగాళ్లలో కలిగించాల్సి ఉంటుంది. ధోనీలో ఈ సామర్థ్యాలన్నీ ఉన్నాయి. అందుకే అతడిని 'తలా ఫర్ ఏ రీజన్' అంటారు అని సునీల్ గావస్కర్ పేర్కొన్నాడు.

# రోహిత్ కోసం ఖర్చు ఎంతకైనా రెడీ



**ముంబయి** : ముంబయి ఇండియన్స్ స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మను మెగావేలంలో దక్కించుకోవడానికి ఎంతయినా ఖర్చు చేస్తానని పంజాబ్ కింగ్స్ ఓనర్ బాలీవుడ్ క్వీన్ ప్రీతి జింటా చెప్పింది. హిట్‌మ్యాన్ కోసం లైఫ్‌ను బెట్‌గా వేస్తానని ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. తమ జట్టుకు నిలకడగా రాణిస్తూ, ఛాంపియన్ మైండ్‌సెట్ ఉన్న ప్లేయర్ కావాలని ఆమె అభిప్రాయ పడింది. శనివారం రాజస్థాన్ చేతిలో పంజాబ్ ఓడిన తర్వాత ప్రీతి ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది. 'రోహిత్ శర్మ 2025 మెగా వేలంలోకి అందుబాటులోకి వస్తే, అతడిని దక్కించుకోవడం కోసం నా లైఫ్‌ను బెట్‌గా వేస్తా. జట్టులో నిలకడతోపాటు ఛాంపియన్ మైండ్‌సెట్ కలిగిన కెప్టెన్‌ను మేం చాలా మిస్ అవుతున్నాం' అని స్టార్ స్పోర్ట్స్‌తో మాట్లాడింది. దీంతో ప్రీతి 'పెద్ద ప్లానింగే వేసింది', 'బ్యూటీ విత్ బ్రెయిన్' అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.

రీల్

# పుష్ప 2 టీజర్‌తో ఊహించని రికార్డు సెట్ చేసిన బన్నీ



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా రష్మికా మందన్నా హీరోయిన్‌గా దర్శకుడు సుకుమార్ తెరకెక్కిస్తున్న అవైటెడ్ సీక్వెల్ చిత్రం పుష్ప 2 ది రూల్ కోసం తెలిసిందే. భారీ అంచనాలు నెలకొన్న ఈ సినిమా నుంచి రీసెంట్‌గానే మేకర్స్ అల్లు అర్జున్ బర్త్ డే కానుకగా టీజర్‌ని రిలీజ్ చేయగా దీనికి మన టాలీవుడ్ నుంచి రికార్డు బ్రేకింగ్ రెస్పాన్స్ వచ్చింది. మరి ఈ టీజర్ అయ్యినటువంటి మొదటి రోజు నుంచే యూట్యూబ్‌లో నెంబర్ 1 స్థానంలో ట్రెండింగ్‌లోకి రాగా అక్కడ నుంచి ఈ టీజర్ ఏకంగా 138 గంటలు పైగా ట్రెండింగ్‌లో నిలిచింది. దీనితో మన టాలీవుడ్ నుంచి ఓ సినిమా ఇంత కాలం ట్రెండ్ అవ్వడం అనేది మొట్ట మొదటిసారిగా జరిగింది. అయితే గతంలో యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటించిన జై లవకుశ కూడా ఈ రేంజ్‌లో ట్రెండ్ అవ్వగా దానిని పుష్ప 2 బ్రేక్ చేసి సరికొత్త రికార్డు సెట్ చేసినట్టుగా తెలుస్తుంది. అలాగే ఈ టీజర్ కి ఇప్పుడు వరకు 110 మిలియన్‌కి పైగా వ్యూస్ 1.55 మిలియన్‌కి పైగా లైక్స్ వచ్చాయి. మరి పుష్ప 1 నుంచి కూడా అల్లు అర్జున్ టీజర్ కానీ ట్రైలర్ కానీ యూట్యూబ్‌లో భారీ రికార్డులు సెట్ చేస్తున్నాయి. ఇప్పుడు పుష్ప 2 తో కూడా ఇది కొనసాగుతుంది.




# డెకాయిట్‌లో తన పాత్రపై అడివి శేష్ ఇంట్రెస్టింగ్ పోస్ట్

తెలుగు చిత్ర పరిశ్రమలో అత్యుత్తమ నటుల్లో అడివి శేష్ ఒకరు. అతను ప్రస్తుతం తన రాబోయే సినిమాలైన G2 మరియు డెకాయిట్ షూటింగ్‌లలో నిమగ్నమై ఉన్నాడు. ఈ రోజు, ఒక నెటిజన్ సోషల్ మీడియాలో పవన్ కళ్యాణ్ యొక్క పంజా నుండి అడివి శేష్ పాత్ర (మున్నా) యొక్క వీడియోను పోస్ట్ చేసాడు. ఈ రోల్ పూర్తిగా నెగటివ్ షేడ్స్‌తో నిండి ఉంది. నెటిజన్ నటుడిపై ప్రశంసలు కురిపించారు. అడివి శేష్ వీడియోకు సమాధానం ఇస్తూ, మీకు డకాయిట్ చూపించడానికి వేచి ఉండలేము. షూటింగ్.. త్వరలో అని పేర్కొన్నాడు. ఈ సమాధానంతో, పంజాలో తన పాత్ర కంటే ఈ చిత్రంలో తన పాత్ర ఎక్కువ నెగటివ్ షేడ్స్ కలిగి ఉంటుందని అడివి శేష్ పరోక్షంగా సూచించాడు. షానియల్ డియో దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో శృతి హాసన్ కథానాయికగా నటిస్తోంది. సుప్రియ యార్లగడ్డ మరియు సునీల్ నారంగ్ ఈ చిత్రానికి నిర్మాతలు, భీమ్స్ సిసిరోలియో సంగీత దర్శకుడు గా వ్యవహరిస్తున్నారు.

# ఈసారి కమల్ 'సేనాపతి'గా మెప్పించే ఛాన్స్ తక్కువేనా?

ఇండియన్ జేమ్స్ కేమరూన్ శంకర్ తెరకెక్కించిన పలు సెన్సేషనల్ హిట్ చిత్రాల్లో లోక నాయకుడు కమల్ హాసన్ హీరోగా చేసిన చిత్రం భారతీయుడు కూడా ఒకటి. మరి అప్పట్లోనే సాలిడ్ సబ్జెక్టు కమల్ డిఫరెంట్ గెటప్‌లతో అలరించారు. మరి అందులో సేనాపతి పాత్ర అయితే ఒక ఐకానిక్ పాత్రగా నిలిచిపోయింది. మరి మళ్ళీ ఇన్నాళ్ళకి ఈ చిత్రానికి సీక్వెల్ భారతీయుడు 2గా వస్తుంది. దీనితో మరోసారి సేనాపతి తిరిగి రాబోతున్నాడు అని అందరిలో ఆసక్తి నెలకొంది. కానీ అప్పట్లో లుక్ అందరికీ బాగా గుర్తు ఉంది కానీ ఇప్పుడు మళ్ళీ అదే లుక్ లోని మ్యాజిక్ అంతలా కనిపించడం లేదు. రిలీజ్ చేస్తున్న నయా పోస్టర్స్‌లో వింటేజ్ లుక్ లోటు బాగా కనిపిస్తుంది. అప్పుడెప్పుడో ఉన్నట్టు మళ్ళీ రావాలా? అలా చెప్పడానికి కూడా లేదు. కానీ ఆ సినిమా ఇష్టం ఉన్నవారు ఖచ్చితంగా పార్ట్ 2 నుంచి కూడా అదే మ్యాజిక్‌ని కోరుకుంటారు. కానీ ఇప్పుడు పరిస్థితి చూస్తే ఆ రేంజ్‌లో ఉంటుందా అనిపించేలా లేదు. మరి శంకర్, కమల్‌లు కలిసి ఈసారి ఎలాంటి ట్రీట్‌ని అందిస్తారో ఈ జూన్ వరకు ఆగి చూడాల్సిందే. ఇక ఈ చిత్రంలో కాజల్, రకుల్ ప్రీత్ సింగ్, సిద్ధార్థ్ తదితరులు నటించగా అనిరుద్ సంగీతం అందించాడు అలాగే లైకా ప్రొడక్షన్స్ వారు నిర్మాణం వహించారు.




# సరబ్జిత్ సింగ్ కేసు నిందితుడి కాల్చివేత

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్ కోర్టు మరణశిక్ష విధించిన భారత ఖైదీ సరబ్జిత్ సింగ్ హత్య కేసులో నిందితుడు, లష్కరే తోయిబా (ఎల్‌ఇటి) ఉగ్రవాద సంస్థ వ్యవస్థాపకుడు హాఫీజ్ సయీద్ సన్నిహితుడు అమీర్ సర్ఫరాజ్ తంబా గుర్తుతెలియని సాయుధుల చేతిలో హతమయ్యాడు. లాహోర్‌లో అధికారిక వర్గాలు ఆదివారం తెలిపిన వివరాల ప్రకారం, సరబ్జిత్ సింగ్‌ను పంజాబ్ ప్రావిన్స్‌లో జరిగిన అనేక బాంబు పేలుళ్లకు కారకుడిగా పేర్కొంటూ, పాక్ కోర్టు మరణ శిక్ష విధించింది. అయితే, అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్య ఉన్న లఖ్పత్ జైలులో తంబా, మరికొందరు ఖైదీలు అతనిపై క్రూరంగా దాడి చేశారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన 49 ఏళ్ల సరబ్జిత్ సింగ్ లాహోర్‌లోని జిన్నా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. కాగా, తంబాపై హత్యా కేసు నమోదైంది. సరబ్జిత్ సింగ్‌ను చంపినందుకు అతనిని ఎల్‌ఇటి చీఫ్ హాఫీజ్ సయీద్ సత్కరించాడు. 'లాహోర్ కా అస్లీ డాన్' (లాహోర్ నిజమైన డాన్)గా పేరు పొందిన తంబా 'ట్రకెన్వాలా ముఠా'లో భాగస్వామి. భూకబ్జాలు, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా వంటి పలు కేసులు అతనిపై ఉన్నాయి. ఇలా వుంటే, ఇద్దరు వ్యక్తులు మోటార్‌సైకిల్‌పై తమ ఇంటికి వచ్చి పైఅంతస్థులో ఉన్న తంబాను కాల్చిచంపారని తంబా కుటుంబాన్ని ఉటంకిస్తూ అధికారులు పేర్కొన్నారు. తంబా శరీరంలో నాలుగు బుల్లెట్ గాయాలు ఉన్నాయని, ఛాతీ, కాళ్లలో రెండేసి చొప్పున గాయాలు ఉన్నాయని తెలిపారు. తంబా తన నేర కార్యకలాపాలకు జైలు శిక్ష అనుభవిస్తున్న సమయంలో జైలు లోపల మొబైల్ ఫోన్‌తోసహా అన్ని సౌకర్యాలను అనుభవించినట్టు విమర్శలు ఉన్నాయి.

# ఖర్గేతో ఆప్ నేత సంజయ్ సింగ్ భేటీ

## ఇండియా కూటమి కనీస ఉమ్మడి కార్యక్రమంపై చర్చ

**న్యూఢిల్లీ:** ఆప్ నాయకుడు సంజయ్ సింగ్ ఆదివారం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను ఆయన నివాసంలో కలిశారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో 'ఇండియా' కూటమికి సంబంధించి కనీస ఉమ్మడి కార్యక్రమం రూపొందించాలని కోరారు. జైలు నుంచి విడుదలైన తర్వాత తాను ఖర్గే మద్దతు కోరానని, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పట్ల జైలులో ఎలా వ్యవహరిస్తున్నారో కాంగ్రెస్ అధ్యక్షుడికి వివరించానని సింగ్ చెప్పారు. 'సమావేశంలో అనేక అంశాలపై చర్చించాం. బీజేపీ ప్రభుత్వం కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేయడం, ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకుంటున్న తీరుపై మాట్లాడుకున్నాం' అని తెలిపారు. 'జైలులో కేజ్రీవాల్‌తో ఎలా వ్యవహరిస్తున్నారు. ఆయన హక్కులు ఎలా హరించబడుతున్నాయనే దాని గురించి కూడా నేను ఖర్గేకు వివరించాను. రాబోయే ఎన్నికల కోసం ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు 'ఇండియా' కూటమికి కనీస ఉమ్మడి కార్యక్రమం ఉండాలనే ప్రతిపాదనను నేను ఆయన ముందు ఉంచాను' అని సింగ్ సమావేశం అనంతరం విలేకరులతో అన్నారు. కాగా, సంజయ్‌సింగ్ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ 'నేను మల్లికార్జున ఖర్గేజీని ఆయన నివాసంలో కలిశాను. 'ఇండియా' కూటమి ఉమ్మడి మేనిఫెస్టో, దర్యాప్తు సంస్థల దుర్వినియోగం, అరవింద్ కేజ్రీవాల్ పట్ల అమానుషంగా వ్యవహరించడం, ప్రజాస్వామ్యం, దేశ రాజ్యాంగంలో తలెత్తుతున్న సంక్షోభం వంటి అంశాలపై ఆయనతో చర్చించాను' అని పేర్కొన్నారు.



# ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్న మోడీ

## ఎన్‌సిపి (ఎస్‌పి) నేత శరద్ పవార్



**సోలాపూర్ :** మోదీ ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్నారని, ఆయనకు పుతిన్‌కు మధ్య ఎలాంటి తేడా లేదని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ ఆదివారం అన్నారు. మాఢా, సోలాపూర్ లోక్‌సభ స్థానాల అభ్యర్థులపై చర్చించేందుకు మాజీ ఉప ముఖ్యమంత్రి విజయ్‌సింగ్ మోహితే పాటిల్ నివాసానికి వెళ్లిన శరద్ పవార్ సోలాపూర్ జిల్లాలోని అక్లూజ్‌లో విలేకరులతో మాట్లాడారు. 'ప్రతిపక్షాల నుంచి ఎవరూ ఎన్నికవ్వాలని మోదీ కోరుకోవడం లేదు. ప్రధాన మంత్రి ఇటువంటి వైఖరి ఆయనకు రష్యాకు చెందిన వ్లాదిమిర్ పుతిన్‌కు మధ్య ఎలాంటి తేడా లేదని తెలియజేస్తోంది' అని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న సమయంలో ముఖ్యమంత్రి (అరవింద్ కేజ్రీవాల్) ని అరెస్టు చేయడం వల్ల మోదీ పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని నెమ్మదిగా నాశనం చేస్తున్నారని, దేశం నిరంకుశత్వం వైపు పయనిస్తోందని పవార్ విమర్శించారు. ప్రజాస్వామ్యంలో అధికార పార్టీలాగే ప్రతిపక్షం కూడా అంతే ముఖ్యమన్నారు. లోక్‌సభ ఎన్నికల కోసం బీజేపీ మేనిఫెస్టో గురించి అడిగినప్పుడు పవార్ మాట్లాడుతూ 'వారి మేనిఫెస్టోపై వ్యాఖ్యానించడానికి ఇది సరైన సమయం కాదు. అయితే, వాగ్దానాలు చేయడం బీజేపీ ప్రత్యేకమైనది' అని అన్నారు. మాఢా, సోలాపూర్ లోక్‌సభ నియోజకవర్గాలపై చర్చించేందుకు సమావేశం జరిగిందని, కాంగ్రెస్ నాయకుడు సుశీల్‌కుమార్ షిండే, విజయ్‌సింగ్ మోహితే పాటిల్, ఇతర ప్రముఖ పార్టీ బేరర్లు హాజరయ్యారని ఆయన చెప్పారు. విజయ్‌సింగ్ మోహితే పాటిల్ మేనల్లుడు ధైర్యషీల్ మోహితే పాటిల్ ఈ వారం ప్రారంభంలో బీజేపీకి రాజీనామా చేశారు. ఆయన ఎన్‌సీపీ (ఎస్‌పీ) లో చేరే అవకాశం ఉంది. 'ధైర్యషీల్ మాఢా లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేయాలని మేము కోరుకుంటున్నాము. ఆయన చేరికపై ఆ రోజు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జయంత్ పాటిల్ సమక్షంలో నిర్ణయం తీసుకోనున్నారు. షోలాపూర్, మాఢా స్థానాలపై ఏప్రిల్ 16న క్లుప్త సమావేశం జరగనుంది' అని పవార్ తెలిపారు.

# రాజ్యాంగం రద్దుకు మోడీ వ్యూహాత్మక ప్రచారం

**న్యూఢిల్లీ :** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఒక వ్యూహాత్మకమైన ప్రచారానికి శ్రీకారం చుట్టారని కాంగ్రెస్ పార్టీ ఆదివారం ఆరోపించింది. రాబోయే లోక్‌సభ ఎన్నికలు అంబేద్కర్‌కు చెందిన అద్భుతమైన విజయాన్ని పరిరక్షించడం గురించి అని అన్నారు. ఆదివారం అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. 'ఈరోజు మన దేశం అసాధారణ బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 133వ జయంతిని జరుపుకుంటుంది. తన గొప్ప వారసత్వం అయిన భారత రాజ్యాంగాన్ని రద్దు చేయాలనే పిలుపునిచ్చిన తరుణంలో ఉత్కంఠ నెలకొంది. ఇది నిస్సందేహంగా ప్రధానమంత్రి తప్ప మరెవరూ నిర్వహించని క్రమబద్ధమైన ప్రచారంలో భాగం' అని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొన్నారు. 'వ్యూహం చాలా సరళమైనది కానీ కపటత్వంతో నిండి ఉంది' అని తెలిపారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అంబేద్కర్‌కు నివాళులర్పించారు. దళితులు బౌద్ధమతాన్ని స్వీకరించిన మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లోని దీక్షభూమిని సందర్శించారు. 'ఈ రోజు, బాబాసాహెబ్ డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నాగ్‌పూర్‌లోని చారిత్రక దీక్షాభూమిలో రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తామని మేము మరోసారి ప్రతిజ్ఞ చేశాము' అని అన్నారు. 'రాజ్యాంగాన్ని రక్షించడానికి దేశం మొత్తం ఏకం కావాలి' అని పేర్కొంటూ నాగ్‌పూర్ నుంచి తన చిత్రాలను 'ఎక్స్' లో పంచుకున్నారు. అంతకుముందు, కాంగ్రెస్ అధికార ప్రతినిధి పవన్ ఖేరా మాట్లాడుతూ కేంద్రంలోని అధికార బీజేపీ అంతిమ లక్ష్యం రాజ్యాంగానికి చెందిన ప్రాతిపదిక నిర్మాణాన్ని మార్చడమేనని, అందుకే ఆ పార్టీ నాయకులు లోక్‌సభ ఎన్నికల్లో 400 కంటే ఎక్కువ సీట్లు గెలుచుకోవడం గురించి మాట్లాడుతున్నారని అన్నారు. రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని ఎవరూ మార్చలేరని ప్రధాని స్పష్టం చేస్తే, అలా కాకుండా మాట్లాడిన నేతలను బీజేపీ ఎందుకు బహిష్కరించడం లేదని కాంగ్రెస్ నేత కన్హయ కుమార్ ప్రశ్నించారు. అంబేద్కర్ వచ్చినా రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్చలేరని మోదీ గతంలో అన్నారు.

# కారు-ట్రక్కు ఢీకొని ఏడుగురి సజీవ దహనం

## రాజస్థాన్‌లో ఘటన.. మృతుల్లో ఇద్దరు చిన్నారులు

**జైపూర్:** రాజస్థాన్‌లోని సికార్ జిల్లాలో ఆదివారం మధ్యాహ్నం ట్రక్కును ఢీకొన్న కారు మంటల్లో చిక్కుకోవడంతో ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు సజీవ దహనమయ్యారు. వారిలో ఇద్దరు పిల్లలుకాగా, ముగ్గురు మహిళలు. ఉత్తర ప్రదేశ్‌లోని మీరట్‌కు చెందిన వీరంతా సలాసర్ బాలాజీ దేవాలయం నుండి హిసార్ వెళ్తుండగా ప్రమాదం జరిగింది. 'ఆర్శివాద్ పులియా సమీపంలో, కారు వెనుక నుండి కదులుతున్న ట్రక్కు ను ఢీకొట్టి, మంటల్లో చిక్కుకుంది. కారులో ఉన్న ముగ్గురు మహిళలు, ఇద్దరు పిల్లలు సహా ఏడుగురు వ్యక్తులు మరణించారు' అని డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఫతేపూర్ సర్కిల్) రాంప్రతాప్ బిష్ణోయ్ తెలిపారు. ఆయన ఇచ్చిన వివరాల ప్రకారం, కారు డ్రైవర్ పేపర్ రోల్స్, కాటన్ బాక్సులతో వెళుతున్న ట్రక్కును ఓవర్టేక్ చేసేందుకు ప్రయత్నించడంతో ప్రమాదం జరిగింది. ఎదురుగా వస్తున్న మరో వాహనం గమనించిన డ్రైవర్ ప్రమాదాన్ని నివారించే క్రమంలో లారీని ఢీకొట్టాడు. కారులో ఉన్న ఎల్‌పిజి కిట్‌లో మంటలు చెలరేగడంతో, కారు దగ్ధమైంది. అందులో ఉన్న ప్రయాణికులు కారు డోర్లు తెరవలేక సజీవ దహనమయ్యారు. మృతులను నీలం గోయల్ (55), ఆమె కుమారుడు అశుతోష్ గోయల్ (35), మంజు బిందాల్ (58), ఆమె కుమారుడు హార్దిక్ బిందాల్ (37), అతని భార్య స్వాతి బిందాల్ (32), వారి కుమార్తెలు దీక్షా (7),స్వాతి (4)గా గుర్తించారు. ఫతేపూర్, రామ్‌గఢ్, లక్ష్మణ్‌గఢ్ నుండి వచ్చిన అగ్నిమాపక వాహనాలు అర గంట తర్వాత మంటలను అదుపులోకి తెచ్చాయి. అందులో చిక్కుకున్న మృతదేహాలను రాజకీయ ధనుక ఉప జిల్లా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కారులోంచి మృతదేహాలను వెలికితీస్తుండగా పాడైన మొబైల్ ఫోన్ దొరికిందని పోలీసులు తెలిపారు. స్థానికంగా ఉన్న ఓ గ్రామస్థుడు సిమ్‌కార్డు తీసి తన మొబైల్ ఫోన్‌లో వేసుకొని, స్విచ్ ఆన్ చేయగానే ఓ మహిళ ఫోన్ చేసిందని చెప్పారు. తన తల్లి, సోదరుడు కారులో సాలాసర్ బాలాజీ వద్దకు వెళ్లారని పేర్కొంటూ ఆ మహిళ కారులో ఉన్న వారి పేర్లను తెలియచేయడంతో, మృతుల వివరాలు తెలిశాయని పేర్కొన్నారు.

# రాజ్యాంగాన్ని కాపాడండి

## జలంధర్‌లో ఆప్ ఆందోళన

**చండీగఢ్:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంత్యుత్సవం సందర్భంగా పంజాబ్‌లోని జలంధర్‌లో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఆదివారం 'సంవిధాన్ బచావో, తనషాహీ హటావో దివస్' పాటించింది. పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అరెస్టుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తింది. దేశవ్యాప్తంగా 'సంవిధాన్ బచావో, తనషాహీ హటావో దివస్' పాటించాలని, రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతిజ్ఞ చేయాలని ఆప్ పిలుపునిచ్చింది. రద్దయిన మద్యం పాలసీకి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో కేజ్రీవాల్ తీహార్ జైలులో ఉన్నారు. జలంధర్‌లో పంజాబ్ క్యాబినెట్ మంత్రి, సీనియర్ ఆప్ నాయకుడు బాల్కర్ సింగ్... కేజ్రీవాల్ అరెస్టుపై బిజెపి నేతత్వంలోని కేంద్రంపై విరుచుకుపడ్డారు. 'ప్రజాస్వామ్యంలో కేజ్రీవాల్ ప్రభావం పెరుగుతున్నందున క్రూరమైన ప్రభుత్వం (బీజేపీ నేతత్వంలోని కేంద్రం) అతని ప్రభావాన్ని తగ్గించడానికి ఆయనను కటకటాల వెనక్కి నెట్టింది' అని సింగ్ ఆరోపించారు. కానీ అది వారు జీర్ణించుకోలేకపోయారని బీజేపీని ఉద్దేశించి సింగ్ అన్నారు. రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్, స్వాతంత్ర్య సమరయోధుడు భగత్‌సింగ్ ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో పెట్టాలని కేజ్రీవాల్ నిర్ణయించారని తెలిపారు. గత ప్రభుత్వాలు కార్యాలయాల్లో ముఖ్యమంత్రులు, మంత్రుల ఫోటోలు పెట్టేవారని అన్నారు. పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వం ప్రజలకు ఉచిత విద్యుత్ ఇచ్చిందని, 800కు పైగా మొహల్లా క్లినిక్‌లు ఏర్పాటు చేసిందని, రాష్ట్రం లో 117 శ్రేష్ఠ పాఠశాలలు ఏర్పాటు చేస్తోందన్నారు. హోషియార్‌పూర్ లోక్‌సభ స్థానం ఆప్ అభ్యర్థి రాజ్‌కుమార్ ఛబెవాల్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వం 43 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిందని, 300 యూనిట్ల విద్యుత్‌ను ఉచితంగా అందజేస్తోందని తెలిపారు. పంజాబ్ మంత్రి లాల్‌చంద్ కటరుచక్ నేతత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పఠాన్‌కోట్‌లో 'సంవిధాన్ బచావో, తనషాహీ హటావో దివస్' ను పాటించారు.

# కవితను కలిసిన కెటిఆర్

**న్యూఢిల్లీ:** ఢిల్లీ ఎక్సైజ్ కుంభకోణం కేసులో సిబిఐ కస్టడీలో ఉన్న తన సోదరి కవితను భారత రాష్ట్ర సమితి (బిఆర్‌ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు ఆదివారం ఇక్కడి ఏజెన్సీ కార్యాలయంలో కలిశారు. ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో కీలక పాత్ర పోషించినట్టు అనుమానిస్తున్న 46 ఏళ్ల కవితను ఈనెల 11న తీహార్ జైలులో సిబిఐ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. మద్యం కుంభకోణంలో భాగంగానే మనీలాండరింగ్ జరిగిందన్న ఆరోపణలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ఆమెను మార్చి 15న హైదరాబాద్‌లోని నివాసం నుంచి అరెస్టు చేసింది. ఇడి అదుపులో ఉన్న ఆమెను ప్రత్యేక కోర్టు ఈనెల 15వ తేదీ వరకూ సిబిఐ కస్టడీకి పంపింది. కాగా, కోర్టు అనుమతితో కెటిఆర్ తన సోదరి, తెలంగాణ ఎమ్మెల్సీ, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కుమార్తె కవితతో అరగంట సేపు కలిసే అవకాశం లభించింది. దేశ రాజధానిలో మద్యం లైసెన్సుల్లో అధిక వాటాకు బదులుగా ఢిల్లీ అధికార ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)కు రూ. 100 కోట్ల ముడుపులు చెల్లించినట్లు ఆరోపణలు ఎదుర్కొన్న 'సౌత్ గ్రూప్'లో కవిత కీలక సభ్యురాలన్న ఆరోపణలు ఉన్నాయి.

# వాగ్దానాలు విస్మరించిన బిజెపి: సిద్ధ రామయ్య

**మడికేరి (కర్నాటక):** అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఎన్నడూ తన వాగ్దానాలను నెరవేర్చలేదని కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధ రామయ్య ఆదివారం అన్నారు. ఏడాదిలో రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని, ఇతర కల్లబొల్లి వాగ్దానాల ద్వారా బీజేపీ గద్దెనెక్కిందని తెలిపారు. బీజేపీ పార్లమెంటు ఎన్నికల మేనిఫెస్టో కూడా అలాంటిదేనని ఆయన ఎద్దేవా చేశారు. వారు చేసే వాగ్దానాలు నెరవేర్చరు సరికదా భవిష్యత్తులో కూడా అవేవి గుర్తులేనట్టుగా వ్యవహరిస్తారన్నారు. కావాలంటే 10 ఏళ్ల ప్రధాని మోదీ ప్రభుత్వ పనితీరును మీరు సమీక్షించుకోవచ్చని అన్నారు. "బీజేపీ వారు వాగ్దానాలు నెరవేర్చారా... అది మనం చర్చించాలి. ప్రతి ఒక్కరి ఖాతాలోకి రూ.15 లక్షలు జమా చేశారా, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పించారా, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేశారా, వారు 'మేక్ ఇన్ ఇండియా'ను విజయవంతం చేశారా, వారు చెప్పిన 'అచ్ఛే దిన్' వచ్చాయా, అన్ని వస్తువుల ధరలు దిగి వచ్చాయా' అంటూ ఆయన ప్రశ్నించారు. బీజేపీ మేనిఫెస్టోపై ఆయన మాట్లాడుతూ పై అంశాలను నిలదీశారు. బీజేపీ ఎన్నడూ వాగ్దానాలు పూర్తి చేయలేదు. భవిష్యత్తులో కూడా పూర్తిచేయబోదు అని తేల్చి చెప్పారు. "బీజేపీ 2018 కర్నాటకలో ఎన్నికలప్పుడు దాదాపు 600 వాగ్దానాలు చేసింది. కానీ వాటిలో ఆరు కూడా నెరవేర్చలేదు. వారసలు ముందు ఈ పదేళ్ల పాలనలో ఏమేమి చేశారో చెప్పమనండి. ముందు వాటిని సమీక్షించాకే వారి తీరేమిటో తేలుద్దాం" అని చెప్పారు. మోదీ... లోక్‌సభ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేశారు. అది ప్రధానంగా పేదలు, యువత, రైతులు, మహిళలకు ఉద్దేశించింది. బీజేపీయేమో ఉపాధి కల్పించామని చెప్పుకుంటోంది. కానీ నిరుద్యోగం పెరిగిందా, తగ్గిందా... వాస్తవానికి నిరుద్యోగం పెరిగింది. వారు వాగ్దానం చేసినట్లు 21 కోట్ల ఉద్యోగాలు ఎవరికి ఇచ్చారు" అని సిద్ధరామయ్య ప్రశ్నించారు.